THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

OFFICIAL REPORT

Ninth day of the Fifth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 5th August, 1965

The House met at Half Past Eight of the Clock.

[MR. SPEAKER IN THE CHAIR]

ORAL ANSWERS TO QUESTIONS.

ALTERATION OF TALUK BOUNDARIES.

191 —

*950 (3758) Q.—*Sri B. Hariappadu Reddy (Shermuhammadpuram)*:— Will the hon. Minister for Revenue be pleased to state:

(*a*) whether it is a fact that the Settlement Officer, Visakhapatnam directed the alteration of the taluk boundaries of Anakapalli and Visakhapatnam taluks and village boundaries of Cheepurupalli and Devada villages on a petition filed by Smt. B. V. S. Narayana Rao;

(*b*) whether the Settlement Officer, Visakhapatnam is empowered to alter the boundaries of villages and taluks;

(*c*) whether the boundaries directed to be changed are as old as 1860 A.D. and aligned to the Trignom etrical Survey of India;

(*d*) whether there are any firms manufacturing salt on either side of the boundaries;

(*e*) whether the Government interests are prejudicially affected by the Orders of the Settlement Officer; and

(*f*) if so, what steps have been taken to set right matters and safeguard Government interests?

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy):—(*a*) Yes, Sir.

(*b*) The answer is in the negative.

(*c*) The boundaries directed to be changed are as old as 1912. Information as to when Trignometrical Survey of India was conducted is not available.

(*d*) Yes, Sir.

(*e*) Had the orders of the Settlement Officer been given effect to, an extent of about 300 acres of land which is within the limits of Mokhasa village of Devada would have become patta land of a private individual.

(*f*) The parties aggrieved by the order of the Settlement Officer including the Collector, Visakhapatnam district representing the Government filed, a revision petition before the Director of Settlement, the next higher revisional authority. The Director of Settlements allowed the revision petition setting aside the order of the Settlement Officer. Thus the position remained unchanged.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—ఈ డిస్‌ప్యూటెడ్ లాండ్ వాక్ఫ్‌బోర్డు క్రింద వున్నదా ?

Sri N. Ramachandra Reddy.—There is a dispute Sir. Now the matter is subjudice before the High Court.

శ్రీ కె. గోవిందరావు :—ఈ భూమిని సేద్యం చేసుకొంటున్న రైతులపై 144 సెక్షన్ నిర్బంధం విధించబడిందా ?

Sri N. Ramachandra Reddy.—I have no information, Sir. The information says that the lands are not cultivable. They are only used for salt manufacture.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—వాక్ఫ్‌బోర్డు క్రింద వున్నదా లేదా అన్న విషయం కోర్టులో డిస్‌ప్యూటులో వున్నదా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—వాక్ఫ్‌బోర్డు కాదు. There are various parties who claimed the patta of the land and the matter is subjudice.

శ్రీ వి. శ్రీకృష్ణ :—బౌండరీ ఎక్కడ వుండాలనే విషయంలో కొంత ఏరియాలోనే అటువైపు ఇటువైపు ఇద్దరు ప్రాపర్టీ హోల్డర్స్ వున్నారన్నారు. దానిలో ఒకటి వాక్ఫ్‌బోర్డు క్రింద వున్నదాలేదా ? ఆయన లీజ్‌కు ఇచ్చారాలేదా; సబ్ లీజ్‌కు కూడా ఇవ్వబడిందా లేదా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—రెండు పార్టీలు కంటెంటు చేస్తున్నాయి. ఒక పార్టీ నుండి లీజ్‌కు తీసుకోబడింది, కాని వాక్ఫ్‌బోర్డు సమస్య ఏమీలేదు.

శ్రీ కె. గోవిందరావు :—ఈ డిస్‌ప్యూటెడ్ లాండ్‌ను రిజ్యూమ్ చేసుకోవాలని ప్రభుత్వం డిసైడ్ చేసుకొని ఏ కారణాల వల్ల రిజ్యూమ్ చేయకుండా వున్నది ?

Sri N. Ramachandra Reddy.—Resumption Sir, I do not understand what he means by it. The dispute is there and the Govt. also is claiming title. Where is the question of resumption ?

Sri T. K. R. Sarma (*Kurnool*).—Atleast tell us the names of those who are claiming?

Sri N. Ramachanda Reddy.—Smt. B. V. S. Narayana Rao and Sri L. R. Dharwar.

శ్రీ వి. శ్రీకృష్ణ:—దీనిలో రెవెన్యూబోర్డులోని పెద్ద ఆఫీసర్లకు ఎవరికైనా సంబంధం వున్నదా ?

(No answer)

శ్రీ కె. గోవిందరావు :—ధార్వార్ గారి విషయంలో రెవెన్యూబోర్డు మెంబర్ గారికి ఇంటరెస్ట్ వుందని ప్రజలు చెప్పుకొంటున్నారు. అందులో వాస్తవం వున్నదా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—బజార్లో ఏమి చెప్పుకొంటున్నారో ?

శ్రీ కె. రామచంద్రారెడ్డి (రామన్నపేట) :— ఈ జిల్లాలో పరిహద్దులు మార్చినట్లే ఇతర జిల్లాలలో కూడా మార్చే ఆలోచన వున్నదా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—పట్టా టైటిల్, ఎస్టేట్సు ఎబాలిషన్ యాక్టు ప్రకారం ఆర్డర్ పాస్ చేసే అధికారం వుంది కాని బౌండరీస్ మార్చే అధికారం సెటిల్ మెంటు ఆఫీసరుకు లేదు.

ENQUIRY BY TAHSILDAR, WARANGAL, AGAINST SARPANCH OF MUPPARAM.

192—

* 1162 (5566) Q.—*Sri N. Mohan Rao* (*Ghanpur*) :—Will the hon. Minister for Revenue be pleased to state :

(*a*) whether any enquiry has been made by the Tahsildar of Warangal on the charge that the Sarpanch of Mupparam, Waranga taluk has drawn some amount on the plea that the houses of Harijans have been gutted by fire accidents;

(*b*) if so, the results of the said enquiry; and

(*c*) the action taken thereon?

Sri N. Ramachandra Reddy :—(*a*) As there was no such charge, the question of conducting any enquiry does not arise.

(*b*) and (*c*) Do not arise.

శ్రీ ఎన్. మోహనరావు :—మంత్రిగారు లేదని చెబుతున్నారు. ఇందు కాలకుండానే హరిజనులకు ఇచ్చిన డబ్బును దుర్వినియోగం చేసినట్లు కంప్లయింట్స్ రావటంవల్ల విచారణ చేయాలని గవర్నమెంటు ఆదేశం పంపలేదా, విచారణ జరిగిందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—కలెక్టరునుండి వచ్చిన ఇన్ఫర్మేషన్ ఇది. దుర్వినియోగం జరిగిందంటే. Even to-day also it can be enquired into again. There is no difficulty.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) :—శాసన సభ్యులు జరిగిందని చెబుతున్నారు. కలెక్టరునుండి జరగలేదని ఎలా వచ్చింది. ఆ ఇన్ఫర్మేషన్ ఎప్పుడు వచ్చింది ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—7 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 20 రూపాయల చొప్పున 350 రూపాయలు డిస్బర్స్ చేసినట్లు వారి పేర్లుకూడా ఇచ్చారు. అక్కడ పంచాయితీబోర్డు సర్పంచ్ ఒక రైతును విట్‌నెస్‌గా వుండి వారి సమక్షంలో డిస్బర్స్ చేయటం జరిగిందని ఇన్ఫర్మేషన్ వచ్చింది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—కలెక్టరు నుండి ఏ తేదిన రిపోర్టు వచ్చింది. శాసనసభ్యులు ఇచ్చిన ఇన్ఫర్మేషన్‌ను ఆధారం చేసుకొని తిరిగి విచారణ చేయిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—20-2-65 న ఇన్ఫర్మేషన్ వచ్చింది. తిరిగి విచారణ చేయాలంటే అభ్యంతరం లేదు, చేయిస్తాను.

శ్రీ వంకా ప్రసాదరావు (ఖమ్మం) :—ఇండ్లు తగులబడకపోతే యాక్షన్ తీసుకొంటారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—విచారణ జరపాలి అన్నారు కదా.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):—ఎదురుగా ప్రైమా ఫేషి కేసు వుంది. తగులబడకుండానే డబ్బు దుర్వినియోగం సర్పంచ్ చేశాడని కంప్లయింట్ వుంది కాబట్టి ప్రభుత్వం ఇండ్లు తగులబడ్డాయో లేదో విచారణ చేయిస్తారా ?

Sri N. Ramachandra Reddy :—Now only it has come to my knowledge, I will certainly order for an enquiry.

Upgrading of Metpalli as Tahsil.

193—

*1077 (5127) Q.—*Sri Vijayaranga Rao (Metpalli)* :— Will the hon. Minister for Revenue be pleased to state :

(*a*) whether there is a proposal to upgrade Metpalli (Mahal) to fulfledged Tahsil; and

(*b*) if so, at what stage it stands?

Sri N. Ramachandra Reddy :—(a) Yes, Sir.

(b) The remarks of the Board of Revenue are awaited.

శ్రీ విజయరంగారావు :—మెట్‌పల్లిలో తహసీల్ బిల్డింగు start చేసే proposal వుందా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—అదే మనవి చేశాను, proposal ఒకటి వచ్చింది. కలెక్టరు వ్రాసి పంపించారు. It is under the scrutiny of the Board of Revenue.

శ్రీ పి. సత్యనారాయణ (పాల్వంచ) :—ఈ సంవత్సరము.........

Sri N. Ramachandra Reddy :— I cannot say any thing whether this year it would be started or whe ther there is any desirability or feasibility of upgrading it—all these factors have also to be examined.

INCLUSION OF PADERU IN NARSIPATNAM SUB-DIVISION

194—

*1139 (5447) Q.—*Sri D. Kondala Rao (Chintapalli)* :—Will the hon. Minister for Revenue be pleased to state :

(*a*) whether there are any proposals with the Government to include Paderu taluk in Narsipatnam Sub-division, in Visakhapatnam district ;

(*b*) if so, when it will be implemented ; and

(*c*) if not, the reasons therefor ?

Sri N. Ramachandra Reddy :—(*a*) No, Sir.

(*b*) and (*c*) Do not arise.

REDISTRIBUTION OF TALUKS.

195—

*1198 (5771) Q.—*Sarvasri V. Visweswara Rao G. N. Pattabhi-Reddy* (Vepanjeri):—Will the hon. Minister for Revenue be pleased to state :

(*a*) whether the Government propose to take action to redistribute the taluks on the basis of nearness and communication facility ; and

(*b*) if not, the reasons therefor ?

Sri N. Ramachandra Reddy :—(a) There is no such proposal at present.

(*b*) Does not arise.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—'ఎట్ ప్రెజెంట్' అటువంటి 'ప్రపోజల్' లేకపోయినా అసలు ప్రభుత్వ ఆలోచనలో వుందా? వుంటే అది ఏమిటో చెప్పగలరా?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :—అప్పుడప్పుడు వ్రాస్తున్నారు. గణపతి నగరం వేరే తాలూకా చేయాలని ఖాట్టం శ్రీరామమూర్తిగారు, సన్యాసి నాయుడుగారు, గంగరాజు, ఎం. ఎల్. సి. గార్లు, వ్రాశారు. అయితే కేవలం ఒక్క తాలూకా అనికాక నూతనంగా ఒక తాలూకాను సృష్టించాలన్నా, ఒక జిల్లాను సృష్టించాలన్నా ఎంత ఖర్చు అవుతుంది, ఏ ప్రిన్సిపల్స్ వుండాలి అనేవి దీర్ఘంగా ప్రభుత్వం ఆలోచిస్తుంది.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :—అధ్యక్షా, కొత్త జిల్లాలు నిర్ణయించడానికి ఏవో ప్రయత్నాలు జరుగుతున్నాయనే విషయము పత్రికలలో వస్తుంది. ఆవిధంగా వున్నట్లయితే ఎన్ని కొత్త జిల్లాలు ఏర్పాటు చేసేదానికి ఆలోచన వుంది. మంత్రిగారు సెలవిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అసలు ఎన్ని జిల్లాలు ఎక్కడ పెట్టాలి, వాటి Headquarters ఎక్కడ, ఏ తాలూకాలు వాటిలో చేర్చాలనేది ఏమీ లేదు. ఒక తాలూకా re-organise చేసినట్లయితే District re-organise చేసినట్లయితే ఎక్కువ తాలూకాలు, ఎక్కువ జిల్లాలు సృష్టించవలసి వచ్చినట్లయితే, దానికి ఎంత అవుతుంది ? ఏమి procedure ఉన్నది? ఈ aspects అన్ని examine అవుతున్నాయి.

శ్రీ టి. కె. ఆర్. శర్మ ;—ఇప్పట్లో, proposals వున్నట్లయితే అవి ఏమిటో తెలియపరుస్తారా ? అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—Proposals ఏమీలేవు, Some representations have come.

శ్రీ కె. గోవిందరావు :—కొత్త జిల్లామాట ఎలా ఉన్నప్పటికీ ఒక తాలూకాకు ఒక తాలూకాకు మధ్య boundary దగ్గర dispute వచ్చినప్పుడు వాటిని సరిగా డిలినేట్ చేయడానికి ఇబ్బంది ఏమిటి ? ఇందాక మనకు వచ్చినటువంటి కేసులాంటిది.

Sri N. Ramachandra Reddy :—All these disputes will be decided according to the Survey and Boundaries Act.

శ్రీ వి. సన్యాసి నాయుడు (ఎలమంచిలి) :—మంత్రిగారు తాలూకాల పునర్విభజన గురించి చెప్పారు. గజపతి నగరము పూర్వము తాలూకాగా వుండేది. దాని restoration కొరకు ప్రత్యేకించి ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అదే మనవిచేశాను. It will also be examined when the comprehensive proposals will be examined in detail.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :—Administration చాలా efficient గా చేసుకోవాలనే వుద్దేశంతో nearness of communications ను దృష్టిలో పెట్టుకుంటూ Block ను unit గా తీసుకుంటేadministration efficient గా జరుగుతుంది. కనుక ప్రభుత్వము ఆ పద్ధతిలో ఆలోచిస్తుందా ?

Sri N. Ramachandra Reddy :—Yes Sir, There is no difference of opinion on the points raised by the hon. Member.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ):—అధ్యక్షా, ఈ Sub-Talukas ను Taluks గా upgrade చేయడానికి criterea ఏమిటి ?

Sri N. Ramachandra Reddy :—Sir, there are various things. Now throughout the State; there are so many Sub-Taluks handled by the Deputy Tahsildars who are in independent charge. Now the Board of

Revenue is ceased of the matter and considering it in detail, as to what are the Sub-Taluks that can be upgraded, taking into consideration the population, the area, the land-revenue and several other aspects. All those aspects will be taken into consideration while upgrading them or forming separate Tahsils.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—అధ్యక్షా, ఈ నడుమ ముఖ్యమంత్రిగారు గుంటూరు జిల్లాలో వున్నటువంటి నర్సరావుపేటను ప్రత్యేక జిల్లాగా చేస్తున్నామని ప్రకటించారు, అది ఎంతవరకు అమలులో వుంది, ఆలోచనలో వుంది చెప్పగలరా ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :—ఇదివరకే మనవి చేశాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఏమన్నారు ? వారు ప్రకటనచేశారు. వారి ఊరులో Bar Association ముందు నర్సారావుపేట Headquarters గా యిక్కడ జిల్లా కాబోతుందని ప్రకటించారు. దానిమీద మెమోరాండములు పెట్టుకున్నారు. ఒంగోలువారు మాకు కావాలంటున్నారు, అది మా జిల్లాలో serious గా నడుస్తుంది. మీకు తెలుసునా ? లేకపోతే వారి ఉపన్యాసము వరకే నిలిచిపోయిందా ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :—నాకు తెలియదండి. బహుశః వారు కూడా ఆ విధంగా ప్రకటించి వుండరు-ఎందుకంటె యింకా preliminary stages వున్నాయి కనుక యిక్కడ అవుతుందని వారు ఎట్లా ప్రకటించి వుంటారు ? ఆ విధంగా లోకులు అనుకుంటుండవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారి ఉపన్యాసాన్ని బట్టి మేము చెబుతున్నాము. నేను యింకొకరి మాట చెప్పడము లేదు. వారు Bar Association ముందు ఉపన్యాసములు చెప్పారు.

Sri N. Ramchandra Reddy:—I have no information, Sir.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :—అధ్యక్షా ! Administrative conveniences ను దృష్టిలో పెట్టుకునే పునర్విభజించే విధానము వుందంటున్నారు. 9 వేల చిల్లర చదరపు మైళ్ళుగల కర్నూలు జిల్లాను-అక్కడ పటిష్ఠమైన పరిపాలన సాగించడానికి పునర్విభజన చేసే పద్ధతులలో దానిని bifurcate చేసి వేరే జిల్లాలతో కలిపి ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా !

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :—కర్నూలు జిల్లాను అందులో చేర్చి గౌరవ సభ్యులు ఆ ప్రశ్ననే ప్రశ్నిస్తున్నారు. అది వచ్చినప్పుడు యీ aspects అన్ని వుంటాయి.

శ్రీ ఎన్. మోహన్‌రావు :—ఆంధ్ర ఏరియాలో రెండు జిల్లాలను extend చేస్తూ తెలంగాణ area లో ఒక జిల్లాను తగ్గించాలనే proposal వున్నట్లు తెలుస్తుంది, దేని ప్రాతిపదికమ ఆధారముగా తీసుకుని చేయబోతున్నారో తెలుపుతారా ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :—ఏమో నాకు తెలియదు.

శ్రీ యం. లక్ష్మణస్వామి (కంకిపాడు) :—మంత్రిగారు సమాధానము చెబుతూ దానికి అయ్యే ఖర్చు ఎంత అని ఆలోచిస్తున్నామన్నారు. అసలు ఎన్నిక చేయిస్తే ఖర్చు అనేది తెలుతుంది. అసలు ప్రాతిపదిక లేకుండానే ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :—డబ్బు వుంటేనే ఏదైనా చేసుకోవచ్చు. అన్నింటికంటె ప్రధానమైనది డబ్బు సమస్య. లేకపోతే ఉపన్యాసము చేసినా, proposals పెట్టినా చిక్కు అవుతుంది. మొదలు డబ్బు వుందా లేదా ఎంత డబ్బు వుండాలి అనేదానికి యీ aspects అన్ని ఆలోచన చేయాలి.

డాక్టర్ బి. వి. ఎల్. నారాయణ (ఒంగోలు):—అధ్యక్షా, ఈ గుంటూరు జిల్లా విభజన గురించి నాకు తెలియదంటున్నారు. కాని ప్రస్తుతము డిపార్టు మెంట్సు అన్ని bifurcate చేసి Education Department Headquarters నర్సరావుపేటలో పెట్టారు. Registration Department, Veterinary Department, Co-operative Department Headquarters అక్కడ పెడుతున్నారు. ఇలా చేస్తే నర్సరావుపేట Headquarters కు అనుకూలంగా వుంటుందనే దృష్టితో ముందే grounds ఏర్పాటు చేస్తున్నారు. దానికేమైన చర్య తీసుకుంటారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఏమి చర్యలు తీసుకోవాలి? ఇప్పుడు administrative units 20 జిల్లాలున్నాయి, 20 కేంద్రాలున్నాయి. ఇప్పుడు మార్చడము లేదు. ముందు ఏమి జరుగుతుందో యిప్పుడు చెప్పడానికి అవకాశము లేదు. Heads of the Departments కు ఎక్కడెక్కడ administrative conveniences వున్నాయో ఆ విధంగా చేసుకోవడము మొదటి నుంచి వుంది. District కేంద్రాలలో మాత్రము పనికిరాదు. వేరేచోట్ల వున్న అంశాలు వున్నాయి. మిగతా Departments లోని officers head-quarters location ఆ విధంగా fix చేస్తే చేసుకోనవచ్చును.

Mr. Speaker :— The complaint is that the Chief Minister comes from Narasaraopet. There is so much ground for making Narasaraopet as the headquarters, in case the district is going to be bifurcated, i. e., by locating a number of other district offices.

Sri N. Ramachndra Reddy :— I do not think it is correct, Sir.

Mr. Speaker :— He says that the information given by the hon. Member is not correct.

డాక్టర్ బి. వి. యల్. నారాయణ:—ఆఫీసులు ఉన్నాయి. పెడుతున్నారు Narasaraopet is 20 miles from Guntur, Where as Ongole is about 67 miles and what is the meaning in having the head-quarters at Narasaraopet?

Mr. Speaker :— The trouble is, he comes from Ongole and the Chief Minister comes from Narasaraopet. He is interested in having it in Ongole.

Sri N. Ramachandra Reddy:— Similarly Sri T. K. R. Sharma comes from Kurnool.

Mr. Speaker :— In between they must have thought of some other place.

శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్షా, ఈ మంత్రులు ఎక్కడికి వెళ్ళితే అక్కడ ఒక వాగ్దానము యిచ్చివేస్తున్నారు. ఈ bifurcation సమస్య వచ్చేసరికి విజయనగరము వెళ్ళినప్పుడు విజయనగరము జిల్లా కావాలంటే త్వరలోనే అవుతుందని ప్రకటన చేశారు. గుంటూరు వెళ్ళినప్పుడు గుంటూరును bifurcate చేసి రెండు జిల్లాలుగా ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. ఇంకా ఆలోచనలో వున్నాయని మంత్రిగారు అంటున్నారు. పూర్తిగా నిర్ణయానికి వచ్చిన తరువాత ప్రకటన చేయడము మంచిది. కాని వెళ్ళినచోట్లల్లా జిల్లా ఏర్పాటు చేస్తామని చెప్పడము మన administration కు చాలా నష్టముకాబట్టి ఆ విషయము ఆలోచిస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అటువంటిది ఉన్నట్లు నాకు తెలియదు. డిపార్టుమెంటులో వున్న విషయము చెబుతున్నాను. Comprehensive గా ఆలోచన చేస్తున్నాము. అంతేగాని places మాత్రము ఎక్కడనేది ఇంతవరకు తేల్చలేదు.

Mr. Speaker :— According to the circumustances they are making statements.

శ్రీ వి. శ్రీకృష్ణ :— బాధ్యత కలిగిన ముఖ్యమంత్రిగారిలాంటివారు పత్రికలలో statement యిచ్చినప్పుడు రెవిన్యూ మంత్రిగారు చదివి, ఎందుకు యిచ్చారో పరిశీలిస్తే బాగుంటుంది.

Mr Speaker :— He says there are no specific proposals before the Government under consideration. If possible the Chief Minister might make some statement in connection with it.

శ్రీ వి. శ్రీకృష్ణ :— ముందు యిలాంటి వాగ్దానాలు చేయకూడదండి. ఎప్పుడైతే నర్సరావుపేట అన్నారో, ఒంగోలు కావాలని ఒక ప్రక్కన, వినుకొండ కావాలని యింకొక ప్రక్కన......

Mr. Speaker :— Of all the Chief Minister made a promise that they are considering about it.

Sri V. Srikrishna :— Even then if the Chief Minister makes statement, it will create some sensation in the District.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— Statement చేసింది నాకు తెలియదు. Bar Association ముందు వారేమైన memorandum యిస్తే "Allright, your proposal also will be considered at the appropiate time" అని వుండవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కాదండి. వారు Chief Minister కాగానే నర్సరావుపేట Bar Association వారు ఆహ్వాన పత్రము యిచ్చి గౌరవించిన రోజున నర్సరావుపేట Head-quarters గా జిల్లా కాబోతుందని అన్నారు.

Mr. Speaker :— Was the hon. Member present there on the occasion ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Press లో వుంది.

మిస్టర్ స్పీకర్ :— Press లో వుండంటే........

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Press ను నమ్మవద్దంటే ఒప్పుకొంటు న్నాము. Press లో ఏది నమ్మవద్దంటే prepare గా వున్నాము. రెండవది cabinet అయిన తరువాత జిల్లాల reorganisation వస్తుంది. అందులో ముఖ్యంగా కర్నూలు, గుంటూరు, తెలంగాణా area లో కొంత మార్పులు తీసుకరావలని వస్తాయి-ఎక్కువ చేయము. విశాఖపట్టణము జిల్లాకూడా మార్చవలసివస్తుందని Chief Minister గారు చెప్పారు. అది authoritative గా తీసుకోవద్దంటే వదిలి వేయడానికి తయారుగా వున్నాము. Press Statement అని చెబుతున్నారు....

Mr. Speaker :— I do not say that the hon. Member should not relay upon the press report but we do not have press reports now before us. We do not know what actually the Chief Minister has said.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ప్రతి issue వచ్చినపుడు Press statements తీసుకురమ్మంటే తీసుకురాలేం. Press ఏమి చెప్పిందో మేము చూడ లేదు అంటున్నారు. కావాలంటే మేము చూపిస్తాం. దానికి అభ్యంతరం లేదు. Session అవగానే Statements చూపిస్తాం.

Mr. Speaker :—I read the papers in which there was a news item saying that there are proposals under consideration. As it is, there are no specific proposals. So far as Kurnool and Guntur districts are concerned, I read some such thing in the papers.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ముఖ్యమంత్రి చెప్పారండి.

Mr. Speaker :— Then he said that they will consider about it. Let us take an extract of the paper and see what the Chief Minister will have to say.

శ్రీ వి. శ్రీకృష్ణ :— అట్లాంటి statements వచ్చినట్లయితే యేలో ముఖ్యమంత్రిగారు ఒక opinionకి వస్తున్నారని గవర్నమెంటు ఒక అభిప్రాయానికి వస్తుందనితెలుసుకున్న వెంటనే యితర towns నుంచి పిటిషన్లువస్తాయి.మీటింగులు, agitations ఎందుకు create చేయాలి. ఒక con idered opinion గవర్నమెంటు బయటపెడితే మంచిది. కాని, లేకపోతే యిట్లాంటివి రావడం నష్టం కదా అధ్యక్షా !

(No answer)

శ్రీ కె. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా.........

మిస్టర్ స్పీకర్ :— మీకేమీ సంబంధం లేదు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి:— ప్రభుత్వంముందు specific proposals లేవని చెప్పారు. నాగార్జునసాగర్ ను జిల్లా సెంటర్ గా చేయాలని ప్రభుత్వం ఆలోచలో వుంది. ఈ చర్చనుబట్టి చూస్తే నరసరావుపేట చేస్తే నాగార్జున సాగర్ ను ఎగురగొట్టే వుపాయంలాగావుంది. అది యథార్థమే ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— ఏ ఉపాయం లేదండి.

MACHKUND HYDRO-ELECTRIC SCHEME

196—

*5 (4307)Q.—*Sarvasri P. Rajagopal Naidu* (Tavanampalle)*A. Sarveswara Rao* (Eluru) *and M. Pitchaiah* (Payakaraopet):—Will the hon. Minister for Public Works be pleased to state :

(*a*) when the Machkund Hydro-Electric Scheme is to be completed ; and

(*b*) what are the conditions for payment of interest and what is the amount of interest payable this year to the Orissa Government in respect of the above project ?

The Minister for Public Works (*Sri A. C. Subba Reddy*) :—(*a*) Except a few minor works, almost all the works have been completed and power is being generated to the full capacity of the station.

(*b*) Interest is payable to the Government of Orissa on their share of capital investment, which is 30 per cent of the total capital of the Machkund Hydro-Electric Joint Scheme, at a rate 1/2 per cent over and above the borrwoing rate in any particular year of either of the participating Governments, namely Andhra Pradesh and Orissa, whichever is higher.

The amount of interest payable for the year 1964-65 to the Orissa Government is Rs. 27,45,753.

SUPPLY OF POWER TO WELLS.

197—

* 379 (2846) Q.—*Sri Ramachandra Rao Deshpande* (Narayankhed):—Will the hon. Minister for Public Works be pleased to state :

(*a*) whether the Government are aware that there have been more than 20 applications for the supply of power (Electricity) for wells at Narayankhed, the headquarters for the taluk and awaiting consideration for more than three years ;

(*b*) if so, what are the reasons for the delay in extending the power suppiy to the wells, particularly when a few wells have been given the supply already, while others are awaiting indefinitely ; and

(*c*) what steps do the Government propose to take to extend the power supply at the earliest, especially in view of the present need to step up agricultural production ?

The Minister for Public Works (*Sri A. C. Subba Reddy*) :—The matter relates to the Andhra Pradesh State Electricity Board. As ascertained from them, the answer is as follows :

(*a*) & (*b*) From the records available, there are no cases of pending applications. Estimate for 10 wells were already sanctioned by the Superintending Engineer.

(c) Instructions have been given to the field staff to give top priority to agricultural services. One commercial sub-division is attached to each division and with this arrangement, the applications for supply of power in general and agricultural services in particular, will receive prompt attention.

Sri Ramachandra Rao Deshpande :—It is very strange to hear that there are no applications at all. The cases are pending for more than 3 years with the Executive Engineer and Divisional Engineers and every time we are told by the Engineer concerned that we get the supply with the result that we are not getting any supply. Even now there is no distant possibility of getting any supplies.

Sri A. C. Subba Reddy :—From my information there are no applications. If the hon. Member comes with the information I shall do something about it.

శ్రీ ఎం. రాంగోపాల్ రెడ్డి (మైడారం):— అధ్యక్షా, యిది యధార్థమేనండి— ఎన్నోచోట్ల అప్లికేషన్‌లు యిస్తున్నారు కాని కనెక్షన్‌లు యివ్వడం లేదు. కో ఆపరేటివ్ loans తీసుకుని Motors purchase చేసి అవి wells కు fit చేశారు. చాలా ఘోరంగా వుంది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— చాలా ఘోరంగా వుందన్నారు. నాకు యెక్కడా కనిపించలేదు.

COST OF PRODUCTION OF ELECTRICITY

198—

* 380 (2848) Q.—*Sri T. V. S. Chalapathi Rao* [Put by Sri Damodar Reddy (Shadnagar)] :—Will the hon. Minister for Public Works be pleased to state:

(a) what is the cost of production for a unit of electricity in our State ; and

(b) what is its rate of sale—

1. To agriculturists for agricultural purposes ;

2. To agriculturists for domestic use.

3. To domestic consumers in urban areas ;

4. To cottage industries ;

5. To small-scale industries ; and

6. To Heavy Industries ?

Sri A. C. Subba Reddy :—The answer to the question is placed on the Table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

The matter relates to Andhra Pradesh State Electricity Board.

(*a*) The average cost of generation transmission and distribution during 1963-64 at the consumers' terminals was Rs. 14.47 P. per unit.

(*b*) (1) 8 paise per unit.

(2) For the first 25 units	.. 31 paise.
For next 75 units	.. 30 ,,
For next 100 units	.. 25 ,,
For balance over 200 units ..	.. 15 ,,

(3) For the first 25 units	.. 31 paise.
For next 75 units	.. 30 ,,
For next 100 units	.. 25 ,,
For balance over 200 units ..	.. 15 ,,

(4) *For bonafide* small cottage industries having a contracted, load not exceeding 5 H.P. in all 8 paise per unit.

(5) For loads contracted exceeding 3 H.P. and not exceeding 75 H.P.—

(i) For the first 50 K.W.H. per H.P. of contracted load: 20 paise per K.W.H.

(ii) For the next 200 K.W.H. per H.P. of contracted load: 15 paise per K.W.H.

(iii) For all the balance of consumption: 12 paise per K.W.H.

A special surcharge of 15 per cent in addition to energy charges shall be payable by the consumer.

(6) High Tention consumers, above 75 H.P.—

Maximum demand charges:

For the 1st 500 K.V.A.	.. Rs. 8
For next 1,500 K.V.A.	.. Rs. 7.
For next 3,000 K.V.A.	.. Rs. 6.
Balance in excess of 5,000 K.V.A.	.. Rs. 5.

(*b*) Energy Charges :

Monthly consumption of energy in K.W.H.				*Rate in paise per K.W.H. of energy consumed.*
First	..	..	50,000	6.0
Next	..	..	1,50,000	5.0
Next	..	..	3,00,000	4.25
Next	..	..	5,00,000	3.50
Next	..	..	10,00,000	3.25
Balance in excess of			20,00,000	3.00

Special Sürcharge :

In addition to the maximum demand and energy charges, the consumers shall pay a special surcharge equal to 15 per cent of the total of a maximum demand charges and energy charges. The consumer's billing demand shall be as follows :

The maximum demand for billing purposes, *i.e.*, the billing demand of any month shall be the highest of the following :

(1) 60 per cent of the Contracted demand.
(2) Maximum demand registered by the meter for that month.

(3) Average of the maximum demands registerd by the meter for the preceding twelve months.

శ్రీ దామోదరరెడ్డి:— "At 6 paise perunit" సరఫరా చేస్తామని అందులో అన్నారు. Minimum charges తగ్గించడానికి యేమైనా పరిశీలిస్తున్నారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ఇండ్లకు ఇచ్చేటప్పుడు చార్జస్ తగ్గించాలని ప్రయత్నం చేస్తున్నామండి. కాని దానిలో theft చాల వుందండి. అందువల్ల జాస్తి చేస్తే మంచిదని ఆలోచిస్తున్నామండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):—Theft చాలా జరుగుతోందన్నారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— Theft చాలా వుంది. There are so many cases in the villages. మా department వారు పెట్టిన case లు కూడా వున్నాయి. సాక్ష్యంరాని places కూడా వున్నాయి. సాధారణంగా houses కు తగ్గించితే బాగుంటుందా, జాస్తి చేస్తే బాగుంటుందా ఆలోచిస్తున్నాం. Minimum guarantee ఉండాలి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— Electricity దొంగతనాలు చాలా యెక్కువగా వున్నాయి కనుక rate ఎక్కువ చేసినట్లయితే, దొంగతనం చేయకుండావుండే వాళ్ళు suffer కావలసివస్తుంది. మిగిలినవాళ్ళనుకూడా దొంగతనం

చేయడానికి ప్రోత్సహించినట్లు వుంటుంది. దొంగతనం జరక్కుండా యింకే మయినా steps తీసుకోవలసినదే కాని, రేట్లు యెక్కువచేయడం సమంజసంగాలేదు. అందువల్ల యీ thefts లేకుండా చేయడానికి యింకేమైనా ఆలోచించారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఆలోచిస్తున్నామని చెప్పాను, కాని జాస్తి చేస్తామని చెప్పలేదు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :— అధ్యక్షా, మినిమమ్ గ్యారంటీ, స్పెషల్ గ్యారంటీ క్రింద మొట్టమొదట పెట్టారు. Electricity లేనప్పుడు మొత్తం ఒకే scheme గా ఏర్పాటు అయింది. అందువల్ల special guarantee తీసివేసి సాధారణంగా minimum guarantee మైనా పెడతారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—Special guarantees వున్నాయండి. I am also suffering under that. అయితే అక్కడ తెస్తే మంత్రిగారికోసం తీశారను కుంటారని అన్యాయమని............

శ్రీ పి. రాజగోపాలనాయుడు :— మేం అడిగాం కాబట్టి.......

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—కొన్నిచోట్ల remunerative గా లేవు. అక్కడ చేయడానికి ప్రయత్నంచేస్తున్నాం. That is not possible అండి.

Mr. Speaker :—That is possible.

Sri Ramachandra Rao Despande :— What is the percentage of loss of power due to theft ?

Sri A.C. Subba Reddy :—26 per cent. It is called line losses.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :—అధ్యక్షా, Cost of production at the consumers terminal 14.45 అని చెప్పారు. దీని రేట్ మద్రాసులో యెంత వుందో తెలుపుతారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— నాదగ్గర information లేదు. కొద్దిగా జాస్తిగానే వుంటుంది.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— అధ్యక్షా, మద్రాసులో leakage 17.8 % మైసూరులో 18.7 %, మహారాష్ట్రలో 5.9 %, మధ్యప్రదేశ్‌లో 12.1 %, ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలం 23.5 % యీరోజున 26 % వరకు వుంటుంది. ఇది నివారణచర్యలు యెక్కువ తీసుకోవడంవల్ల యెక్కువయిందా? రెండవది, యీ house consumption ఎలా చేస్తున్నారంటే 25 units వరకు 31 paise అని చెప్పారు. 75 units కు 30 paise, 100 units కు 28 paise అంటున్నాను. Electricity consumption చాలా తక్కువచేసుకోవలసిన అవసరంవుంది. వ్యవసాయానికి, పరిశ్రమలకు యెక్కువ వుపయోగించాలి. Domestic use కు తక్కువ వుపయోగించాలి. అందువల్ల తక్కువ consume చేసినవాళ్లకు తక్కువ, యెక్కువ consume చేసినవాళ్లకు యెక్కువ రేటుచేస్తే బాగుంటుందేమో ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—లేదండి. ఇటువంటిది చేస్తే ప్రయోజనంవుండదు, There are so many things for household connections, Sir. వాటికి కేవలం ఉపయోగించిచూస్తే ఎట్లా ? ఇంతకుముందు చాలా కొద్దిగా వుండేవి. అప్పుడు దానిని జాస్తి చేశాం. మహారాష్ట్రంలో 5 %, మద్రాసులో 3 %, కర్నూలులో 2 % ఎక్కడినుండి వచ్చాయండీ యీ figures. Minimum is 17 % in the line losses. ఎక్కడో పేపర్లు తీసుకువచ్చి మద్రాసులో 3 % అని చదివితే బాగుండదు అని మనవిచేస్తున్నాను

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—మద్రాసులో 17.3 % అన్నాను, 3 % అనలేదండి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—మహారాష్ట్రలో 5 % అన్నారు. లేకపోతే కర్నూలులో 20 % అన్నారు. ఇంచుమించుగా ఆ రేటులో చెప్పారు, That means that the Government is losing terribly అన్నట్లుగా అర్థమయ్యేట్లు పేపర్లోపడితే ప్రజలకు అలాఅర్థం కావాలని వేసినట్లుగా వుంది. లేకపోతే జెన్యుయన్‌గా మైసూరులో వుంది. మహారాష్ట్రలో వుంది, మద్రాసులో వుంది అంటే no where it is less than 17%.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా ! యిప్పుడు ఒక మెంబరు ఒక question అడిగితే ఆ question Minister గారు పూర్తిగా వినలేదు. వినకుండా 3 % అన్నారు. 2 % అన్నారు అని దానిమీద తీసికొని ఆయన అన్నారు అని చెప్పి Minister గారు flare up అయి ఈ రకమైన సమాధానం యివ్వటం సరిగా లేదండి. దాంట్లో యిచ్చిన question తప్పు అయితే వారి దగ్గర ఏమి అయినా correct information వుంటే బయట పెడితే మంచిది. అంతేకాని అట్లా అన్నారు, యిట్లా అన్నారు అని చెప్పి ఈ రకమైనటువంటి సమాధానం ఈ question సందర్భంలో యివ్వడం సరిగా లేదండి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—నాకు question వేస్తే నేను జవాబు చెప్పడానికి ఆక్షేపణ ఏమీలేదు. అధ్యక్షా ! యిక్కడ line losses 8 % తగ్గిస్తారా అంటే theft చాలా జాస్తిగావుంది అందువల్ల తగ్గించడానికి వీలులేకుండా వుంది లేకపోతే తగ్గించాలని ఉద్దేశంవుంది అని చెప్పితిని. Out of the way question నన్ను అడిగితే out of the way answer చెప్పవలసి వస్తుంది. Unless the Speaker says that it is not in order.

Sri Tenneti Viswanadham (Madugula) :— What is the cost of production per unit ?

Sri A. C. Subba Reddy :—The average cost of generation, transmission and distribution during 1963-64 at the consumers' terminal was Rs. 14.17 per unit including maintenance charges and all other things.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అధ్యక్షా ! 'Question లో what is the cost of production per unit of electricity in our State' అని వుంది దాని answer లో " the average cost of generation, transmission and distribution during the year 1963 - 64 at the consumer teriminal " అని వుంది, అది ఏమిటి ?

Sri A. C. Subba Reddy :—Including maintenance charges and all those things.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—Cost of production అయితే మీరు ఏదో కలిపి Rs. 14-47 per unit అంటే ఆ working sheet figures యే విధంగా arise అయ్యాయో చెబుతారా ? అసలు cost of production per unit ఎంత ?

Sri A. C. Subba Reddy :—Cost of production per unit is 3.4 P.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—మరి మిగిలింది అంతా distribution transmission ఛార్జీలేనా ?

Sri A.C. SubbaReddy :—I am sorry. This is not 3-4. It is including production charges plus maintenance charges and all these things come to 14.47.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—14.47 పైసలా? రూపాయలా!

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—14.47 పైసలు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— Answer లో రూపాయలని వేశారు అందుకని గాభరాగావుంది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—నా దగ్గర correct గానే వుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—మీకు correct గాను మాకు incorrect గాను యివ్వడం యెక్కడ అలవాటు అయిపోయింది.

Sri A. C. Subba Reddy:—That is not a mistake here. The original paper shows it as 14.47 p.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—Cost of production యెక్కడ question లో అడగబడింది. The average cost of generation, distribution and transmission during the year 1963—64 at the consumer terminal అని యిచ్చారు. అసలు మన cost of production ఎంత ఆసలు cost of production యెంత అని ఈ figures split చేసిన figures ఏమైనా మీ దగ్గర వున్నాయా ?

Sri. A.C. Subba Reddy :—Cost of production including production charges, plus maintenance charges is 14.47 p. per unit.

Sri Pillalamarri Venkateswarlu :—The average cost of generation, distribution during 1963—64 at the consumer's terminal may be given.

Sri A. C. Subba Reddy:—Hydro-electric station is different and thermal station is different and diesel station is different. On an average we say this is the rate at which it is charged.

శ్రీ వి. శ్రీకృష్ణ:—అధ్యక్షా, ఈ leakage 11 percent నుంచి 17 percent వరకువుందని చెప్పారు. Figures కూడాయిచ్చారు. మనది 28 percent మంత్రిగారు యితర states నుంచి inform.tion తెప్పించి comparative గా figures యిస్తారాండి ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—తప్పకుండా యిస్తామండి.

శ్రీ వంకా సత్యనారాయణ:—ఇప్పుడు రైతులు దుర్వినియోగంచేయడం ద్వారా leakage జరుగుతోందని చెప్పారు. మరి పెద్ద పరిశ్రమ వారు, లఘు పరిశ్రమలవారు యే percentage లో leakage చేస్తున్నారు. ఆ వివరాలు ఏవి మన దగ్గరలేవు. లేక ఆంధ్ర ప్రదేశ్ లో వున్న రైతులందరు దొంగతనం చేస్తున్నారంటారా మీ అభిప్రాయం.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—నేను ఎప్పుడు చెప్పలేదు రైతులు దొంగలని. అక్కడక్కడ leakage వున్నదని చెప్పాను. నేను ఒక దఫా దారినపోతూ ఒక rice mill ను పట్టుకున్నాను. ఆ mill లో metre తిరుగుటలేదు. అందువల్ల ఒక్క రైతులే దొంగలని చెప్పడం లేదు. పొరపాటున యిది propaganda కోసం ఉపయోగిస్తే ఉపయోగించండి. But there is leakage and theft. అది కొంత adjust చేసుకున్నంతవరకు ఈ minimum guarantee తగ్గించడానికి వీలులేదు. తగ్గించాలని నాకు ఉద్దేశంవుంది. నేను కూడా ఒక రైతును కాబట్టి నాకుకూడా లాభం వుంది. అయినా యిది వుంది కాబట్టి తగ్గిస్తాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—యితర states నుంచికూడా comparative statements తెప్పించి యిస్తామన్నారు. ఈ session అయ్యేలోపుగా table మీద పెట్టించండి.

Sri A. C. Subba Reddy:—I said that I will give you, Sir.

Co-axial Cable Routes

199—

* 482 (4557) Q.—*Sri A. Sarveswara Rao* :—Will the hon. Minister for Public Works be pleased to state:

whether the State Government have urged the Centre to include some of the important cities of theAndhra Pradesh in the programme of laying co-axial cable routes during the III Plan period ?

Sri A. C. Subba Reddy :—The proposal has been urged in the meeting of the Posts and Telegraphs Advisory meeting held at New Delhi on 8th May 1965.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు:—అసలు అది యే stage లో వుందో చెప్పండి. యితర రాష్ట్రాలు చాలావరకు ఆ cables వేసికోవడం జరిగిపోతోంది. యితర రాష్ట్రాలు వేసుకొంటున్నప్పుడు ఆ provision centre లో వున్నప్పుడు మనం ఏమిచేశాం, ఏమిచేస్తున్నాం, అసలుమన దృష్టికి ఎప్పుడు వచ్చింది. ఏమిచేయబోతున్నారు, అదికాస్త వివరంగా చెప్పండి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:-మనం Central Government ను అడిగేవాళ్ళమే. 3 వ ప్రణాళికలో మన రాష్ట్రంలో దీనికి ఏమి డబ్బు కేటాయించలేదు. అందువల్ల మనప్రభుత్వం తరఫున press చేస్తే about 10 places కు 8 and 12

channel open wire system will be brought into service durning the 3rd five year plan అని మటుకు మనకు వచ్చింది. యిక 10 వది 4th five year plan లో include చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఆ 8 to 10 channels యిస్తారన్నారు. ఎక్కడ యిచ్చారు?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—మద్రాసు — విజయవాడ, మద్రాసు-విశాఖపట్టణం, విశాఖపట్టణం-కలకత్తా, విజయవాడ-గుంటూరు, విశాఖపట్టణం-రాజమండ్రి, సికింద్రాబాదు-విజయవాడ-మద్రాసు-చిత్తూరు-బెంగుళూరు—చిత్తూరు, సికింద్రాబాద్-వరంగల్, విజయవాడ-రాజమండ్రి, ఆదోని-గుంతకల్.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అవన్నీ work చేస్తున్నాయండీ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—Work చేస్తున్నాయండి. 10 to 8 channels క్రింద work చేయాలి. కొన్ని వేస్తున్నారు. 3 వ ప్రణాళిక లోపల వేస్తామని చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—చేయడం లేదు. 10 to 8 channels వున్నాయన్నారు. Work చేయనటువంటి centers చెప్పగలరా?

Sri. A. C. Subba Reddy:—I have no idea, Sir. This is in the Third Plan which they have promised and I know from Madras to Vijayawada there are as many as 16 services and I cannot tell you exactly how many are working and how many are not working.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అవి కనుక్కొని చెపుతారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—ప్రయత్నం చేస్తానండి.

SELECTION OF BEST PANCHAYAT SAMITHIES

200—

* 23 (3091) Q.—*Sarvasri P. O. Satyanarayana Raju* (Kosigi) *and M Pitchaiah* :—Will the hon. Minister for Panchayati Raj be pleased, to state :

(*a*) the names of Panchayat Samithis selected as the best at the District Levels in our State during 1963-64 ;

(*b*) whether prizes have been distributed to all such Panchayat Samithis ; and

(*c*) the names of the Panchayat Samithis selected as the best at State Level during 1963-64 ?

The Minister for Panchayati Raj (Dr. M. N. Lakshminarasayya):— The following Panchayat Samithis were selected as the best Panchayat Samithis at the district levels during the year 1963-64:

Sl. No.	*Name of the district.*	*Name of the best Panchayat Samithi selected at the District level.*
(1)	(2)	(3)
1.	Srikakulam	Gara.
5.	Visakhapatnam	Rolugunta.
3.	East Godavari	Rayavaram.
4.	West Godavari	Attili.
5.	Krishna	Moturu.
6.	Guntur	Emani.
7.	Nellore	Atmakur.
8.	Chittoor	Chandragiri.
9.	Cuddapah	Lakkreddipalli.
10.	Anantapur	Kudair.
11.	Kurnool	Kosigi.
15.	Mahbubnagar	Dhanwada.
13.	Hyderabad	Medchal.
14.	Medak	Medak.
15.	Nizamabad	Yellareddy.
16.	Adilabad	Khanapur.
17.	Karimnagar	Mallial.
18.	Warangal	Mulug.
19.	Khammam	Palair.
20.	Nalgonda	Huzurnagar.

(b) Yes, Sir.

(c) Gannavaram Panchayat Samithi in Krishna district and kallur Panchayat Samithi in Khammam district were selected as the best Panchayat Samithis at the State Level during the year 1963-64 for the Andhra and Telangana regions of the State.

Sri P. Subbiah :—What is the criteria in selecting the Samithis as best Samithis ? Besides that in Panchayats whatever there are Influlial Presidents of Samitihs' their villages are selected as best Samithies and in most cases their villages have been selected as best Panchayats. Will the Government enlighten us on this point ?

Dr. M. N. Lakshminarasiah :—It is not correct, Sir. The criteria for judging the performance of the Panchayat Samithis was made on the norms detailed below : (1) The meetings of the Samithi and its Standing Committee, frequency and percentage of attendance and unanimity in action (2) percentage of enrolment and percentage of attendrnce of school children (3) Number of adult literacy centres run and the number of adults turned literates (4) Contributions received for the programmes, works and schemes sponsored by the Samithis and their percentage and the total expenditure on the corresponding activities for the previous year and the half year ending 30th September 1963. These are the norms fixed, Sir.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి :—అధ్యక్షా! ఈ ప్రొడక్షన్ విషయం ఏమీ లేదు. ఆ ప్రొడక్షన్ క్రైటేరియా లేదా—for the Panchayat ?

డాక్టర్ ఎం ఎన్. లక్ష్మీనరసయ్య :—ఎట్‌సెట్రా అని యిచ్చారు. అందులో వుండవచ్చు అధ్యక్ష మహాశయా.

శ్రీ కె. గోవిందారావు :—అగ్రికల్చర్ ప్రొడక్షన్ కూడా ఎక్‌సెట్రాలో పెట్టేరాండి !

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—అది ఒకటే కాదు. యింకా ఎన్నో వున్నాయండి.

శ్రీ జి. సి. వెంకన్న :—అనంతపురం అని చెప్పారు. ఫుడ్ ప్రొడక్షను కూడా యిందులో వుంది. నాకు తెలుసు. కాబట్టి ఏ ఫుడ్ డెవలప్ చేశారో కాస్త చెబుతారా ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :— ఏ సమితి Best సమితి అంటే చెప్పాను—అక్కడ ఎంత ఫుడ్ డెవలప్ అయిందో తెలియదు.

శ్రీ జి. సి. వెంకన్న :—క్రెడిట్‌లో ఫుడ్ ఎంత వుంది ? డెవలప్ చేశాము అంటున్నారు-ఏంచేశారు ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :— నేను చెప్పాను అధ్యక్షా! డీటెయిల్సు ఏమీ లేవు. ఏ సమితి distict లో best గా వచ్చింది అంటే దానికి సంబంధించిన list యిచ్చాను. నారమ్స్ ఏవి fix చేశారంటే. యివి అని చెప్పాను. Food Production యింత అయిందనీ, యింత మంది literates అయినారని చెప్పాను. It is a big question, Sir. I cannot answer off hand now.

CASH GRANTS TO PANCHAYATS FOR UNANIMOUS ELECTIONS

201—

* 9 (1874) Q.—*Sarvasri P. Rajagopal Naidu, P. Narayana Reddy* (Vadamalpet), *K. Mara Reddy* (Rajampet), *A. P. Vajravelu Chetty* (Kuppam), *P. Venkat Reddy* (Udayagiri), *Md. Ismail, P. Shyamsundar*

Rao (Achanta), *V. Satyanarayana*, *K. Appala Naidu* (Revidi) *and P. O. Satyanarayana Raju*:—Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(*a*) the number of panchayats and panchayat samithis which were paid cash grants due to unanimous elections in this state; and

(*b*) the amount of grant paid to each panchayat and panchayat samithis in this regard?

Dr. M. N. Lakshminarasayya:—(*a*) 6,810 Gram Panchayats and 57 Panchayat Samithis.

(*b*) Rs. 5,000 to each Panchayat having a population of 3,000 and above, Rs. 2,500 to each Panchayat having a population of less than 3,000 and Rs. 25,000 to each Panchayat Samithi is proposed to be paid as cash award. Orders have been issued for the payment before 31st March 1965 of 1/3 of this amount to each of these bodies which worked out to Rs. 70 lakhs. The balance is proposed to be paid during the financial year 1965-66.

(శ్రీ) పి. రాజగోపాలనాయుడు :—అధ్యక్షా ! ఆర్డర్స్ పాస్ చేశాము అన్నారుగాని యింతవరకూ రాలేదు. ఎందువల్ల పే చెయ్యలేదో తెలియచేస్తారా?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :— అన్నిటికీ యిచ్చినారు అధ్యక్ష మహాశయా. Every Panchayat and Panchayat Samiti has been paid.

(శ్రీ) పి. రాజగోపాలనాయుడు :—అది కాదండి ఈ second instalment?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—1964-65 లో 31 వ మార్చివరకూ వుంది గడువు-అధ్యక్ష మహాశయా !

(శ్రీ) వావిలాల గోపాల కృష్ణయ్య :—Members election జరుగుతుందా? President ఎన్నిక unanimous గా జరుగుతుంది, దానికేమైనా సగం యిస్తున్నారాండీ అట్లా యివ్వమని చెప్పారట. తరువాత క్రైండ్ గా యిస్తున్నారా లేకపోతే క్యాష్‌లో యిస్తున్నారా? క్యాష్‌లోకూడా ఫలానా work చేసిన వారికి యిస్తున్నారా? లేకపోతే డబ్బుగా bribe గా వారికి యిస్తున్నారా?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనర్సయ్య :—Unanimous అంటే పంచాయతీ మెంబర్సు, సర్‌పంచీలు అందరూ కలిపి unanimous అయితే unanimous లేకపోతే కొంతమంది పంచీలు మాత్రం unanimousగా వచ్చి సర్‌పంచులు రాకపోయినట్లయితే సగం డబ్బు యిచ్చేది లేదండి. మిగతాది ఏమంటే డబ్బు క్యాష్ రూపంలో distribute చేసినారు.

(శ్రీ) వావిలాల గోపాల కృష్ణయ్య :—క్యాష్ రూపంలోనేగాని ఫలానా work చేసుకోడానికి మాత్రం యిస్తున్నాం అని చెప్పి యిస్తున్నారు, ఇచ్చారు కూడా ఆ వర్కు చూపించాలని, క్యాష్ యివ్వడం లేదు. వర్కుకోసం అని గ్రాంటుగా యిస్తున్నారు...Additional grant.

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:—ఆ క్యాష్ అయినా వర్కున్నకు ఖర్చు పెడతారుగదా అధ్యక్షు మహాశయా! వాళ్ల contribution క్రింద వస్తు న్నది. క్యాష్ తీసుకొని ఏమి చేస్తారు?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఓట్లుగనుక మనకు యిచ్చేట్లయితే డబ్బు యిచ్చే పద్ధతిలో యిస్తారా? Elections లో, అప్పుడప్పుడు ఓటర్లకు డబ్బు యిస్తున్నారు అట్లాగే యిచ్చే బాపతాయిది. పంచాయితీలో elections లేకపోతే డబ్బు యిస్తామంటున్నారు. అలా కాకుండా works కోసం యిస్తున్నాం అని చెబుతున్నారు, అది బాగుంది. అది యిస్తున్నారా లేకపోతే bribe క్రింద యిస్తున్నారా?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:—వర్కుకోసం యిస్తున్నారండి.

Sri V. Rama Rao (Chevella) :—On account of this system of unanimous elections in the Panchayat Raj, democracy is being killed. Therefore will the hon. Minister for Panchayat Raj discourage this kind of system?

Dr. M. N. Lakshminarasiah :—For the information of hon. Member Mr. Rama Rao, I may say Sir that in the recent conference of the Panchayat Raj Ministers at Srinagar this system was very much appreciated and in fact Mr. S. K. Dey, the Chairman of the Conference has said that other States would follow this.

PANCHAYATS NOTIFIED DURING 1964.

202 —

*77 (4679) Q.—*Sri P. O. Satyanarayana Raju* :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(*a*) the number of Panchayats notified in the State during the calender year 1964;

(*b*) the number of such Panchayats notified in Kurnool district during the year 1964; and

(*c*) whether full time Executive Officers are posted to such notified Panchayats in Kurnool district?

Dr. M. N. Lakshminarasayya: (*a*) 107.

(*b*) 11.

(*c*) Full time Executive Officers have been posted to all the above 11 Gram Panchayats.

P.H. CENTRE AT KALICHERLA.

203—

*218 (5854) Q.—*Sarvasri C. D. Naidu* (Chittoor) *P. Rajagopal Naidu and K. Narasimha Reddy* :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(*a*) whether it is a fact that the Advisory Committee of Thamballapalli Block passed a resolution for locating the Primary Health Centre at Kalicherla, Madanapalli taluk, 6 years back ; and

(*b*) if so, what is the action taken to locate the P.H.C., at Kalicherla ?

Dr. M. N. Lakshminarasayya : (*a*) Yes, Sir.

(*b*) The matter is subjudice.

శ్రీ సి. డి. నాయుడు :—అధ్యక్షా ఈ తీర్మానం ఎందుకు అమలు పరచలేదు. కలిచర్ల గ్రామములో first M. L. A. గారు స్వతంత్రపార్టీ తరపున కలిచర్ల నరసింహారెడ్డిగారు వుండడం, తంబలపల్లిలో విశ్వనాథరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి కాంగ్రెసువారు వుండడం కారణం అవుతుందా ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మినర్సయ్య :—అలాంటి కారణం ఏమీలేదండి. కోర్టులోవుంది కేసు. ఇది ఎట్లా చెప్పడానికి వీలు అవుతుంది. అటువంటి కారణాలు ఏమీలేవనిమాత్రం చెబుతున్నాను.

శ్రీ సి. డి. నాయుడు :—అధ్యక్షా, సమితివారు ఒక రిజల్యూషన్ పాస్ చేశారు, పాస్ చేసిన తరువాత కోర్టుకు పోవడానికి ఎన్నో సంవత్సరాలు పట్టింది.

Mr. Speaker :—Now let not the hon. Members go into the merits of the case. What the Minister says is that we are not in a position to take any decision. That is what he says.

Sri C. D. Naidu :—I am not going into the merits of the case. But still there was some delay during that period. The Government hesitated for a long time. Why that hesitation, I ask ?

Mr. Speaker :—Even before the parties went to the Court the matter was delayed for a long time ?

Dr. M. N. Lakshminarasaiah :—No, Sir. This case is an old case coming since 1958. One party went to the court like that and recently Government have passed some orders. Anotherwrit petition was filed in the High Court.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఇందులో కావలసింది — తీర్మానం ఎప్పుడు పాస్ అయింది ? ఎన్నాళ్ళు గవర్నమెంటు దగ్గర అది accept చేయకుండా వున్నది—before driving the Parties to this suit— అనేదే.?

Mr. Speaker :—That was in the year 1958.

Dr. M.N. Lakshminarasiah.—The Block Development and Planing Committee resolved on 24-4-58 to locate the primary health centre in Thamballapalli head-quarters. Again the same Committee in its meeting held on 30-9-1958—that its within five months time—resolved to locate the primary health centre at Kalicherla. The same Committee, Sir. So one party went to the Court.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—దీనికి దానికీ 5 నెలలవ్యవధి ఉన్నది. ఈ 5 నెలలలోనూ ఎందువల్ల చర్య తీసుకోలేదు. దాని తరువాత మళ్ళీ కోర్టుకు ఎప్పుడు పోయింది? మొదట అయిదు నెలల వ్యవధివుంది. దాని తరువాత కోర్టుకు పోవడానికి ఎంత కాలంపట్టింది ?

Dr. M. N. Lakshminarasiah :—The writ petition filed by the President was on 15th Sir.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అంతే దీన్నిబట్టి ఒక ఉద్దేశ్యం స్పష్టం అవుతోంది. 58 నుండి 2 సంవత్సరాలు గ్యాప్ వుంది. ప్రభుత్వం చర్యతీసుకొన్న దానికి 55 లో మొదట తీర్మానం పాస్ అయిన తరువాత 5 నెలల గ్యాప్ వుంది. దాని తరువాత మళ్ళీ గ్యాప్ వుంది. ఇంతకాలం ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో కదలకుండా కూర్చుంది ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఉద్దేశ్యం ఏమిలేదండి, వాళ్ళు ఒక మీటింగులో కలిచర్ల కావాలంటూ పాస్ చేశారు. ఇంకో 4 నెలలకు ఇంకో చోటు కావాలంటారు. ప్రెసిడెంటు రిప్రెజెంటు చెయ్యడం, మెంబర్లు రిప్రెజెంటు చెయ్యడం మళ్ళీ అది సరిఅయింది కాదని, మళ్ళీ మేం మార్చుంటాము మళ్ళీ resolution పాస్ చేస్తాయి — ఈ విధంగా చెప్పడంవల్ల ఆలస్యం అయింది కాని ప్రభుత్వం యొక్క దురుద్దేశ్యం ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—Advisory committee అటు ఉండాలి, పంచాయితీ సమితి జిల్లా పరిషత్తు Act ఒకటి వచ్చిన తరువాత తంబళ్లపల్లి పంచాయితీ సమితి ఎక్కడైతే పెట్టవలసిందని తీర్మానం చేస్తుందో అక్కడ పెట్టవలసినటువంటి అవసరం ఉన్నది. ఈ తంబళ్లపల్లి పంచాయితీ సమితి ఏర్పాటు అయిన తరవాత ఆ సమితి కలిచెర్లలో పెట్టవలసిందని తీర్మానం చేసింది. తీర్మానం చేసిన తరువాత, ఎందువల్ల గవర్నమెంటు implement చేయలేదు ?

Dr. M. N Lakshminarasayya :—By the unanimous vote, after the formation of this decentralisation system, the Samithi resolved to locate the Primary Health Centre at Thamballapalli itself, the headquarters of the Block.

Sri P. Rajagopala Naidu : Where and when ? Is it the Panchayat Samithi that resolved ?

Dr. M. N. Lakshminarasaiah :—That is what I am reading.

Sri P. Rajagopala Naidu :—What is the date ?

Dr. M. N. Lakshminarasaiah :—In November 1959 the decentralisation system has come into force. It is in November 1960.

Sri P. Rajagopala Naidu:—Why was it not been located at Thamballapalli then ?

Dr. M. N. Lakshminarasaiah :—Immediately somebody went to the court there.

Sri Tenneti Viswanatham :—What is the date ?

Dr. M. N. Lakshminarasaiah :—20th April 1960.

Sri P. Rajagopala Naidu :—What is the decision of the Court on that ?

Dr. M. N. Lakshminarasaiah :—They stayed all the proceedings and directed not to proceed with further action of the G0vernment.

Mr. Speaker :—Is it still pending ?

Dr. M. N. Lakshminarasaiah :—Yes.

Sri Tenneti Viswanatham :—Since five years.

Dr. M. N. Lashminarasaiah :—It was disposed of once. There are so many things. These are all legal things. Once a writ petition was filed, again a writ appeal was filed and again some writ was filed these are all the things.

Sri Tenneti Viswanatham :—Will the hon. Minister be a little more clear and specific in saying again and again. The hon. Minister can give us the dates. What is the progress of the litigation ?

Dr. M. N. Lakshminarasaiah :—20th April 1960.

Sri Tenneti Viswanatham :—20th April 1960 was the date of the resolution.

మరెక్కడాకూడ నడిపించడానికి వీలులేదు. 55 వేలు, 60 వేల రూపాయలు ఖర్చుపెట్టి కొన్నటువంటి బస్సు అంత తొందరగా cancel చేశాము అనేటట్లయితే ఆ బస్సు ఎక్కడా నడిపించడానికి వీలు ఉండదు. ఇందులోనే మరొకటి కనిపిస్తున్నది. కొన్నిటికి 10 రూపాయలు, 100 రూపాయలు, 400 రూపాయలు అని compound చేస్తున్నారు కొన్నిటికి cancellation అన్నారు. Cancellation అనేసరికి ఆ bus ఎక్కడా నడిపించడానికి వీలులేదు. Scrape క్రింద తీసుకోవలసిందే. ఈ తీసివేసినవాటిని యిప్పుడే మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఒకటి, 25 డిశంబరు 1964 మొదలుకొని meeting తేదివరకు నడిపించలేదు. మరొకటి, మధ్యకాలంలో సెప్టెంబరు 1964 మొదలుకొని 31st December వరకు నడిపించలేదు. ఈ మీటింగ్ జూలై నెలలో అయింది. డిశంబరునుంచి, 7 నెలలనుంచి మళ్ళీ నడుస్తూనే ఉన్నది. కాని అప్పుడు నడిపించలేదని 7 నెలలు అయిన తరువాత cancel చేశారు. ఈ పద్ధతి సరిగా ఉన్నదో లేదో, పద్ధతి ప్రకారముగా కూర్చుని ఆలోచించే మనుష్యులు కూడ అవునో కాదో తెలియదు. సెక్షన్‌లో వున్నదల్లా 'నాన్ మెయిన్‌టెనెన్స్'కు అని. ఈ సందర్భంలో ఒక విషయం ముఖ్యంగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసి వున్నది. అప్పులు చేసి పెద్ద పెద్ద పెట్టుబడులు పెట్టి బస్సులు నడుపుతున్న వారెవరూకూడా బస్సులను నడిపించడం ఆపుజేసి ప్రజలకు యిన్‌కన్వీనియెన్స్ కలిగించాలి అనుకోరు. వీలయినంతవరకూ నడిపించడానికే ప్రయత్నిస్తారు. ఇక్కడ వున్న పన్నెండింటికి రెస్టోర్ అయినవాటికి, రెస్టోర్ కానివాటికీ కూడా, 'కాసింగ్ పబ్లిక్ యిన్‌కన్వీయెన్స్' అన్నారు. ఎప్పుడు? జనవరిలో నడపడం ఆరంభిస్తే జులైలో 'అంతకుపూర్వం నెలో, రెండునెలలో నడిపించలేదు కాబట్టి కొట్టేస్తున్నాం' అంటున్నారు. అయితే, ఆచరణలో యీ పద్ధతి ఏవిధంగా అమలుజరుపుతున్నారో చూడండి. శ్రీకాకుళం జిల్లాలోని బొబ్బిలి నుండి సాలూరుకు వెళ్లే బస్సు రెండు నెలలు ఆగిపోయింది. పది రూపాయిలతో కాంపౌండ్ మాత్రం చేశారు. పోతే, యిక్కడ ఏవిధంగా చేశారో చూడండి. ఈనాడు 55 వేలు, 60 వేలు పెడితేగాని ఏ బస్సూ రాదు. అందుచేత దీనికి ఒక పద్ధతి అంటూ ఏర్పాటుచేయవలసిన అవసరమున్నదని ప్రభుత్వదృష్టికి తీసుకురావడంకొరకు నేనీ మోషన్ తీసుకురావడం జరిగింది. మరొక పాయింట్ వుంది. వీటన్నింటికి కూడా 'నాన్ మెయిన్‌టెనెన్స్' అన్నారు. అంటే ఏమిటి? ఎందుకు యిది జరుగుతున్నది? 'ఫర్ వాంట్ ఆఫ్ స్పేర్ పార్ట్స్' స్పేర్‌పార్ట్స్ లేక నడిపించడం మానివేస్తాడు. వచ్చే లాభాన్ని ఎవడు పోగొట్టుకుంటాడు? సామాను దొరక్క ఆపివేయవలసివస్తున్నది. నిన్న ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు చెప్పారు. తిరుపతిలో పది బస్సులు స్పేర్ పార్ట్స్‌లేక నడవడం లేదని. అలాగే ఆర్.టి.సి బస్సులలో దగ్గరదగ్గర 30, 40 పర్సెంట్ బస్సులు స్పేర్ పార్ట్స్ లేక ఎప్పుడూ పడి వుంటున్నవి. వాటన్నింటిని ఎందుకు కాన్సిల్ చేయరు? వాటికి వేరే లా వున్నదా? నాకు తెలిసినంతవరకు వేరే లా ఏమీ లేదు. పెద్ద వారిని కాన్సిల్ చేయకపోవడం, లేకపోతే పది

రూపాయిలతో పోగొట్టడం, యిష్టంలేనివారిపై ఆరునెలల తర్వాత 'నువ్వు ఎప్పుడో ఒక నెల రోజు నడపలేదు కాబట్టి కాన్సిల్ చేస్తాం' అనడం, యీ ప్రిన్సిపుల్ బాగా లేదు. వారు విల్‌ఫుల్‌గా ప్రజలకు యిన్‌కన్వీనియెన్స్ కలగజేద్దామనుకుంటే అది వేరు. ఒక ఘట్టం చెబుతాను. ఒకప్పుడు అలాకూడా జరుగుతుంది. ఎలక్షన్ సమయంలో వోట్లు యివ్వని వారిని, ఆ మనిషి తాలూకు మనుషులను—నాకు జ్ఞాపకం వుంది—అటువైపు వుండేవారు వారికి వోట్లు యివ్వలేదని ఆ మనుషులను చూస్తూ ఆపకుండా వెళ్లిపోయేవారు. బస్సు ఖాళీగా వున్నప్పటికి కూడా, పనిష్‌మెంటు క్రింద ఆ రకంగా చేసేవారు. నడుస్తున్నది కాబట్టి వారిని కాన్సిల్ చెయ్యరు. వాడికి స్పేర్‌పార్ట్స్‌లేక ఆపుజేస్తే కాన్సిల్ చేస్తున్నారు. ఇది చాలా కష్టమైన విషయం. ఆ రకంగా కాన్సిల్ చేయదలచుకుంటే తిరుపతిలో ఆగిపోయిన బస్సులను కాన్సిల్ చెయ్యండి. ఆర్.టి.సి. బస్సులను కాన్సిల్ చేయండి. ఓపెన్‌గా చైర్మన్ చెబుతున్నాడు; మంత్రులు సమాధానాలలో చెబుతున్నారు. స్పేర్‌పార్ట్స్‌లేక యిన్ని బస్సులు ఆగి పోయినవని. ఇంతంత పెట్టుబడులుపెట్టి, అప్పుజేసి తీసుకువచ్చి పెట్టినవాడికి, బస్సులను ఆపుకుని కూర్చుందామని వుండదు, లాభం చేసుకుందామనే వుంటుంది. అందువలన యీ విషయంలో ఒక నిర్ణీతమైన పద్ధతిని అవలంభించడం అవసరం. అందువలన, ఇన్‌డిస్క్రిమినేట్‌గా రద్దుచేసే స్పెసిఫిక్ యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చేమోస్తరుగా వాటిని ఆ మోస్తరుగా నడిపించవలసినదిగా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ విషయమై మంత్రిగారు ఫైల్లో వ్రాసుకువచ్చినది చదవడమేగాకుండా మేముఅడిగినదానికి కూడా జవాబు చెబితే సంతోషమని మనవిజేస్తున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

కార్మిక, రవాణాశాఖ మంత్రి (శ్రీ బి. వి. గురుమూర్తి):—అధ్యక్షా, శ్రీ విశ్వనాథంగారు విశాఖపట్నం జిల్లాలో బస్సు యజమానులు పడుతున్న యిక్కట్లనుగురించి స్పెసిఫిక్ కేసులనిచ్చి ప్రభుత్వపక్షాన దీనిపై సమాధానము కోరినారు. వారి ఉపన్యాసంలో కొన్ని విషయాలు మాదృష్టికి తీసుకువచ్చారు. 'R. T. C. కి యిటువంటి విధానాన్ని ఎందుకు అవలంబించరు?' అన్నారు. 'తిరుపతి దేవస్థానం బస్సుల విషయంలో యీ విధానం ఎందుకు అవలంబించరు' అన్నారు. 'ప్రత్యేకంగా చిన్నబస్సు ఆపరేటర్సుగురించి మాత్రమే ప్రభుత్వం ఎందుకు యీవిధానాన్ని అవలంబిస్తున్నది?' అనే మాటకూడా వారు అన్నారు.

అధ్యక్షా, దానితోబాటుగా సమాధానంకూడా వారే చెప్పారు. ప్రభుత్వ దృష్టిలోగాని, ఆక్టులోగాని చిన్న ఆపరేటర్సు విషయంలో ఒకవిధంగా చేయాలని, పెద్ద ఆపరేటర్సు విషయంలో యింకొక విధంగా చేయాలనేమీలేదు. ఈ సందర్భములో గమనించవలసినదేమిటంటే— RTC public sector లో వుండే ఒక under taking. తిరుపతి దేవస్థానం సర్వీసుకూడా ఒకవిధంగా చారిటబుల్ ట్రస్టుకు సంబంధించినది. అందువలన, యివేమీ ఇండివ్యిడువల్‌గా పెద్ద ఆప

రేటర్సు నడుపుతున్నవి కాదు. రెండవది, వారు అన్నారు, ప్రభుత్వం ఎందుకు ఆదేశం యివ్వదు? ఒక కేసులో ఒక విధంగాను, మరొక కేసులో వేరొక విధంగాను ఎందుకు చేస్తున్నారు? అని. ఇక్కడ మూడు స్టేజెస్ వున్నవి. కాంపౌండ్ చేయడం, సస్పెండ్ చేయడం, కేన్సిల్ చేయడం యీమడ యీడు స్టేజెస్ వున్నవి. రోడ్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ డిస్ట్రిక్ట్ లెవెల్‌లో జ్యుడిషియల్ బాడీగా వ్యవహరిస్తుంది. ప్రైమరీ పర్మిట్సు యిచ్చే అధికారం దానికి వుంది. అప్పిలేట్ అథారిటీగా సామాన్యంగా అది వ్యవహరిస్తుంది. రెండవ స్టేజ్‌లో రివిజనరీ అథారిటీగా ప్రభుత్వం ఉంటుంది. దాని విషయమై తరువాత హైకోర్టు వగైరా అదంతా వున్నమాట తమకు తెలుసు. ఈ పర్మిట్సు యిష్యూ చేయడం గాని, కాంపౌండ్ చేయడంగాని, పెనాల్టీలు వేయడంగాని ప్రత్యేకంగావస్తే అదికూడా వారికి ఉంది. ఎక్‌స్ట్రీమ్ కేసెస్‌లో కేన్సిల్ చేసే అధికారం వుంది. ఆర్. టి. ఎ. కు, తమకు తెలుసు. ఇందులో కలెక్టరుగారు అధ్యక్షులుగా వుంటారు, ఒక నానఫిషియల్ మెంబరు సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు చీఫ్ ఇంజినీర్ ఆఫ్ హైవేస్ సభ్యులుగా ఉంటారు. క్రింద ఏ ఆపరేటరికైనా అన్యాయం జరిగిందనుకుంటే వారు అప్పీలు చేసుకోనవచ్చు. అప్పీలు ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌కు చేయవచ్చు. కొన్ని సందర్భములలో యస్. టి. ఎ వారి మెరిట్స్‌నుబట్టి వీలయినట్లయితే ఆర్. టి. ఎ చేసిన నిర్ణయాన్నికూడా రద్దుపరచడానికి, లేదా మోడిఫై చేయడానికి అధికారాలు వున్నవి. అది జనరల్ పొజిషన్. ఇటువంటి విషయాలలో అన్యాయం జరిగిందనుకుంటే వారు యస్. టి. ఎకు అప్పీలు చేసుకోవవచ్చు. వారు న్యాయం అనిపిస్తే ఆ అబ్జక్షన్సునువిని, ఏదయినా సర్దుబాటు చేయడాని వారు తప్పకుండా చేస్తారు. అంతకుమించి వుంటే రివిజనరీ పవర్సు గవర్నమెంటుకు వున్నవి. గవర్నమెంటు దృష్టికివస్తే మేముకూడా ఆలోచించి సరిదిద్దడానికి ప్రయత్నిస్తాము. కేన్సిల్ చేయడమనే ఎక్‌స్ట్రీమ్ కేసెస్‌లోతప్ప జరగదు. క్రానిక్ డిఫాల్టర్స్‌గా వుండి. ఓవర్‌లోడ్ చేయడం, ఎప్పుడుబడితే అప్పుడు బస్సులను నడిపించడం ఆపడం జరుగుతుంటే, ప్రజలను విపరీతమైన యిబ్బందులను గురిచేస్తున్న యీ పనులనుబట్టి, ఎక్‌స్ట్రీమ్ స్టెప్ తీసుకోనడం జరుగుతుంది. అంతేతప్ప ప్రతి కేసులోను యిలా జరుగుతుందనుకోడవానికి వీలులేదు. ప్రజానీకం యిబ్బందులనుకూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఎప్పుడుబడితే అప్పుడు బస్సులను ఆపడంవలన ప్రజలు ఎంత యిబ్బందికి గురి అవుతారో ఆలోచించాలి. ఒక స్టేజ్‌లో యస్. టి. ఎ; ఆర్. టి. ఎ. లెవెల్‌లోనే యివి సర్దుబాటు అవుతూవుంటాయి. రివిజనరీ లెవెల్‌లో ప్రభుత్వానికి వచ్చినప్పుడు వారు క్రానిక్ డిఫాల్టర్సు అయివుండి, ప్రజలకు ఎంతో యిన్‌కన్వీనియెన్స్ కలగజేసే విధంగా వాటిని నడుపుతూవుంటే మాత్రం ఎట్టి ఎక్‌స్ట్రీమ్ స్టెప్‌గా యిది జరుగుతుందని యీ మాటలు మనవిజేస్తూ స్టేట్‌మెంటును చదువుతాను.

"Sri Tenneti Viswanatham, M.L.A. gave the notice regarding indiscriminate cancellation of transport services for alleged non-maintenance of service (although such non-maintenance was due to

reasons beyond the control of permit holder) at a recent meeting of the Regional Transport Authority, Visakhapatnam. Ten permits were, cancelled and three were suspended by Regional Transport Authority, Visakhapatnam.

It is one of the conditions of the permit that the services specified in the permit shall be performed regularly from the date of issue of the permit to the date of expiry. Under section 60 of the Motor Vehicles Act, the Transport Authority which granted the permit may cancel the permit or may suspend it for such period as it thinks fit, on breach of any condition specified in sub-section (2) of section 50 or of any condition contained in the permit.

Under sub-section (3) of section 60 of the Motor Vehicles Act, where a permit is liable to be cancelled or suspended under clause (*a*) or clause (*b*) or clause (*c*) of sub-section (1) and the Transport Authority is of opinion that having regard to the circumstances of the case, it would not be necessary or expedient to cancel or suspend the permit if the holder of the permit agrees to pay a certain money, then, notwithstanding anything contained in sub-section (1), the Transport Authority may, instead of cancelling or suspending the permit, as the case may be, recover from the holder of the permit the sum of money agreed upon.

The Transport Authorities constituted under the Motor Vehicles Act when deciding cases under section 60 of Motor Vehicles Act (relating to taking action for the violation of conditions of the permit) will be acting as Quasi-judicial authorities. They are not administrative authorities.

The Government cannot issue any direction to the Transport Authorities fettering their discreption when they are acting as such. The Government cannot even lay down in which cases suspension or cancellation or compounding can be resorted to and the quantum of compounding fee that can be levied in case the offence is decided to be compounded.

Persons aggrieved by the action of the Regional Transport Authority can prefer an appeal under section 64 of the Motor Vehicles Act to the prescribed Appellate Authority. Under section 64 of the Motor Vehicles Act, the Transport Commissioner, the Deputy Transport Commissioner and another Appellate Authority has been constituted. Persons aggrieved against the orders of the Regional Transporr Authority and where no appeal lies against such orders, can prefer a revision to the State Transport Authority under section 64-A of the Motor Vehicles (Central Amendment) Act. In the cases referred to in the notice, an appeal lies to the Transport Commissioner against the orders of the Regional Transport Authority.

From the cases arising in Andhra area of the State, a revision also lies to the Government against any orders or proceedings passed under Chapter IV of the Motor Vehicles Act. In the cases referred to in the

motion, a revision lies to the Government against the proceedings of the Transport Commissioner.

Ample opportunity is provided under the provisions of the Motor Vehicles Act for redressal of the grievances of the aggrieved persons.

The period of stoppages in the cases referred to by the M.L.A. ranges from one year to five months.

Whenever a permit is cancelled temporary substitute arrangements will be made by granting temporary permits so as not to inconvenience the travelling public till a pucca permit is granted in place of cancelled permit or suspension period is over in cases of suspension."

(శ్రీ) తెన్నేటి విశ్వనాథం :—అధ్యక్షా, ఒకచిన్న క్లారిఫికేషను కావాలి. నేను యిచ్చిన కేసుల్లో—స్పేర్ పార్ట్స్ లేవు. మేము ఆపామని నోటీసు యిచ్చిన వారే తిరిగి మరొక బస్సు ఆపరేషనులో పెట్టడం జరిగింది. అది ఒక పాయింటు. రెండవది, ఇప్పుడు మళ్లా 6 నెలలనుంచి రన్ అవుతుంది. వారు పర్మిషను యిస్తున్నారు. బస్సు నడుస్తూనేవుంది. ఎప్పుడో రెండు నెలలు ఆగిపోయిందని ఆరేడు నెలలు అయినతరువాత పనిష్ చేయడం—ఇది దృష్టిలోకి తీసుకోమన్నాను. జనరల్ గా రూల్సులోనె ఫలాన లిమిట్స్ లో వుండా అని ఏమైనా చేస్తారా అని, అది ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ) బి. వి. గురుమూర్తి :—ఆ పార్టీలు వకీళ్లనుకూడ పెట్టి ఆర్. టి. ఎ. ఎదురుగాకూడ ఆర్గుమెంట్స్ అడ్వాన్స్ చేయడం జరుగుతుంది. అవన్నీ విన్న తరువాత ఏ కేసులో కాంపౌండు చేయాలో, ఏ కేసులో సస్పెన్షన్ చేయాలో, ఏ కేసులో కాన్సిలేషను చేయాలో—ఆ నిర్ణయం క్వాసీజుడిషియల్ అథార్టీకి వున్నది. వారికి డైరెక్షను యివ్వడానికి వీలులేదనేమాట మనవిచేశాను. వారు కూడా ఒప్పుకున్నారు. అసెంబ్లీలో అడ్వాన్స్ చేసిన ఆర్గుమెంట్సు అక్కడ క్వాసీజుడిషియల్ బాడీ ఉన్నది కాబట్టి అక్కడ పెట్టితే వారుకూడ మంచి చెడ్డలు చూచిచేస్తారు. సక్రమంగానే చేస్తారు. ఏ కారంచేతనైనా వారు అట్లా చేయకపోతే అపెలెట్ అథారిటీ, రివిజనరీ అథారిటీ కూడ వున్నారు. అంత రిజిడ్ గా, సివియర్ గా వున్నదంటే మోడిఫై చేయడానికికూడ వుంది. మూడు లెవెల్స్ వున్నాయి. కాబట్టి దానిని మార్చడానికి వీలుకాదని మనవిచేస్తున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అప్పర్ సీలేరు ప్రాజెక్టు వుంది. దానికి దాదాపు 120 మైళ్లు. బస్ ట్రాన్స్పోర్టు లేక వర్కర్సుకు—ఎవరికైనా కష్టంగా వుంది. బస్ తప్ప మరొకటిలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఇప్పుడు మీరు దానినిగురించి అడిగితే వారు ఎట్లా చెప్పజాలతారు ?

Sri Vavilala Gopalakrishnayya :— This is included in Visakhapatnam District, Sir.

Sri B. V. Gurumurthy :—This is about suspension and cancellation. He is speaking about permits....

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అదే నేను చెబుతున్నాను. కాన్సిలేషను చేసినందువల్ల పాసెంజర్సుకు ఆల్టర్నేటివ్స్ యిచ్చామన్నారు కాని యివ్వలేదు.

శ్రీ బి. వి గురుమూర్తి:—టెంపరరీ పర్మిట్స్ యివ్వడానికి అధికారం వుంది, అని మనవిచేశాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇవ్వలేదు. ఆల్టర్నేటివ్స్ యివ్వకపోతే యిబ్బంది అవుతోంది. విధిగా పదో ఒక లైను నడిపే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. వి. గురుమూర్తి:— నేనుకనుక్కుంటాను.

PAPERS LAID ON THE TABLE.

AMENDMENT TO RULE 39 (1) OF THE ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES RULES, 1964.

Sri T. Ramaswamy:—I beg to lay on the Table a copy of the Amendment to sub-rule (1) of Rule 39 of the Andhra Pradesh Co-operative Societies Rules, 1964 made in exercise of the powers conferred by sub-section (1) of Section 130 of the Andhra Pradesh Co-operative Societies Act, 1964 and published as a Notification NO. 7 of the Rules Supplement to Part II of the *Andhra Pradesh Gazette* dated 11-3-1965.

Notifications issued under Section 9 (1) of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

G.O. Ms. NO. 459, Home (Tr. II) Department, dated 24-2-1965.

G.O. Ms. NO. 460, Home (Tr. II) Department, dated 24-2-1965.

G.O. Ms. NO. 392, Home (Tr. II) Department, dated 16-2-1965.

G.O. Ms. NO. 558, Home (Tr. II) Department, dated 9-3-1965.

Sri B.V. Gurumoorthy:—I beg to lay on the Table under sub-section (2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Act 5 of 1963), a copy of each of the Notifications issued in the following G.Os. under sub-section (1) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963:

G.O. Ms. No. and date in which the notification was issued.	Date of the publication in the Andhra Pradesh Gazette.
1. G.O. Ms. NO. 459, Home (Tr.II) Department, dated 24-2-1965.	Published in Part I of the Andhra Pradesh Gazette, dated 18-3-1965.
2. G.O.Ms. NO. 460, Home (Tr.II) Department, dated 24-2-1965.	Published in Part I of the Andhra Pradesh Gazette, dated 18-3-1965.
3. G.O.Ms. NO. 392, Home (Tr.II) Department, dated 16-2-1965.	Published in Part I of the Andhra Pradesh Gazette, dated 4-3-1965.
4. G.O.Ms. NO. 558, Home (Tr.II) Department, dated 9-3-1965.	Published in Part I of the Andhra Pradesh Gazette, dated 25-3-1965.

Mr. Deputy Speaker :—Papers laid on the Table.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—టేబిల్ మీద పెట్టిన జి. ఒ. లో....
"...... the Government of Andhra Pradesh hereby grants exemption of the tax payable in respect of the three motor vehicles bearing Registration Nos. CC. 1082, CC. 1132 and CC. 1113 belong to the Consul-General for United States of America at Madras and allotted to theUnited States of America Information Centre, Hyderabad" అని ఉంది. అట్లా ఎందువల్ల ? మన కారులకు అమెరికాలో వారు టాక్స్ వసూలుచేయరా ? మనకు, వారికీ యీ విషయంలో రిసిప్రాసిటీ వుందా ? వారి కారులను ఇక్కడ ఎందుకు ఎగ్జంప్ట్ చేశారు ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—అధ్యక్షా. ఈ సాంప్రదాయం మదరాసు నుంచి వచ్చింది. 52-53 లోకూడ కాన్సల్-జనరల్ ఎగ్జంప్షను కోరితే ఉమ్మడి మదరాసు ప్రభుత్వంవారు యివ్వడంజరిగింది. ఇక్కడవుండే అమెరికన్ ఇన్‌ఫర్మేషను సెంబరుకూడ మదరాసులోని కాన్సల్ జనరల్ అధ్వర్యాన నడిచేదే. మదరాసువారు అక్కడవుండే వీరి వెహికల్స్‌కు ఎగ్జంప్షను యిచ్చారని, ఇక్కడి వారుకూడ యీ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. మదరాసు ప్రభుత్వంవారు అడాప్ట్ చేసిన అపాలజిని దృష్టిలో పెట్టుకొని ఆంధ్రరాష్ట్రంవారుకూడ యివ్వడం జరిగింది. క్వాంటం ఆఫ్ ఎగ్జంప్షనుకూడ చాలా లేదు. ఇతర ప్రభుత్వాలతో సుహృద్భావం నెరపాలనే ఉద్దేశంతో యిది యివ్వడం జరిగింది. ఎగ్జంప్షను చేసినది రు. 1,432 లు మాత్రమే. The quantum of tax is not large.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— క్వాంటం కాదు, ప్రిన్సిపుల్ విషయం అడుగుతున్నాను. అమెరికాలో మన కారులు — అంబాసడర్స్ మున్నగువారు ఉన్నారు—వారికార్లు వుంటాయి. మన కారుల అన్నింటిని వారు టాక్సునుంచి ఎగ్జంప్ట్ చేస్తుంటే మనం ఇక్కడకూడ ఎగ్జంప్ట్ చేయడంలో తప్పులేదు. వారు అక్కడ మన కారుల మీద టాక్సులు వసూలుచేసి, ఇక్కడ మనం ఎగ్జంప్షను యిస్తే అది సుహృద్భావం కాదు. రిసిప్రోసిటీ కాదు.

Sri B.V. Gurumurthy :—I have said in clear and categorical terms that this American Information Centre works under the Consul-General at Madras. The sister State of Madras had given exemption and these vehicles were allotted to this Information Centre by the Consul-General of Madras. It is on the analogy of the Madras practice that this exemption has been granted.

As regards the point whether the American Government has given exemption to the vehicles of the Indian Mission in that country, it is a moot point for me to tell him anything immediately. Yesterday some members in the Council asked me to find out whether any such organisation of India exists in America. The question of reciprocity is difficult to be kept in view of the fact that even though we have got our Embassy in America we do not have Indian Information Centre or agencies similar to those of America which are functioning on an extensive scale in India. The only point is whether in America our vehicles are being granted exemption. I have no information at the moment. If the Member wants—another member also wanted similar information—I shall get the information.

DISCUSSION

re: STATUTORY RATIONING

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ statutory rationing మూడు లక్షలుపైగా జనం ఉన్న పట్టణాలలో ప్రవేశ పెడతామని కొంత కాలమైన తరువాత ఒక లక్ష లోపల జనాభా ఉన్న పట్టణాలలో ప్రవేశ పెడతామని పంచాయితీ ఏరియాలలో informal rationing ప్రవేశ పెడతామని చెప్పారు. ఆ రకంగా ప్రవేశ పెట్టడమనేది చాలాసవ్యమైన విషయమని నేనుమాత్రం అనుకుంటున్నాను. దేశంలోని పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే రేషనింగ్ పెట్టడమనేది చాలా అవసరం. ప్రజానీకానికి కనీసం ఆహారపదార్థాలను అయినా అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం వున్నది. మనరాష్ట్రం మిగులురాష్ట్రమైనా ఇప్పటికే మన ఏరియాలలో విపరీతంగా ధరలు పెరుగుతున్నాయని మనకు తెలుసు. ఒక కిలో రు. 1.25 లు నుంచి రు. 1.37 లు వరకు శ్రీకాకుళం, విశాఖపట్నం ప్రాంతాలలో కొనుక్కునే పరిస్థితులున్నాయి. 68 నయాపైసలకు అమ్మవలసింది రెట్టింపుచేసి బ్లాక్ మార్కెటులో అమ్ముతున్నారు. ఆహారశాఖా మంత్రిగారికి ఇవి తెలియవు అని అనుకోను. వారి దృష్టికి వచ్చేవుంటాయి. బలరామిరెడ్డిగారు బలరామిరెడ్డి అని చెప్పకుండా కొనుక్కోడానికి ప్రయత్నంచేస్తే వారుకూడా ఈ అవస్థకు గురి అవుతారు. మీ సిబ్బందితో పోయేసరికి బలరామిరెడ్డిగారు వచ్చారని మంచి సరుకుయిస్తే ఇవ్వవలసిందేకాని లేకపోతే ఆ సరుకు ముట్టేటట్లులేదు. రాష్ట్రంలోని పరిస్థితి అది. దీనికి ప్రధానమైన కారణం ఇప్పటివరకు ఈ వ్యాపారంలో monopoly in trade ప్రభుత్వానికి లేకుండా వున్నది. Monopoly in trade లేనపుడు రేషనింగ్ సరిగా అమలుచేయగలుగుతారా అనే అనుమానం పూర్తిగా ఉన్నది. రేషనింగును మామూలుగా పెట్టి సక్రమంగా అమలుచేయడానికి ప్రయత్నం చేయకపోతే ప్రజలలో తీవ్రమైన అసంతృప్తికి దారితీస్తుంది. రేషనింగ్ ఎప్పుడు పెడుతున్నామో ప్రతివారికి promise చేసిన quantum సప్లై చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఉన్నది. దీనికి ముందే కొన్ని చర్యలు తీసుకోవాలి. పెద్ద పట్టణాలలో స్టోర్సులో మేలురకమైన ధాన్యాలు store చేసుకోడానికి ఏర్పాట్లు, అవసరమైన machinery ఇవన్నీ set up చేసుకోవాలి. Distributing machinery తిరిగి వ్యాపారం చేసేవారికి, monopolists కు యిస్తే తిరిగి పరిస్థితులు యథాతథంగానే ఉంటాయికాని ఏ రకమైన మార్పు ఉండదు. ఈ రోజు రేషనింగ్ పెడుతున్నామంటే ఎట్లా అమలుచేయాలనేది ఆలోచనలోనికి తీసుకోవాలి. రేషనింగ్‌ను అన్ని political parties తో కూడిన popular committees ను తప్పకుండా associate చేయవలసిన అవసరం ఉన్నది. Associate చేయడం అంటే నేను ఒక Food Committee ని చూచాను. కృష్ణా జిల్లాలో విజయవాడ డివిజన్ సబ్ కలెక్టరు ఆధిపత్యం క్రింద పెట్టారు. అది దండగమారి కమిటీతప్ప మరొకటికాదు. ఆయన అన్నీ తనకే తెలుసును అవే శ్రోతలలో ఒక లెక్చర్ కొడతాడు; ఓపికవుంటే వింటారు; తరువాత సమితి ప్రెసిడెంటు టీపార్టీయిస్తే తినిపోవడమే జరుగుతున్నది. అట్లా కాకుండా statutoy committees ఏర్పాటుచేసి కొన్ని అధికారాలు అమలుచేయడానికి ఇవ్వాలి.

పాప్యులర్‌గా ఉండడానికి అన్ని పార్టీలవారిని చేరిస్తే ఖచ్చితంగా అమలుచేయడానికి వీలుగా ఉంటుంది. ప్రజల సహకారం లేనిదే ఏదీ సాధించలేము అని మంత్రిగారు తెలుసుకోవలసిన అవసరం ఉంది. రేషనింగ్ అమలుచేసినపుడు కార్మిక సంఘాలు, మిగిలిన అన్ని సంఘాలు, పార్టీల సహకారం తీసుకొని, చెప్పే సూచనలు పూర్తిగా విని అమలుచేయడానికి పూనుకుంటే రేషనింగ్ జయప్రదం చేయగలుగుతాము. లేకపోతే గతంలో బ్రిటిషు ప్రభుత్వం వున్న రోజులలో రేషనింగ్ పెడితే, తరువాత వచ్చిన కాంగ్రెసు ప్రభుత్వం రేషనింగ్ పెడితే అప్రతిష్టపాలైన మాట వాస్తవం. పరిపాలన క్రమంగా లేకపోవడం వల్ల ప్రజలకు సరుకు దొరికే గ్యారంటీ లేకపోవడం, యిచ్చిన పదార్థాలుకూడా పుచ్చిపోయినవి కావడంవల్ల, అలాంటివి జరిగాయి. చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. అందువల్ల తగు జాగ్రత్త తప్పకుండా తీసుకోవాలని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. రేషనింగ్ ఉండితీరాలి. ఈ సందర్భంలో ప్రజలయొక్క స్వాతంత్రం పోతుందని నేను అనుకోవడంలేదు. ప్రజలు బ్రతకడానికి స్వాతంత్రం ఉందా, లేదా, అనే సమస్య మనముందు ఉన్నది. ఒక కిలో బియ్యం రు. 1-37లు పెట్టి కొనుక్కోవలసిన పరిస్థితి వస్తే అంత ధర పెట్టి కొనుక్కోవడమా, లేక ప్రభుత్వం కంట్రోలు చేసినరేటుకు ఇప్పించగలమా అనే సమస్య ప్రధానంగా మనముందున్నది. ప్రజలకు ఈ అవకాశం, కంట్రోలు రేటుకు బియ్యం కొనుక్కునే స్వతంత్రం ఉండి తీరాలి, దానికి తగిన చర్య తీసుకోవాలి. ఈ రేషనింగు జయప్రదం కావాలంటే ప్రభుత్వం చేతులలో stocks ఉండి తీరాలి, ఇప్పటివరకు అన్నింటికి wholesalersపైనే ఆధార పడ్డాము. ప్రభుత్వం procure చేసామని అంటోంది. ప్రభుత్వం ఏ రేటుకు కొన్నారో ఆ రకం కాకుండా మంచి ధాన్యం కాకుండా చెడ్డధాన్యం ఇచ్చిన ప్రాంతాలు చాలా ఉన్నాయి. నాకు వచ్చిన information ప్రకారం suddenగా వెళ్లి ప్రభుత్వ godowns తనిఖీ చేస్తే ఆ బియ్యంలో దాదాపు 20,25 పర్సెంట్ నూకలు, ఇతర foreign matter కలిసి ఉంటాయి అని ఖచ్చితంగా రుజువు అవుతుంది. కావాలంటే తెప్పించి చూడవచ్చును. మీరు ఈ విషయం అశ్రద్ధ చేయవద్దు. Procurementకు wholesale dealersమీద ఆధారపడి వారి ఆధ్వర్యాన వ్యాపారం జరిపిస్తే రేషనింగు అనేది సక్రమంగా అమలు జరుపలేము. wholesalers ను తప్పిస్తున్నామంటే వ్యాపారస్థుల ప్రాథమిక హక్కులు పోతున్నాయనేది కానేకాదు. ప్రజానీకంయొక్క ప్రాథమిక హక్కులు కాపాడాలి. వారికి హక్కులు కాపాడడం అంటే అత్యధిక లాభాలకోసం ప్రజలను పీల్చి పిప్పిచేసి విపరీతమైన ధరలు పెంచడం అటువంటి వ్యాపారస్థుల హక్కులను లాగివేయవలసిన అవసరం ఉన్నదని నేను అనుకొంటున్నాను, వ్యాపారస్థులంటే చిన్న వ్యాపారస్థులని కాదు నా ఉద్దేశం, ఎంతమందిని అరెస్టు చేశారని ప్రశ్న అడిగితే చెప్పారు. కృష్ణా జిల్లా జగ్గయ్యపేట ఏరియాలో నాకళ్లముందు వేల బస్తాలు పంపే wholesalers ను వదలిపెట్టి సేరు బియ్యం అమ్ముకున్న ఇద్దరు ముగ్గురు వర్తకులను Food Corporation కు చెందిన సర్కిల్ ఇనస్పెక్టరు వచ్చి అరెస్టుచేసారు, wholesalers ఇచ్చిన టీ పార్టీలు, డిన్నర్లు ఆరగించి వారిని అరెస్టు చేయడంలేదు. ఈ పద్ధతి పూర్తిగా మారిపోవాలి.

wholesalers ద్వారా మన దేశంలోని ప్రజానీకానికి ఆహార పదార్థాలు సప్లయి చేయగలుగుతామనే పరిస్థితిలేదు. ప్రభుత్వానికి విశ్వాసం ఉంది అనుకుంటే తన్నుతాను మోసం చేసుకోడంతప్ప మరొకటి కాదు. ముఖ్యమంత్రి గారి ఉపన్యాసం దృష్టిలో పెట్టుకుంటే స్పష్టంగా బోధపడుతుంది. నూటికి 25 వంతులు దొంగవ్యాపారంలో పోతోందని ఖచ్చితంగా కనిపిస్తోంది. సేల్సుటాక్సు లెక్కలు తీసుకొన్నా గతసంవత్సరాలలో రెండు సంవత్సరాలుగా ఆహార పదార్థాలు పైవచ్చిన సేల్సుటాక్సుకంటే ఈ సంవత్సరం సగానికి సగం ఎందువల్ల తగ్గిందో ఆలోచించండి- ఆహారపదార్థాలు ఎక్కువగా పండాయని అనుకుంటున్నప్పటికి. ఇతర రాష్ట్రాలకు పోతోందని తెలుస్తున్నదికదా. దొంగవ్యాపారం అనేది చాలా పెద్ద మొత్తాలలో జరుగుతోందనే విషయం స్పష్టంగా బోధపడుతోంది. దానిని అరికట్టాలి. Wholesale trade తీసివేస్తే monopoly of the food grains trade ప్రభుత్వం చేతులలో ఉండాలి. All India Food Corporation ఏర్పాటు చేశారు. మన రాష్ట్రంలో food corporation ఉన్నది. ఉద్యోగాలను మాత్రం విపరీతంగా పెంచాము. జీతాలు బాగానే ఇస్తున్నారు. ఆ మాదిరిగానే ఎన్. జి. వో.లకు ఇస్తే చాలా సంతోషం. ఈ trade ఎవరి చేతులలో ఉండాలనేది తేల్చకుండా wholesalers ద్వారా చేయిస్తే చాలా ఇబ్బందులుపాలు అవుతాము, శ్రీకాకుళం జిల్లాలో ఉన్న పరిస్థితి చూడండి. విశాఖపట్నం జిల్లాకలెక్టరు ఆ కలెక్టరుకు తంతి పంపితే ప్రత్యేకమైన దుకాణం దగ్గరకుపోయి తెచ్చుకోండి అంటే ఇవ్వ నిరాకరించారు. బలవంతాన పోయి తెచ్చుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఈ రకంగా wholesalers అధ్వాన్నంగా తయారవుతున్నారు. వారిద్వారానే తెద్దామనే పద్ధతిలో సాగిస్తాం అంటే సక్రమంగా లేవనింగు అమలు జరగదనే సత్యాన్ని మీదృష్టికి తెస్తున్నాను. అయితే purchase చేసేటప్పుడు వ్యాపారం అంతా ప్రభుత్వం దగ్గర పెట్టేటప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పారు Agency మాట ఏమిటి ఎంత staff కావలసి వస్తుందనే సమస్య లేవదీశారు. ఈ మధ్య బ్లాక్కు సమితులు ఏర్పాటు చేసేటప్పుడు ఎంత staff కావలసి ఉందో ఆలోచించారుకదా. ఎంత పొగడుతూ పైన ఉపన్యాసాలు చెప్పినా వారిహృదయంలో పూర్తిగా తెలుసును. ఎంతనిరుపయోగమైనదో ఎంత దండగమారి పనో ప్రతివారికి తెలుసును. అలాంటిదానికి staff పెంచాము. మంచో చెడో అది పాలసీ కనుక యిప్పుడు మాటేది లేదు. దానిని పెట్టినప్పుడు ప్రజలకు అత్యవసరమైన సమస్య దేశంలో ప్రజలముందున్నప్పుడు ప్రజలయొక్క భవిష్యత్తు పార్టీల భవిష్యత్తు ప్రభుత్వాల భవిష్యత్తు దీనిమీద ఆధారపడినప్పుడు వాని విషయంలో trade monopoly చేయాలనుకుంటే ప్రభుత్వం చేతిలో ఉండాలంటే ఎంత staff కావాలని ఈ రకమైన సమస్య లేవదీస్తున్నారు. నిజమే సమస్యలున్నాయి. బ్లాకులో ఆఫీసర్సు అనేకమంది ఉన్నారు. Executive officer, Agriculture, V. L. W. దానితోపాటు పంచాయతి సమితి Extesion officers ను వేయబోతున్నారు. Village officers ఉన్నారు. Co-operative Societies ఉన్నాయి. ఎన్నో official, non-official, quasi official agencies అనేకంఉన్నాయి. రివిన్యూ డిపార్టుమెంటు

ఉంది. వీటి అన్నిటిని ఎందువల్ల ఉపయోగించకూడదు. కనీసం మినిస్టర్సు వారితో తిరిగే కార్యక్రమం లేకపోతే నెలకి పది, పదిహేనురోజులు జిల్లా హెడ్ క్వార్టర్సు మీటింగులు attend అయ్యే కార్యక్రమం ఈ రెండూ తగ్గించి procurement మీద పెడితే monoploy of trade చేయడం ఏమీ చేయలేని సమస్యకాదు అనే టటువంటి అభిప్రాయం పూర్తిగా ఉంది. కష్టమైన విషయంకాదు. అయితే మనం purchase చేసేటప్పుడు పూర్వం ఒకటి జరుగుతూఉండేది. పెద్ద పెద్ద భూస్వాములు, వందల ఎకరాలున్న భూస్వాముల దగ్గరకు పోవడానికి తహసీల్దారుకి రివిన్యూ డిపార్టుమెంటుకి దమ్ములు ఉండవు. రెండు మూడు ఎకరాలున్న చిన్న రైతులను harass చేయడం జరుగుతున్నది. దీనికి స్వస్తి చెప్పాలి. Minimum acreage అయిదెకరాలో పదెకరాలో నిర్ణయించండి. రైతుకి యిబ్బంది లేకుండా ఎంత భూమి వదిలిపెడితే అతని కుటుంబ ఖర్చులకు వదలాలనేది నిర్ణ యించండి. మిగిలినది ప్రతివారిదగ్గర తీసుకోవాలనే నిర్ధారణ చేస్తే ఏమీ యిబ్బంది ఉండదు. ఆ విధముగా విడిచిపెట్టి కొనడానికి ఏమీ ఆటంకం ఉండదు. ధర నిర్ణయించేటప్పుడు తప్పకుండా రైతుకి గిట్టుబాటయ్యే రేటు నిర్ణయించవలసి ఉన్నది. ఇప్పుడు 28 రూపాయలు 30 రూపాయలు ఆ రకంగా యిస్తున్నారు. ఖర్చులు హెచ్చయినవి కాబట్టి దానిని ఆమేరకు కొద్దిగా హెచ్చించడానికి నాకు అభ్యంతరంలేదు. కాని కొనే వ్యవహారం ప్రయివేటు wholesalers చేతిలో ఉంటే దానిలో అనేకమైన నష్టాలున్నాయి. పెద్ద భూస్వాముల దగ్గర నిలవలుంటున్నాయి. తక్కువ ధరలో కొని నిలువచేసి ఎక్కువ లాభానికి అమ్ముతున్నారు. ఈ vicious circle ను break చేయాలి. అది break చేస్తేనే మన దేశంలో ప్రజా నీకానికి ఆహార పదార్థాలు సప్లయి చేయగలుగుతాం, అందువల్ల monopoly of the trade ప్రభుత్వం చేతిలో ఉండితీరాలి, అయితే దీనిలో అనుమానాలుండవచ్చు, జరిగే విధానంలో ప్రభుత్వంమీద విశ్వాసంతో వోట్లు యిచ్చినప్పటికి, ఆ విశ్వాసం పూర్తిగా సడలిపోతుంది. ఏ డిపార్టుమెంటు చూసినా ముఖ్యంగా R.T.C. nationlaise చేసినప్పుడు ఎంతో తీవ్రమయిన అసంతృప్తి తీసుకుని వచ్చేటట్లు సాగుతోంది. Corruption విపరీతంగా పెరిగిపోయింది. ఆరకంగాచేస్తే ప్రభుత్వం అవలంబించే వాటిమీద విశ్వాసం పూర్తిగా సడలిపోతుంది. అంత మాత్రాన విధానాన్ని వదిలిపెట్టకుండా, Food Corporation ద్వారా monopoly of the trade సంపాదించాలి. ఇప్పుడు మూడులక్షలు, లక్ష జనాభాగల పట్టణాలు అయి పోయిన తరువాత పంచాయతి areas ఉన్నాయి. పంచాయతి ఏరియాలలో fair price shops, cheap grain shops పెట్టవలసిన అవసరముందని మరచి పోకూడదు గ్రామాలలో ధాన్యం ఉందనుకుంటే అదికూడా పొరపాటు పడుతున్నాము. ఈ రోజున ధాన్యాన్ని ఎక్కువధరకు black market లో అమ్ము కోవచ్చునని యితర రాష్ట్రాలకు పంపించే అవకాశాలున్నాయని నమ్మి అనేకమంది తీసుకుని పోతున్నారు. వ్యవసాయ కూలీలకు ఒక్కరూపాయి అయిదుపైసలు పెట్టినప్పటికీ ఈ రోజున కిలోబియ్యం దొరకలేని పరిస్థితులున్నాయి. ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం చేయాలని ఎక్కడెక్కడైతే ఆహారపదార్థాల కరువుఉందో అక్కడికి rush చేయడానికి తప్పకుండాపూనుకోవాలి.

అందువల్ల రేషనింగు అమలు జరపాలి. దానికి పాప్యులర్ కమిటీలయొక్క కోఆపరేషన్ తీసుకోవలసిన అవసరముంది. ఏదో ఆఫీసర్సుకి మాత్రమే కాదు, wholesalers కి మాత్రమే cooperative Societies పెడుతున్నారు, ఇందాక ప్రశ్నోత్తరాల సమయంలో వచ్చింది, ఎలాంటి కోఆపరేటివ్ సొసైటీలున్నాయో, ఎలాంటి మార్కెటింగ్ సొసైటీలున్నాయో, ఎరువులు యిస్తే సున్నం పంపుతున్నారో, మట్టి పంపుతున్నారో అని రైతులు గగ్గోలు పెడుతున్నారు. Let us face the realities, ఈ రోజున realities చూస్తే వారు సృష్టించిన కోఆపరేటివ్ సొసైటీలు మార్కెటింగ్ సొసైటీలు ప్రజల అవసరాలను తీర్చడానికి బదులు స్వార్థపరుల చేతిలో ఉన్నాయి. స్వార్థంకోసం ఉపయోగిస్తున్నారు. Black market వల్ల రైతులు నాశనం అయిపోతున్నారు. అందువల్ల monopoly in trade ప్రభుత్వం సంపాదించి popular committees యొక్క cooperation కు చేస్తే తప్ప రైతులు harassment వల్ల బాధపడతారు. రైతుల కుటుంబ ఖర్చులకు మినహాయించి 5 ఎకరాలు 10 ఎకరాలు acreage నిర్ణయించి భూస్వాములదగ్గర ధాన్యం తీసుకుంటే ప్రజలలో ఏరకమైన అసంతృప్తి లేకుండా ఉంటుంది. రాష్ట్ర ప్రజలకు తిండిపెట్టి యితర రాష్ట్రాలకు export చేయడానికి వీలుంటుంది. ఇతర రాష్ట్రాలకు పంపించడం అంటే వారు వచ్చి కొనడానికి నాకు యిష్టంలేదు. All India Food Corporation వారు ప్రైవేటు వ్యాపారస్తుల దగ్గర కొనుక్కునే పద్ధతినికూడా అంగీకరించాల్సిన పనిలేదు. మన రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యం క్రింద ధాన్యం అంతా కొని మనం అవసరాలను తీర్చిన తరువాత యితర రాష్ట్రాలకు పంపవచ్చు. అంతేగాని మన పిలక అవతలవాడి చేతికిచ్చేసి, తరువాత తల ఆడిస్తే ప్రయోజనంలేదు, పిలక ఊడిపోతుంది. అందుచేత monopoly in trade ప్రభుత్వం తీసుకొని popular committees సహాయం తీసుకొని ప్రభుత్వం దగ్గర స్టాక్సు నిలవ చేసుకొని. Wholesale trade ను రద్దు చేయాలని మా పార్టీ తరపున సూచిస్తున్నాను.

శ్రీ ఎం. రాంగోపాలరెడ్డి :—అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి అనవసరమైన పనులు చేయడం అలవాటని పిస్తున్నది. రేషనింగు పూర్తిగా అనవసరం. మన స్టేటుకి సంబంధించినంతవరకు అనవసరం. ఇతర స్టేట్లకు కావలసివచ్చి పెట్టుకుంటే అవి తీసుకు వచ్చి మన స్టేటుకి కూడా అమలు పరుస్తామంటే ప్రభుత్వపరిపాలన ఎంత తెలివితేటలతో చేస్తున్నదనుకోవలసివస్తుంది. మనది surplus State అయిన తరువాత అయిదారు లక్షల టన్నులు యితర స్టేట్సుకి పంపించే మన స్టేటులో రేషనింగు పెట్టడం ఏమి సబబు అని అడుగుతున్నాను, మద్రాసులో ఎలక్ట్రిసిటీ ఎక్కువ ఉంటే మనకు పంపిస్తారా నైవేలిలో నుంచి కొంత ఎలక్ట్రిసిటీ రేషనింగు చేయదలచుకుంటే మన స్టేటులోనే చేయాలా! మనం హెచ్చు పండిస్తున్నాముకదా. ఎందుకని రేషనింగు చేయాలి 1953లో ఎప్పుడైతే కంట్రోల్సు రేషనింగు తీసివేసినప్పుడు ప్రజలు ఎంత ఉత్సాహపడ్డారు Finance Minister గారు కూర్చొన్నారు వారినడగండి. పోలీసు యాక్షన్ వల్ల ప్రజలు ఎంత సంతోషపడ్డారో కంట్రోల్సు రేషనింగు తీసివేస్తే అంత సంతోషపడ్డారు. రజాకార్ దినాలలో ఖాశింరజ్వీ వచ్చినప్పుడెంత కష్టపడ్డారో ఇవ్వాళ

రేషనింగు పెట్టబోతున్నామంటే ప్రజలు అంత కష్టపడబోతారు. అందుచేత ప్రభుత్వం కళ్లుతెరచి, ఈ స్టేటులో మాత్రము రేషనింగు పెట్టవద్దని అంటున్నాను. 12 ఔన్సులు ఇస్తామని నిర్ణయము చేసుకొన్నారు. 12 ఔన్సులు nutrition value ప్రకారం only 6 % of the diet అవుతుంది అని experts అంచనా అయినపుడు తక్కిన ఆహారము ఎక్కడ నుంచి తెచ్చుకోవాలి. ఎప్పుడైతే కంట్రోల్ అంటామో మంచి బియ్యం మంచి వస్తువులు అదృశ్యమై పోతాయి. 10, 15 సంవత్సరాల నుంచి మూలపడివున్న చెడ్డ వస్తువులన్నీ తీసుకునివచ్చి రేషనింగు షాపుల్లో supply చేస్తారు. ప్రభుత్వము 25 కోట్ల రూ॥లు distribution లో ఖర్చుపెట్టదలచుకొన్నారని అంటున్నారు. ఆ 25 కోట్లు నాగార్జునసాగర్ కిగాని, శ్రీశైలంకుగాని ఇస్తే చాల తొందరగా ధాన్యము పండించలేకపోతామా అని అడుగుతున్నాను 4 కోట్లు ఇచ్చిన దానికే మన ముఖ్యమంత్రిగారు ధన్యవాదాలు తెలిపారు. ఆ 25 కోట్లకు అమెరికా నుంచి పి.యల్. 480 క్రింద ధాన్యము దిగుమతి చేసుకొని కంట్రోల్ లేకుండా చేస్తే బాగుండదా అని అడుగుతున్నాను. 25 కోట్లు కేంద్రము ఇస్తుందని అన్నారు కేంద్రానికి పైకము ఆకాశము నుంచి ఊడిపడినదా. ఎక్సైజుడ్యూటీగా ఇచ్చినది, income tax రూపముగా ఇచ్చినది. ఈ విధముగా సెంట్రల్ గవర్నమెంటుకు ఇస్తున్నవి ఈ రాష్ట్రములో మంచి పనులకు వినియోగించక ఉద్యోగులకు ఇస్తామని ప్రభుత్వము declare చేస్తే సంతోషపడవలసినది లేదు. ఈ కంట్రోల్సు తప్పక అమలు చేస్తాము. రేషనింగు అమలుచేస్తాము అంటే ఒక సూచన ఇస్తున్నాను. ప్రతి మనిషికి 2½ రూ॥లు ఖర్చుపెట్టదలచుకొన్నారు ఇంకొక 2½రూపాయలు కార్డుహోల్డర్సు మేముప్రభుత్వానికి ఇవ్వదలచుకొన్నాము మాకు ఇంటివద్ద delivery చేస్తారా అని అడుగుతున్నాను. వెళ్లి 'క్యూ' లో నిలబడాలి. ఇదే అన్యాయమైన ప్రవర్తన, ఇదే అధికారుల జులుం. అవన్నీ రిపీట్ కాబోతున్నవి. ప్రభుత్వము జాగ్రత్తగా వుండాలి. వచ్చేవి ఎన్నికలు. మంచో, చెడ్డో ఆంధ్రప్రదేశ్ లో మంచి పరిస్థితి రాజకీయముగా గాని, సాంఘికముగా గాని, ఆర్థికముగా గాని కొంతమంచి పరిస్థితి వుంది ఇతర రాష్ట్రాలతో పోల్చి ఇక్కడున్న సంతృప్తి అంతా వృథా చేయదలచుకొన్నారా అని అడుగుతున్నాను. మన స్టేటును మద్రాసు స్థితిగా చేయదలచుకొన్నారా? కేరళ స్థితిగా చేయదలచుకొన్నారా? మంచి పనులు జరుగుతున్నవని కొంత గౌరవము కల్గినది ఆ గౌరవాన్ని ఊడగొట్టడానికి రేషనింగు అని ఏదయితే తల పెడుతున్నారో అది చాల అన్యాయము. ఏ పరిస్థితులలో కూడ ముఖ్యమంత్రిగారు ఈ రేషనింగు హైదరాబాదు, సికింద్రాబాదు, విజయవాడ పట్టణాలకు ఎప్పటికీ ఒప్పుకోమని ఖచ్చితముగా చెబితే వారు మన రాష్ట్రానికి సేవచేసిన వారవుతారు. లేకపోతే ఏదైతే సేవ చేశారని చెప్పుకొంటున్నామో దానికి స్వస్తి చెప్పవలసిన పరిస్థితి వస్తుందని చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఒకసారి తలచుకొంటే చాల దిగులు వేస్తుంది. ఏమంటే 18 సంవత్సరాలయినది స్వరాజ్యము వచ్చి. యుద్ధ పరిస్థితులు, ప్రమాదాలు లేని పరిస్థితులలో ఇవాళ రేషనింగ్ పెడదామా

లేదా అని ఆహార సమస్యపైన ఆలోచించడము ఇది ప్రభుత్వము యొక్క అసమర్థత. ఉత్పత్తిలో వచ్చిన పొరపాటును సరి చేయలేని దురదృష్ట స్థితి రేషనింగు పెట్టడమా లేదా అనే సిద్ధాంతము. సిద్ధాంతము మంచిదే. ఆచరణలో ఏమవుతుందనేది ప్రతిక్షణం భయము వేస్తోంది పరిస్థితులు విషమంగా వున్నప్పుడు రేషనింగు పెట్టాలనే వారిలో నేను ఒకణ్ణి. అయితే ఆ మాట అనగానే ఏమి జ్ఞాపకము వస్తుందంటే 1946 ప్రాంతములో వున్న విషాద సంఘటనలు ఒక్క మూట బయటకు తీసుకొని పోకుండా అమాయకులను జైల్సులో పెట్టి, పోలీసులు harass చేసి, కిరసనాయిలుకు పోయినా, దేనికి పోయినా, ధాన్యము దొరకని పరిస్థితులలో బ్రతుకుతామా లేదా అనే నిరాశా పరిస్థితి వచ్చినది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ అధికారులలో వచ్చిన మార్పు ఏమంటే అవినీతి, లంచగొండితనము జవాబుదారీ తనము లేకపోవడము. ఏమి జరిగితే నాకేమి. నా స్వార్థమే నాకు కావాలని మూర్తివంతమైన ప్రతిబింబమే అధికారములోకి వచ్చింది. ఎన్నడూ జరగని విషాద సంఘటన వ్యాపారస్థులు చేస్తున్నారో, లేక పండించే వారు చేస్తున్నారో తెలియదు కాని ధాన్యములో రాళ్లు కలపడము, మట్టి కలపడము, దానితో సంపాదించు కొనడము ఒక అసాంఘిక మనోతత్వము ఏర్పడ్డము మనకు విషాద ప్రాయము దీని నుంచి బయట పడ్డమెట్లా ? రేషనింగుకు ఎవరు వ్యతిరేకమంటే మొట్టమొదట వ్యాపారస్థులు, సామాన్య జనము అనుకూలురా అంటే కాదు. వారికి ధైర్యముగా సరుకు వస్తుందనే విశ్వాసము లేదు. ప్రభుత్వ యంత్రాంగ మంతా కరుడుకట్టిన, పనికిరాని పద్ధతిగా తయారయ్యేటప్పటికి, దానిని కంట్రోల్ చేయలేని స్థితి ప్రభుత్వానికి వచ్చింది. ఇప్పుడున్న మంత్రిగారు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము అన్నారు. వారి sincerity ని ఎవరూ doubt చేయక్కరలేదు. ఎందువల్ల చేయలేకపోయారు. చేస్తామని ఒప్పుకొంటూనే అమలులో చేయలేక పోతున్నారు. వారి చేతుల నుంచి grip దాటి పోయిందని అర్థమవుతున్నది. దేశంలో ఇటువంటి అసాంఘిక పరిస్థితులలో వ్యక్తులు తిండి కరువును తమకు ఉపయోగపరుచుకొనడానికి ప్రయత్నిస్తున్నారు. వేదాంతము చెప్పి లాభము లేదు. యదార్థ స్థితి చెప్పాలి. రేషనింగ్ పెట్టమందామా, వద్దా అని. అయినా ఒకటి వుంది. ప్రభుత్వము బాధ్యత తీసుకొని ఉన్న ధాన్యాలు ఒకచోట ఎక్కువ, ఒకచోట తక్కువ వచ్చేపరిస్థితి తీసుకొనివస్తే కష్టమవుతుంది. పెద్దపట్టణాలలో రేషనింగ్ పెట్టడానికి ఉద్దేశించామని అంటున్నారు. Food Corporation ని తీసుకొని వచ్చారు. అది ఇంతవరకు సివిల్ సప్లయిస్‌కన్న ఎక్కువ చేసినది కన్పించడములేదు. మన స్టేటులో చూస్తే దానిపైన ఆధార పడినది లేదు. ఇతర స్టేట్సులో చూసినా ఇంతకన్న ఎక్కువ చేసినదిలేదు. దానికి ప్రభుత్వము 250 కోట్లు డబ్బు ఇస్తున్నారు. అది ఊరికే పోయేది. తిరిగి వచ్చేది కాదు. ఒకదానికి ఇంకొకదానికి సంబంధములేదు. అయితే డెమాక్రటిక్ ప్రభుత్వము ప్రజల తరఫున నిలబడినది మాకు ఇష్టములేకపోవచ్చు. వారుకూడ ప్రజాప్రతినిధులుగా వచ్చారు కాబట్టి కాదనడానికి వీలులేదు. మాతో ఇక్కడ పోట్లాడినా గ్రామాలలోకి పోయేటప్పటికి వారి జనము "మా సంగతి ఏమిటి"

అని అడిగేవారున్నారు. వారికి తప్పకుండా తగిలితీరుతుంది. మేము ఇక్కడ కేకలు వేస్తున్నాము. గ్రామాలలోకి పోయినపుడు వారి జనము వారిని అడుగుతున్నారు ఇదేనా పరిస్థితి అని. కొందరు thick skinned అయిపోయి ఇదే పరిస్థితి అంటున్నారు. కొందరు serious గా ఆలోచించి మనము ఏమి చేశామని ఆలోచించి, జనముముందు ఏమీ చేయలేకుండా వున్నామంటున్నారు. ధాన్యము ఎవరి దగ్గర నుంచి తీసుకోవాలి, ఎవరి దగ్గర నుంచి తీసుకోకూడదు అన్నప్పుడు చిన్నచిన్న రైతులు 2, 3 ఎకరాలున్నవారి నుంచి తీసుకోకుండా వుండాలి. పైవారినుంచి తీసుకోవాలి. వ్యాపారస్థులను తగ్గించి ప్రభుత్వ మధికారము తీసుకోవాలి. ప్రభుత్వాధికారము మీద విశ్వాసము వుందా అని అడుగుతారు. ప్రభుత్వాధికారముమీద విశ్వాశము లేకపోయినా వారికన్న వీరు నయము కదా. వీరిమీద కంట్రోల్ చేయడానికి అధికారము వుంది. వ్యాపారస్థులను ఎవరు కంట్రోల్ చేస్తారు ? ప్రభుత్వములో వున్నవారు కొందరు తీసుకొనివేస్తే కొంత ఉపయోగించగలుగుతారు. ప్రభుత్వముకూడ వారిచేత కాదని అంటారా కాళ్లుజారచాచి దండం పెట్టవలసినదే. కనుక ప్రభుత్వ ఇన్‌స్టిట్యూషన్‌మీద విశ్వాసమువుంది. ఇప్పుడు informal rationing హైదరాబాదు—సికింద్రాబాదులో వుంది, బియ్యము దొరకవు. మంత్రిగారిని అడిగితే go-downs లో వున్నవంటారు. godownsకి వీరు supplyచేసినమాట, పట్టణములో గింజలు లేనిమాట నిజము. హైదరాబాదు-సికింద్రాబాదుల్లో statutory rationing పెడతామని అంటున్నారు. ఇదే పరిస్థితి గ్రామాలలో వస్తుందా అనుకొంటే యిప్పటికి పూర్తిగా లెక్కలులేవు. కనీసము రేషనింగు పెట్టబోయేముందు 500 కుటుంబాలకుగాని, 500 మనుష్యులను గాని ఒకషాపు ఏర్పాటు చేయాలి. తాడేపల్లిగూడెం, తెనాలి, గుడివాడ తాలూకాలు ధాన్యాగారాలు. కాని అక్కడి పరిస్థితి ఎట్లావుంది అంటే మట్టిమసావం కలసిన బియ్యం బజారులో కొనుక్కోవలసిన పరిస్థితివుంది. ప్రభుత్వ విధానములో మార్పురావాలి. ప్రజల విధానములో అయినా మార్పురావాలి. ఎక్కడనుంచి మార్పు వస్తుందంటే ప్రభుత్వము దగ్గరనుంచి రావాలి. రేషనింగ్ వీలయినంతవరకు అమలు పరచడము అవసరము తప్పదు. బస్సులు జాతీయము చేయుమని చెప్పాముకాబట్టి ఇవ్వాళ బస్సుపాసెంజర్సు మమ్ములను అడుగుతారు జాతీయము ఇదికాదని మనకు తెలుసు. దానిలో వున్న అధికారులు దీనిని ఎట్లా అయినా abuse చేస్తే జాతీయము పోతుంది. వ్యక్తిగతమైన వ్యాపారుల సహకారము పొందవచ్చునవారున్నారు. అట్లాగే బియ్యము వ్యాపారము నడిపే ఆఫీసర్సుకూడ ఈ ప్రభుత్వ వ్యాపారం పోయి వ్యక్తిగత వ్యాపారమైతే లాభం వస్తుంది. వారితో వ్యవహారము చేద్దామనేవారున్నారు. అందువల్ల వారే గవర్నమెంటుకు శత్రువులు. ప్రజలకు శత్రువులకన్నా గవర్నమెంటు అమలు జరిపినట్లయితే మంచిది. దానికి శత్రువులు అంచనొందులు తప్ప మరొకరుకాదు. కనుక దీనిని order లో పెట్టటానికి రేషనింగ్‌కు ఒక్కొక్క చోట ఎంతెంత ధాన్యం కావాలో చూడాలి. బ్రహ్మానంద రెడ్డిగారు మనకు సప్లయిలో యిబ్బంది వచ్చిందన్నారు. రేషనింగ్ బేసిక్‌గా ఎగ్రికల్చరల్

ఇంప్లిమెంటేషన్‌లో డిఫెక్ట్స్ చూడాలి. నాన్ అఫిషియల్ ఆర్గనైజేషన్స్, కమిటీలు వుండాలి. తప్పులుచేస్తే కోపరేటివ్స్‌ను దిద్దినట్లు దిద్దండి. కోపరేటివ్స్‌కు యివ్వాలి, తప్పదు. కాని ప్రిన్సిపల్ అంతభాగాలేదు. కాంగ్రెసు ప్రభుత్వం అన్యాయంగా వుందంటే బ్రిటిష్ ప్రభుత్వాన్ని మళ్లీరమన్మికోరటం కాదు. తప్పులు జరిగినప్పుడు మార్పులు చేయాలితప్ప వెనక్కుపోయి వ్యక్తి వ్యాపారులకు యివ్వటానికి సంసిద్ధం కాకూడదు. కన్స్యూమర్ గూడ్స్‌ను జాగ్రత్తగా కంట్రోలుచేసి అందించేటట్లుగా ప్రభుత్వం హోల్డ్ తీసికొంటే ప్రభుత్వం బ్రతుకు తుంది. లేకపోతే ప్రజల రివోల్ట్ ఎదుర్కొంటుంది. వారికి సమర్థంగా ధాన్యం సప్లయిచేయాలి. 18 సంవత్సరాల స్వాతంత్రం తరువాత ఆహార కొరత రావటం అంటే దానికి ప్రభుత్వ అసమర్థత తప్ప మరొకటి కారణం కాదని మనవిచేస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :—అధ్యక్షా, ఆహారకొరత అని, రెషనింగ్ అని అనేక ఆలోచనలు చేస్తున్నారు. ఒక్క విషయం ప్రభుత్వంకాని పెద్దలుకాని కాదనరని నా విశ్వాసం. దేశంలోవున్నది ధరలకరువా, ఆహారం కరువా అని ఆలోచించాలి. నిజంగా ఆహార కరువు వుంటే డబ్బుకాని, బంగారం కుప్ప పోసినా ఆహార ధాన్యాలు దొరకటానికి వీలులేదు. ఈనాడు దేశంలో డబ్బు వున్నవారికి కావలసినంత ఆహారం ఇండ్లలోకాని, కొట్లలోకాని మూలుగుతున్న విషయం లోకానికితెలుసు. బజార్లలో శేరుబియ్యం కావాలంటే దొరకవు, హోటల్లో గంట నోటీసు యిస్తే 200 మందికి పంచభక్ష పరమాన్నాలతో I class rate యిస్తే I class భోజనం, III class rate యిస్తే III class భోజనం దొరుకుతున్నది. దుకాణంలో శేరు గోదుమపిండి కావాలంటే దొరకదు. హోటల్లో 2 వీశల పూరీలు కావాలంటే యిస్తారు. దేశంలో కావలసిన ఆహారపదార్థాలు లేవనేది తప్పుడు లెక్కలమీద ఆధారపడి తయారైన భూతం తప్ప వాస్తవం కాదని మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వ లెక్కలలో cultivable land లక్షల ఎకరాలు చూపిస్తున్నారు. మనం ఎక్కడ తిరిగినా స్మశానాలుకూడా వదిలిపెట్టకుండా భూమిని దున్నుకొంటున్న విషయం లోకానికి తెలుసు. దేశంలో సాగుబడి అవుతున్నది. చినుకు పడగానే రైతు అందు బాటులో వున్న భూమిలో తనది అయినా కాకపోయినా పంటపండిస్తున్నాడు. ఈనాడు ప్రభుత్వం దగ్గర వున్న లెక్కలు తప్పుడులెక్కలని మనం గమనించవలసి వున్నది. 1952లో ప్రప్రథమంగా ఆనాడువున్న దుర్భరమైన అసహ్యాకరమైన ఆహార కంట్రోల్‌ను రాజగోపాలాచారిగారు మద్రాసులో రద్దు చేసినతరువాత కిద్వాయ్ గారు ఆలిండియాలో కంట్రోల్‌ను రద్దుచేస్తూ పార్లమెంటులో చేసిన ఉపన్యాసం గుర్తుకు తెచ్చుకోవలసిన అవసరం వుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నాను. మనదగ్గర వున్న లెక్కలన్నీ తప్పుడు లెక్కలని పార్లమెంటులో ఆహారశాఖామంత్రి కిద్వాయ్‌గారు చెప్పి కంట్రోల్‌ను రద్దు చేసినతరువాత దేశంలో విరివిగా చౌకగా సరఫరా అయ్యాయో లేదో జ్ఞాపకం చేసుకోవాలి. ఇప్పటి పరిస్థితితో చూస్తే ఆనాడు ఆహార ఉత్పత్తి ఎంత

తక్కువ! అనేక ప్రణాళికలు నడిపి, అనేక కార్యక్రమాలు నడిపి ఎంతో area cultivation విస్తరింపచేసుకొని ఈనాడు ఆహార పదార్థాల కొరత ఏర్పడిందంటే— రామగోపాలరెడ్డిగారు చెప్పినట్లుగా 52 లో పట్టిన గతే పట్టించుకోవాలంటే అది వేరే సంగతి. ధరలయొక్క కరువు పరిస్థితి ఎప్పుడు ప్రారంభమవుతున్నదని ఆలోచించాలి కంట్రోలువిధానంతలపెట్టినవెంటనేహోర్డింగ్ ప్రారంభమవుతున్నది. అది బ్లాక్ మార్కెట్టుకు, లంచగొండితనానికి వస్తున్నవి. పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు, తదితర మిత్రులు ఒకప్రక్క ఆహార పదార్థాల సరఫరాలోకాని, ఎరువుల సరఫరాలోకాని ప్రభుత్వంద్వారా జరుగుతున్నవాటిలో అన్యాయం అన్యాయం అని చెబుతూ మరోప్రక్క ప్రభుత్వ అజమాయిషీక్రింద వుండాలని చెబుతున్నారు. దానినిబట్టి అంతర్గతంగా విప్లవం రావాలి, అరాచకం రావాలి, న్యాయం, ధర్మం అనే పేరుతో ప్రజలను తీవ్రమైన నిర్బంధ పరిస్థితిలో పెట్టి అరాచకం లేవదీయాలి. దేశంలో విపరీతమైన కరువు కాటకాలు వస్తేకాని అరాచకం రాదు, అరాచకం వస్తేకాని విప్లవం సాధ్యం కాదు అనే థియరీపై ఆధారపడి చెబుతున్నారో లేదో ఎవరి ఆత్మకు వారే ఆలోచించుకోవాలి. 1952 లో దేశంలో రేషనింగువల్ల, కంట్రోలువల్ల ఎన్ని బాధలు ఎంత అవస్థ పడ్డామో ఈరోజు తలచుకొంటే శరీరం జలదరిస్తుంది. అటువంటి పరిస్థితి ఈరోజు ఎందుకు తీసుకు వస్తున్నారో అర్థం కావటంలేదు. దేశానికి కావలసినంత తిండి వుంది. ఈనాడు పంచదార కంట్రోలుగురించి ఆలోచించండి. పంచదార ఎందుకు అవసరమైంది? మన ప్లానింగ్ విధానంవల్ల అప్పులు చెల్లించలేక మన దేశంలో వున్న ముడి పదార్థాలను ఇతరులకు తక్కువధరకు అమ్మి కంట్రోలు పెట్టి తద్వారా లేనిపోని బ్లాక్ మార్కెట్ను సృష్టిస్తున్నారు. ప్రభుత్వోద్యోగులు, ప్రజాప్రతినిధులు అంతా పెద్దమనుష్యులనుకోవడం పొరబాటు. ప్రభుత్వోద్యోగులలో నీతి కల్గినవారు లేరనుకోవటంకూడ పొరబాటే. ఈ కంట్రోల్ విధానం పెట్టి ఎక్స్పెరిమెంట్గా పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారిని సివిల్ సప్లయి కమీషనర్గా 6 నెలలు వుంచితే వారి నీతి నిజాయితీలు బైటపడక తప్పదు. ఈ కంట్రోల్వల్ల మనం దొంగతనాన్ని సృష్టిస్తున్నాము. కంట్రోలు అనగానే రేషన్కార్డుకు దరఖాస్తు పెట్టాలన్నారు. మా కుటుంబంలో 10 మంది పెద్దవారు 6 చిన్నవారు వున్నారని తప్పుడు లెక్కలతో దరఖాస్తు పెట్టుకొని రేషన్ సంపాదించుకోటానికి ప్రయత్నం చేయనివారు ఎవరైనా వున్నారంటే వారిని శ్రీరామచంద్రుడు తరువాత శ్రీరామచంద్రుడిగా వారి ఇంటిదగ్గర సేవచేయటానికి నాకు అభ్యంతరం లేదు. రేషనింగ్ అనటంతోనే ఎక్కువ రేషనింగ్ తెచ్చుకొని నిల్వ చేసుకోవాలని కక్కుర్తి పడలేదు అంటే రేషనింగ్ వల్ల దొంగతత్వాన్ని ప్రోత్సహిస్తున్నామన్నమాట. 1952 లో రాజగోపాలాచారిగారు మద్రాసు రాష్ట్రంలో కంట్రోలు రద్దు చేసిన తరువాత ఆహారపదార్థాలు చౌకగా, విరివిగా దొరికాయా లేదా ఆలోచించుకోవాలి. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ గవర్నమెంటు దగ్గర వున్న తప్పుడు లెక్కలమీద ఆధారపడి—మనదేశంలో వున్న యావన్మందికి ధామాషాగా పంచితే బుర్రకు 14 ఔన్సులు ధాన్యాలు దేశంలో నిల్వవున్నాయని చెప్పారు. మరి రేషనింగ్ ఎందుకో అర్థంకావటంలేదు. స్వేచ్ఛా

వ్యాపారం వున్నచోట్ల 10 వేలు పెట్టుబడివున్నవాడు, 10 లక్షల పెట్టుబడి వున్నవాడు కూడ అందుబాటులో వుంచుతాడు. హోర్డింగ్ అనేది ఏనాడూ స్వేచ్ఛావ్యాపారంలో జరగదు; జరగటానికి వీలులేదు. తెచ్చిన సరుకు వెంటనే విడుదలచేస్తే నే అతనికి లాభం వుంటుంది. రు. 1-00 కి 0-1-0 వున్నా చేస్తాడు, అర్ధణావున్నా చేస్తాడు. మళ్ళీ సరుకు కొనుక్కొంటాడు. అప్పుడు వస్తువులు ప్రియం కావటానికి వీలులేదు. బ్రహ్మదేవుడు కాని, ఏ మహానీయుడుకాని, సత్యహరిశ్చంద్రుడు వచ్చినా కంట్రోలు పెడితే తప్పనిసరిగా హోర్డింగ్ జరుగుతుంది. బ్లాక్ మార్కెట్ జరుగుతుంది, లంచగొండితనం జరుగుతుంది. అది అనుభవించాము. అవన్నీ మర్చిపోయి మరల తెచ్చుకొంటున్నామంటే దేశంలో అరిష్టం దాపురించటమేనని మనవిచేస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న:— అధ్యక్షా! ఇదివరకు సభ్యులు చేసిన ప్రసంగములను చూస్తే కొంతమంది rationing కు అనుకూలంగా కొంతమంది వ్యతిరేకంగా వున్నట్లు కన్పిస్తుంది. Rationing పెట్టడమువల్ల, control పెట్టడంవల్ల కష్టము అవుతోందని అనుకుంటాము. కాని rationing లేక వ్యాపారస్తులను నమ్మి వ్యవహరిస్తే కనీసము కొనుక్కోడానికి వీలులేకుండా ధరలు ఏ విధంగా పెరిగిపోయాయో మొన్న చూశాము. రెండువైపుల కష్టముగానే వుంది. ఈ పరిస్థితులలో ప్రజలు ఏమనుకుంటున్నారంటే కంట్రోలు పెట్టిన ఒకటే, తీసివేసిన ఒకటే అని. ఇప్పుడు వుండే వ్యవస్థలో యీ ప్రభుత్వము తీసుకునే అసమర్థత చర్యలవల్ల ప్రజలకు ఏవిధమైన నమ్మకము లేకుండా పోతోంది. కాబట్టి నేను కోరేదేమంటే control చేయవలసిన అవసరమెంతైన వుంది. Rationing పెట్టవలసిన అవసరం ఎంతైన వుంది. అయితే rationing, control పెట్టే ముందు procurement చేసేదానిలో ఎవరిని విడిచిపెట్టాలి, ఎవరినుండి ఎంత వసూలుచేయాలి అనేది కఠినంగా అమలుజరుపాలి. Rationing అమలు జరిపేముందు కావలసినంత stock వుంచుకోవాలి. తరువాత ration ఇవ్వలేకపోయామని కాకుండా guarantee పద్ధతిలో stocks procure చేసుకుని rationing అమలుపరచడానికి ప్రయత్నము చేయాలి. పోతే యీ rationing అమలు పరచడానికి విపరీతమైన staff ను పెంచకుండా సాధ్యమైనంత వరకు economic చేసుకోవాలి. కంట్రోలు చేస్తే—పెండ్లికూతురు పెండ్లికొడుకు పోతుంటే ఒడివాళ్ల బియ్యము పట్టుకునే అలవాటు వుంది—అదేదో discretion—దానిని అమలుపరచకుండా వుంటే చాలా కష్టము వస్తుంది. ఇప్పుడుండే పరిస్థితులలో వ్యాపారస్తులను నమ్మకోడానికి లేదనేది ఖచ్చితమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎంత control పెట్టిన rates పెరిగిపోతున్నాయి. Consumer goods అన్నిటికి మనము rates fix చేసి control చేసి procure చేయవలసిన అవసరము ఎంతైన వుంది. పట్టణాలకేకాకుండా గ్రామీణ ప్రాంతాలలో కూడా fair price shops పెట్టవలసిన అవసరము ఎంతైనావుంది. పట్టణాలలో ఏమైన చేయకపోతే ప్రభుత్వముపైన వచ్చిపడతారని గ్రామాలలో వుండేవారు నోరులేని మనుష్యులు. ఏమిచేయలేని మనుష్యులు వారికి సప్లయిచేసినా చేయకపోయినా పశువులమాదిరి

పడివుంటారనే భావముతో వారిని ignore చేస్తారు. అటువంటి విధానము అమలుపరచకుండా cities లో rationing అమలుపరచినప్పటికి village లో కనీసం fair price shops పెట్టి వారికి supply చేయాలి. ఎందుకు చెబుతున్నానంటే గడచిన సంవత్సరము అనంతపురము జిల్లాలో జూలై నెలనుండి మిల్లెట్సు village లో లేకుండా పోయాయి. గవర్నమెంటు సప్లయి చేయాలని కలెక్టరు గారు పంపించారు. అదేవిధంగా జిల్లాపరిషత్తుల అధ్యక్షులు తీర్మానము పంపించారు. దానిని care చేయలేదు. Divisional Food Committee పంపించిన దానిపైన action లేదు. ఇప్పుడు అనంతపురంజిల్లా గ్రామీణప్రాంతాలలో బియ్యము సప్లయి లేదు. ప్రభుత్వము అనుమతించలేదని కలెక్టరుగారు చెబుతున్నారు. మిల్లెట్సు యివ్వమంటే అవి లేవని చెబుతున్నారు. అటువంటి పరిస్థితులుంటే villages ఏమవుతవని అడుగుతున్నాను. కాబట్టి ప్రత్యేకంగా కరువు ప్రాంతాలువున్న జిల్లాలలోని గ్రామాలలో fair price shops వెంటనే పెట్టి ధాన్యము సప్లయిచేయకపోతే చాలా అరాచకము, దౌర్జన్యము, దోపిడీలకు, ఆత్మహత్యలకు గురి అవుతారని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :—అధ్యక్షా, ఈ దినము చర్చకు చాలా విశేషత వుంది. నిన్నటి పత్రికలలో ప్రభుత్వము తరఫునుండి చెబుతున్నటువంటి విషయాలలో ఒక విషయాన్ని ప్రభుత్వము ఒప్పుకోవడమనేది తటస్థించింది. అదేమిటంటే ఆహారధాన్యాల పంపిణీ చాలా అవకతవకగా జరుగుతుందని యీ పంపిణీ విధానములో వుండే లోపాలవల్ల యీనాడు రాష్ట్రములో బ్రహ్మాండమైన ధరలు పెరుగుదలవల్ల ప్రజలకు అందుబాటులో లేకుండాపోయిన పరిస్థితి ఏర్పడిందనే జ్ఞానోదయము ప్రభుత్వానికి కలుగడము మనమంతా ఎంతో సంతోషించవలసిన విషయము. లచ్చన్నగారు ఏదోమాట చెప్పారు. ఈ control వచ్చినట్లయితే 1952 లో వుండిన పరిస్థితులు మళ్లీ మనము అనుభవించవలసిన దుర్గతి పడుతుందేమోనన్న భావాన్ని వారు ప్రకటించారు. 52 తదనంతరము కంట్రోలు తీసివేసిన తరువాత—63, 64 వరకు ఏమిలేదుకదా—మరి 64, 65 సంవత్సరాలలో ధరలు ఈ విధంగా పెంచి ప్రజలకు ఆహారధాన్యాలు అందుబాటులో లేని పరిస్థితులు, ఒకవైపు వ్యాపారస్థులు ప్రభుత్వ యంత్రాంగము వారందరు ఏకమై ప్రజలకు తిండి అందుబాటులో లేనటువంటి దుస్థితి ఎందుకు కల్గింది? దానిగురించి rationing వద్దు అనేవారు తగిన సమాధానము యివ్వ గలిగితే ఏదో ఒక కారణ యతంగా వుంటుంది. లేకపోతే దానికి ఒక శాస్త్రీయమైన ఆధారము వుంటుంది. ఈనాడు దేశములో ఒక factor ను అందరు ఒప్పుకొన్నారు.-ఈ దేశానికి ఆహార ధాన్యాలు విదేశాలనుండి ప్రతి సంవత్సరము కొన్ని కోట్ల మేరకు తెప్పించుకుంటున్నాము—దేశవ్యాపితంగా చూచినట్లయితే యీ దేశములో నిజంగా ప్రజలకు కావలసినంత ఆహారధాన్యాల ఉత్పత్తి ఉండటములేదు—తగినంత ఆహారము లేనప్పుడు మీరుధరలు కంట్రోలు చేసి పంపకము అనేది సక్రమంగా జరుగకపోతే hoarding కు దారితీసి వ్యాపారస్థులు ధరలు పెంచటానికి అవకాశాలు ఏర్పడుతాయి—distribution పద్ధతిలో వుండే లోపమే యీనాడు దేశములో తిండిగింజలసమస్యకు ధరలు పెరగడానికి ప్రధానకారణమని

ప్రభుత్వ దృష్టికి రావడము సమంజసమైన దృష్టి-ఈనాడు rationing అమలుజరపాలంటే, తిండిగింజలను ప్రభుత్వ Agency ద్వారా స్వాధీనపరచుకొని ప్రభుత్వయంత్రాంగము ద్వారా వాటిని పంపకానికి వినియోగించుకోవాలి. ప్రతివారికి అందుబాటులో వుండే పద్ధతిలో rationing అమలు జరపకపోతే, ఎవరికి పొడవు చేతులుంటే వారికి కన్యాదానం అయిపోతుంది. ఎవరికి దొరికితే వారే తీసుకపోతాడు- ప్రతిదినము అందుబాటులో వున్నవాడే డబ్బు పెట్టి కొనుక్కోగలుగుతాడు, వాడికి మాత్రమే తిండిగింజలు దొరుకుతాయి- నెల పొడుగునా పనిచేసి నెలాఖరున జీతము తెచ్చుకునేవారికి లేకపోతే ఏదినము కాదినము కూలీ చేసుకునేవారికి తిండిగింజలు లభ్యముఅయ్యే పరిస్థితి లేద నేది అందరికి తెలిసిన విషయమే-రాష్ట్రములో ప్రభుత్వ agency ద్వారా ఆహార ధాన్యాలను సేకరిస్తున్నాము-పంపకము ఒకనిర్ణత పద్ధతిలో లేకపోతేప్రజలందరికి తిండిగింజలు అందవు-ఒక లక్ష జనాభాకు మించిన ప్రతిచోటకూడా informal rationing పెట్టి ప్రజలందరికి తిండిగింజలు అందజేయవలసిన అవసరమెంతైన వుందని మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య:-అధ్యక్షా, గౌరవనీయులు లచ్చన్నగారు rationing కు వ్యతిరేకంగా మాట్లాడారు, ప్రస్తుతము rationing లేమకదా పుష్కలంగా సరైనరేటుకు తిండిగింజలు చిక్కాలి. కాని పుష్కలంగా తిండిగింజలున్నప్పటికి సరైన rates కు లభ్యంకావడము లేదు- పోతే రాయలసీమ జిల్లాలు చూచి నప్పుడు మనము పేపర్లలో చూస్తున్నాము- అనంతపురం జిల్లాలో ఆకులు అలములు తింటున్నారని వార్తాలువస్తున్నాయి-ప్రతిపక్షాలవారు చెప్పడము కాకుండా కాంగ్రెస్‌తో వారితో సహా అక్కడ అంతా సమావేశమై తీర్మానములుచేసి ప్రభుత్వానికి పంపిన విషయము తెలియనిదికాదు- నిన్న వెంకన్నగారు నేను గౌరవనీయులైన మంత్రిగారిని కలుసుకున్నాము వారు మూడు రోజులలో గింజలు పంపుతాము, ఏమి పర్వాలేదన్నారు. కాని వారికి ఆ ఆశాభావం ఎలా వస్తుందో మాకు అర్థము కావడంలేదు. గ్రామాలలో బియ్యం సరఫరా కావడం లేదు. Coarse grains అయినా మిల్లెట్సు అయినా చిక్కడములేదు. వాళ్లకు తప్పనిసరిగా Fair price shops open చేసి Coarse rice ముఖ్యంగా సప్లై చేయాలి. మనకు బియ్యం యిస్తున్నప్పుడుకూడా ఏ గింజలు వుండాలో, అక్కడ లేదో ననేది ఒక సమస్య. కష్టించి పనిచేసేవాళ్లకు రాగులు, జొన్నలు కావాలి. అవి దొరకక చాలా అవస్థ పడుతున్నారు. Fair price shops ద్వారా యీ గింజలు సప్లై చేయలేకపోతే, యీ విషయం చాలా గడ్డుగా యిప్పటికే తయారయింది. ఈ situation చాలా explosive గా వుందనే వార్తలు వస్తున్నాయి. కర్నూలు జిల్లాలో మెట్ట తాలూకాలలో తీసుకుంటే మార్కాపురం గ్రామములో brokens పంపించండి మేము కొంటాం, ఏమీ ఫరవాలేదంటున్నారు. నల్లురెడుగురుపోయి ఒక రూపాయి రాగులు యివ్వమని అడిగితే, వాళ్లకు ఆ రాగులుకూడా చిక్కని పరిస్థితి యేర్పడితే నేను వెళ్లి సిఫార్సుచేసి యిప్పించాల్సిన పరిస్థితి యేర్పడింది. మనది మిగులు రాష్ట్రమనే ఆత్మ సంతృప్తి పడక యీ పరిస్థితిని దృష్టిలో పెట్టుకోమని నేను కోరుతున్నాను. Industrial institutes వున్న

చోట కార్మికులు పనిచేసే ప్రతి కార్మిక undrertakings లో చూచినట్లయితే అక్కడకూడా సంక్షోభం బయలుదేరే సూచనలు కన్పిస్తున్నవి. అదీకాక rationing అని చెపుతున్నారు. It presupposes procurement. ప్రభుత్వానికి తగినంతగా గిడ్డంగులలో ఆహారధాన్యాలు buffer stocks వుంటేతప్ప యీ రేషనింగ్ అమలు జరగదు. Procurement కు అనువుగా buffer stocks లేకపోతే రేషనింగ్ అమలు జరుగదు. అందువల్ల Procurement చేయాలి. నేను మనవిచేసేదేమంటే K. C. Canal area లో రైతాంగం దగ్గర ధాన్యం వుంది. ఆ ధాన్యాన్ని wholesale dealer కాని, ప్రభుత్వంగాని, కార్పొరేషన్‌గాని కొనడంలేదు. వాళ్లకు ఖర్చులు ఉన్నాయి, transplantation season యిది. సరైన ధర యిచ్చినట్లయితే తప్పకుండా యిస్తామంటున్నారు రైతులు. Wholesale delaer యెక్కువగా కొన్నట్లయితే మార్కెట్టులో ధరలు తగ్గుతాయనే భయంతో 30, 40 బస్తాలు కొని mill చేయించి అమ్ముతూ ధరలను తగ్గకుండా చేస్తున్నాడు. ఇది అంతా చూస్తూంటే ధరలు తప్పకుండా పెరిగే సూచనలున్నాయి. అందువల్ల ప్రభుత్వం surplus stocks కార్పొరేషన్‌ద్వారా కొని బయటకుతీసి store చేస్తేతప్ప యిది అమలు జరగడానికి వీలుండదు. ఇప్పుడు హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో రేషనింగ్ అమలు జరుపబోతున్నారు. ప్రతి card holder యింటివద్దనే అందజేయుటకు రేషనింగ్‌లో ఒక సదుపాయం వుండాలి. ప్రతిరోజు మనం చూస్తున్నాం, క్యూలలో నిలబడి కిరసనాయిలుకు, ఆహార పదార్థలకు ఎంత కష్టపడుతున్నదీను. కాబట్టి card holder కు mobile units పెట్టి కిరసనాయిలు, ఆహారపదార్థలను ప్రభుత్వం సప్లై చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی (پتھر گھٹی) — اسپیکر صاحب - میں خاص طور پر شہر حیدر آباد کی حدتک کہونگا کہ آج یہاں کے عوام کو غلہ - کیروسین اور دوسری چیزین حاصل کرنے میں انتہائی دقت پیش آرہی ہے - اس کی وجہ سے یہاں کے عوام پریشان ہوچکے ہیں - اس لئے میں یہ کہونگا کہ اسٹیٹیوٹری راشننگ نافذ کردی جائے تا کہ عوام کو غلہ حاصل کرنے میں سہولت ہوسکے - اور وہ ہفتہ میں کسی دن بھی دوکان سے غلہ حاصل کرسکین - آج یہاں یہ ہورہا ہے کہ ایک مقرہ دن ہی مقررہ آدمیوں کو اناج دیا جاتا ہے - اگر وہ مقررہ دن پر نہ جائیں تو پورے ہفتہ کا اناج نہیں ملتا - اس کی وجہ سے عوام کو آج انتہائی تکلیف ہورہی ہے - خاص طور پر شہر حیدر آباد میں جہاں ۲۰ ہزار رکشاران رہتے ہین اونھیں بہت تکلیف ھہ ہی ہے - اونھیں ایک مقررہ دن پر اناج حاصل کرنا دشوار ہورہا ہے - اس کے علاوہ ان اناج کی دوکانات پر جس قسم کی دھاندلیان ہورہی ہیں وہ عوام کے سامنے کھلم کھلا آچکی ہیں - ایک ایک چیز کو حاصل کرنے کے لئے دو دو تین تین گھنٹے لگ جاتے ہیں جس کی وجہ سے لوگوں کو اپنے کاروبار انجام دینا مشکل ہوجاتا ہے - سرکاری ملازمین کو بھی اس سے بیحد تکلیف ہورہی ہے - وہ دفاتر کو مقررہ وقت پر نہیں جا سکتے - خانگی ملازمین کو بھی اس عمل سے انتہائی دشواری ہورہی

ھے۔ اسی طرح شکر حاصل کرنے کے لئے بھی عوام کو پریشانی کا سامنا کرنا پڑرہا ھے۔ اناج کی دوکان پر شکر حاصل کرنے کے لئے جاتے ھیں تو کہا جاتا ھے کل آئیے ۔ دوسرے دن جاتے ھیں تو معلوم ھوتا ھیکہ شکر ختم ھو گئی۔ اس طرح عوام کو پریشان کیا جارھا ھے ۔ بعض لوگ ایسے ھیں جنھیں آج تک کارڈ اجراء نہیں کئے گئے ۔ جب ان سے کہا جائے تو کہاجاتا ھے کہ کلکٹر آفس جائیے ۔ وھاں پر لوگ جاتے ھیں تو ان سے کہا جاتا ھے کہ پرانے شہر میں ایک اور آفس کھولا گیا ھے وھاں جائیے ۔ س کی وجہ عوام کو کافی مشکلات پیش آرھی ھیں ۔ اس لئے میں کہونگا کہ شہر میں مکمل راشننگ نافذ کردی جائے تو عوام کو سہولت ھو گی ۔ اور وہ کسی دن بھی جا کر اناج حاصل کرسکینگے ۔ کیروسین کے لئے بھی مشکلات پیش آرھی ھیں ۔ لوگوں کو تین تین گھنٹے کھڑا رھنا پڑھتا ھے ۔ اس کے بعد بھی تیل نہیں ملتا ۔ ان سے کہا جاتا ھے کہ تیل ختم ھوگیا ۔ اس کی وجہ سے لوگوں کا وقت خراب ھورھا ھے اور وہ وقت پر کاروبار انجام دینے کے قابل نہیں رھتے ۔ اس لئے باقاعدہ طورپر اگر راشننگ نافذ کردی جائے تو اس سے عوام کو سہولت ھو گی اور سہولت سے وہ لوگ یہ چیزیں حاصل کرسکینگے ۔ کیروسین کی دوکانات پر آج حال یہ ھے کہ ایک ایک دوکان پر دو دو تین تین ہزار آدمیوں کا مجمع رھتا ھے ۔ چھوٹے چھوٹے بچے گھنٹوں کھڑے رھتے ھیں ۔ آج کل کیروسین کی اھمیت اس لئے اور بھی بڑھ جاتی ھے کہ ھمارے پاس الکٹرسٹی دو دو گھنٹے بند رھتی ھے اس لئے جن گھروں میں برقی ھے وھاں بھی آج کل اس کی ضرورت ھورھی ھے ۔ اس کے علاوہ ایک اور بات میں عرض کرونگا کہ فیرپرائس شاپس میں جو دندھالیاں ھورھی ھیں اونکا تدارک کیا جائے ۔ عام طور پر اناج کی دوکانات کانگریس کے ممبروں کو دی گئی ھیں ۔ جسکی وجہ سے سوائے نفع حاصل کرنے کے اور کوئی بات نہیں رھی ھے ۔ میرے حلقہ پتھر گٹی میں ایک حجام کو اناج کی دوکان دیگئی ھے ۔ جس شخص کا پیشہ ھمیشہ حجامت رھا ھے اس کو یہ دوکان دیگئی ھے جسکا نتیجہ یہ ھے کہ وہ دوسرے طریقہ پر عوام کی حجامت کررھا ھے ۔ اس حجام کی دوکان لاڑ بازار میں موجود ھے ۔ معلوم نہیں کیوں اس کو یہ دوکان دیگئی ۔ ممکن ھے کہ منڈل کانگریس کمیٹی نے سفارش کی ھو یا اس نے پیسہ کھلا دیا ھو ۔ عوام کو اس طرح مشکلات میں مبتلا کردینا جمہوری اقدام نہیں ھے اس لئے ازسرنو ان تمام چیزوں کا جائیزہ لیا جائے اورعوام کو جو دقتیں پیش آرھی ھیں انہیں دور کیا جائے ۔ ان خرابیوں کی ایک وجہ یہ بھی ھے کہ جو عہدہ دار اچھی طرح کام کرتے ھیں اون کے کام میں مداخلت کی جاتی ھے ۔ چنانچہ یہاں پر ایک اچھے کلکٹر کو سفرر کیا گیا تھا وہ اچھی طرح کام کررھے تھے لیکن افسوس کی بات ھے کہ اونکو کام کرنے کا موقع نہیں دیا گیا اور وہ بیزار ھو کر رخصت پر چلے گئے ۔ اور ان کی بجائے ایسے کلکٹر کو لایا گیا جن کے متعلق شکایات ھیں اگر ایسی دھندلیاں چلتی رھیں تو میں نہیں سمجھتا کہ اس کا نتیجہ ک ھوگا ۔ آج اناج کا بلیک مارکٹ کیا جا رھا ھے ۔ پولس کو باقاعدہ طور پر اطلاع

دیدیجاتی ہے کہ فلاں نمبر کی لاری آنے والی ہے اوسکو چھوڑ دیا جائے۔ اگر اس طرح ہوتا رہا تو کب عوام کو مشکلات سے نجات ملیگی۔ اب عوام کے صبر کا پیمانہ لبریز ہوچکا ہے۔ اس لئے اگر اب بھی حکومت اصلاح کرلے تو مناسب ہے۔ آخر میں میں یہ کہونگا کہ مکمل راشننگ نافذ کردیجائے تو بہتر ہوگا —

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—Congress benches నుంచి కూడా మాట్లాడితే గాని మాకు సంతృప్తిగా వుండదు.

శ్రీ కె. రాజమల్లు (చిన్నూర్) :—అధ్యక్షా, ఈ విధానం ఏదైనా పరవా లేదు. Rationing విధానము అయినా కానివ్వండి మరి ఏ విధానమైనా కానివ్వండి వాన్ని సరిగా అమలు చేయడానికి ప్రభుత్వంలో ఒక విధమైన పట్టుదల వుంటే అదిజయప్రదం అవడానికి వీలువుంటుంది. కాని యిప్పుడు Department లో పట్టుదల లేక లేనిపోని అవకతవకలు ఎన్నో వస్తున్నాయి. తరువాత యిప్పుడు కుటుంబంలో 4 గురు మెంబర్లు వుంటే ఆ నలుగురు ఆ దినం పనిమానుకొని బియ్యానికి, పంచదారకు, కిరసనాయిలుకు క్యూలో నిలబడాలి. దీన్ని ఎందుకు గవర్నమెంటు సరియైన పద్ధతిలో పరిష్కారం చేయడం లేదని బాధకలుగుతోంది. నేను ఏదైనా చెప్పవచ్చు. పుస్తకాలలో figures వెతికి యింత పంటపండింది యిన్ని ఎకరాలు సాగులోకి వచ్చినాయి అనిన్ని అదేవిధంగా ప్రతిపక్షం వారి నుండికూడా figures రావచ్చు. ఆ statistics యిచ్చినంత మాత్రాన మనం ప్రజలను సంతృప్తి పరచలేం. వాళ్ళ బాధలను తీర్చలేం. ఈ statistics వస్తాయి మనకు satisfaction చేయడానికి పనికిగాని problems ను solve చేయడానికి పనికిరావు. అయితే ఎందుకు గవర్నమెంటు loose గా వుండవలసి వస్తోంది. ఎందుకు సరియైన పద్ధతిలో ప్రవర్తించడంలేదు. ఉదాహరణకు చెప్తున్నాను. యిప్పుడు Foodgrains Dealers' License Order ఒకటివుంది. ఎవరు అయితే దొంగతనంగా లారీలలో ధాన్యం తీసుకొని పోతున్నారో అటువంటి వాళ్ళను వేలకేసులలో పట్టుకోవడం జరిగింది. అంతే కాకుండా ఈ Essential Commodities Act క్రింద ఎంతోమంది ధాన్యం declare చేయకుంటె పట్టుకుంటె కూడా వాళ్ళమీద కేసులు కోర్టులలో పెట్టడం జరిగింది. మళ్ళీ ఆ Collectors పోయి ఆ కేసులు withdraw చేసుకోవడం జరిగింది. ఈ కేసులు withdraw చేసిన తరువాత ఎవరికి punishment యివ్వకుండావుంటె ఎవరికైనా భయం వుంటుందా! అందుచేత యిప్పుడు ఈ rationing పెట్టినట్లయితే అది complete గా failure అవుతుంది. మీకు ఏమి లాభంలేదు. ఉదాహరణకు పోయినసారి cards issue చేసినారు. ఎంతమందికి cards issue చేస్తే అంతమందికి దొరకాలికదా. అదేవిధంగా cards యిచ్చి నప్పుడు ఒక దినం ఆలస్యంగా పోతే ration అయిపోయింది అంటున్నారు. అతనికి allot చేసిన కోటా ఎక్కడికి పోయింది. బ్లాకు మార్కెట్టులో అమ్ము కొన్నారా, Department నుంచిగాని మరి ఎక్కడనుంచి గాని దాన్ని check చేయడం జరగడంలేదు. ఇంకో విషయం ఏమిటి అంటే—ఈ కేసుల jurisdiction అంతకుముందు కోర్టులకు వుండేవి. ఇప్పుడు R.D.O. కు యిస్తున్నారు. ఇది R. D. O. యిచ్చేటట్లయితే యిది political గా మారిపోతుంది. న్యాయం

చేయడానికి బదులు అన్యాయం చేయడానికి ఎక్కువ అవకాశం కలుగుతుంది. అందువల్ల R. D. O. కు మాత్రం అధికారాలు యివ్వవద్దని మాత్రం మనవి చేస్తున్నాను. Nominated District Co-operative Marketing Societies వున్నాయి. అవి గవర్నమెంటు నుంచి డబ్బు తీసుకొంటాయి. ధాన్యం కొన్నారా లేదా అనే లెక్కలులేవు. అక్కడ అంతా గందరగోళంగావుంది. ఈ విధంగా మనం agency పెట్టుకొని food problem ను solve చేస్తామంటే అది సాధ్యంకాని పని. అందుకని ప్రభుత్వం యిప్పటికైనా ఏ rationing పద్ధతినైనా సక్రమంగా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. దానికి ఏమి చేయాలంటే చాలా కచ్చితంగా, stiff గా వుండాలి officers కూడా సరియైన instructions యివ్వాలి; Minister గారు కూడా దాన్ని మాటిమాటికి check చేస్తూ వుండాలి. ఇవన్నీ చేసినప్పుడు food problem ను మనం కొంతవరకైనా solve చేసిన వాళ్ళం అవుతాము అందుచేత Minister గారు గోదాములలో ధాన్యంవుంది; బొంబాయి నుంచి కిరసనాయిలు తెస్తున్నాం, రైలుపట్టాలు తెగిపోయినాయి అని కుంటి సమాధానాలుచెబితే బాగుండదు. మన ప్రభుత్వానికి మంచిపేరు రావాలంటే కఠిన చర్యలు తీసికొన ఎవరు అయినాసరే favouritism లేకుండా ఖచ్చితంగా punishment యివ్వవలసిందే ఈ problem ను solve చేయడానికి చాలా కచ్చితంగా వుండి, officers కు సరియైన instructions యిచ్చి ఈ problem ను వీలైనంత వరకు solve చేయగలరని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. యస్. నారాయణ (సికింద్రాబాద్) :—అధ్యక్షా ! పట్టణాలలో rationing పెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది, యిప్పుడు జంటనగరాల పరిస్థితిని మనవిచేస్తాను, యిచ్చట ప్రజలు చాలా అసంతృప్తిగావున్నారు. చాలా బాధలకు గురిఅవుతున్నారు, యిది ప్రభుత్వానికి తెలియనిదికాదని నేను భావిస్తున్నాను, మరి అన్నపూర్ణ అనేటటువంటి మన రాష్ట్రంలో కష్టాలతోకూడిన యిటువంటి యిబ్బంది కల్గడం చాలా శోచనీయం, ఆశ్చర్యకరమైన విషయం, దీనవల్ల మనం ఏదైనా నిర్ణయంచేస్తే ఎంత పట్టుదలతో, ఎంత గట్టిగా అమలు పరుస్తామో, రుజువు అవుతోందని చెప్పక తప్పడంలేదు, అని మనవి చేస్తున్నాను, rationing పెడితే యింకా ప్రజలను లేనిపోని బాధలకు గురిచేయడం అవుతుందిగాని వారికి ఏమి సౌకర్యం చేసేటటువంటి వాళ్ళంకాము, మనం పట్టణాలలో cards యిచ్చాము, ఆ cards మనం సరిగ్గా యివ్వగలిగామా, income group సరిగ్గా tabulate చేయగలిగామా ! చేయలేదని మనవిచేస్తున్నాను, రోజు వందలాది ప్రజలు మాకు cards transfer చేయండి మాకు sugar దొరకడంలేదు. సన్న బియ్యం దొరుకడంలేదు అని చెప్పి తిరుగుతున్నారు. మంత్రిగారు ఏమి అన్నారు cards 2, 3 లక్షలువుంటాయి అనుకొన్నాం, దానికి 2, 3 యింతలు బోగస్ car లు పెరిపోయినాయి వాటిని చేసేది ఏమిఅని వారి యిబ్బందులు చెప్పుతున్నారు, కాబట్టి ఈ రోజున administrative set up తో మనం rationing అమలు పరుస్తాము, ప్రజలకు యిబ్బందిలేకుండా చేస్తాము అనే నమ్మకం నాకు మాత్రం లేదని మనవిచేస్తున్నాను, rationing పెట్టకూడదు, అసలు వీలైతే మన

రాష్ట్రంలో district to district movement restrictions కూడా తీసివేస్తే బాగుంటుందనిచెప్పి కోరుతున్నాను, వారు అనవచ్చు, రాయలసీమలో వర్షాలు లేవు scarcity రావచ్చు, ఆ రోజుల్లో మనం ఏమిచేయాలి. Merchants కు వదలిపెడతామా అంటారు, కాని మనకు కావలసిన stoekes మీరు తీసికోండి. పంటలు రావడంతోనే కొన్ని stocks తీసికొని ఎక్కడ scarcity వుంటుందో ఆ area లో stock చేస్తే తక్కినది మార్కెట్టుకు వస్తుంది. ఈ రోజున సన్న బియ్యం మంచివి ఏ Shop లోను దొరకడం లేదు. సన్న బియ్యం అని చెప్పి సన్న బియ్యం ధరకు fair price shop లో దొడ్డు బియ్యం యిస్తున్నారు అధ్యక్షా! ఈ రోజున sugar దొరకడం లేదు, మంత్రిగారికికూడా మనవి చేసినాం, వారంలో ప్రత్యేకంగా ఒకరోజుపోతే యిస్తారు లేకపోతే లేదు. ఆ రోజు డబ్బులేక తీసికోకపోతే మరి ఆ రోజు rationing ఏమి కావాలని మనవి చేస్తున్నాను. రెండవ విషయం ఒక family కి ఒక నెలకు ఒక K. G. sugar allot చేశారు అధ్యక్షా! అది న్యాయమా! అని అంటున్నారు, ఈ రోజు బీద వాడైనా, ధనికుడైనా ప్రతివాడు Sugar వాడుకొంటున్నాడు, పిల్లలకు ముఖ్యంగా ఎక్కువ అవసరం వుంటుంది. తరువాత ½ K. G. ఎక్కువ చేసినట్లున్నారు. Blue cards వున్నవారికి మనిషికి ఒక K. G. allot చేశారు. Yellow cards వున్నవారికి family కి నెలకు 1 K. G. యివ్వడం అనేది చాలా అసమంజసం, ప్రజలు చాలా బాధపడుతున్నారు, వారు ఏమి చేయాలో ఎక్కడ మొరపెట్టుకోవాలో అర్థం కాకుండా వుంది, పోతే యిప్పుడు black market లో ప్రజలు మంచి బియ్యం కొనుక్కుంటున్నారు. మన shops దగ్గరకు వచ్చేవాళ్లు చాలా తక్కువ మంది వున్నారు, పోతే దానికి తోడు కిరసనాయిలు వచ్చింది. కిరసనాయిలుకోసం మనం ఎంత ఖర్చులు భరిస్తున్నామో ఆలోచించండి. అసలు prices మనం control చేయలేకుండా వున్నాము. Pulses, Oils కు విపరీతమైన ధరలు పెరుగుతున్నాయి, కనీసం దొరికే వస్తువులన్నా దొరక్కుండా పోతు న్నాయి. పెద్ద వ్యాపారస్తులు చాలా డబ్బు సంపాదించుకొంటున్నారు, అధికారులలో డబ్బు తినేవారు తింటూనే వున్నారు. చిన్న వ్యాపారస్తుల పరిస్థితి ఏమి బాగుండలేదు, ప్రజలు చాలా బాధపడుతున్నారు. ఈ రోజు ఉదయమునే N. G. O. ల Co-operative Society కి వెళ్ళివచ్చినాను, యీవాళ 5 వ తేదీ; 5 రోజులనుంచి ఆ shop మూసివేసి వున్నది. జూలైలో ఎన్ని రోజులు మూసివేశారో తెలియదు. ఆ shop లో బియ్యంగాని, Sugar గాని, Wheat గాని ఏమిలేవు, పైగా యింతవరకు తెరువలేదు, అయ్యా మా దగ్గర ఏమి లేవు, రెండు, మూడు రోజులు అయిన తరువాత యిస్తామంటున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఆ shop నెంబరు చెప్పండి.

శ్రీ కె. యస్. నారాయణ :—"Government Employees Consumer Co-operative Stores, Secunderabad" లో ఒకటే వుందండి, అది గాంధీ ఆసుపత్రివద్ద వున్నది. గవర్నమెంటు ఉద్యోగస్తులకు పెట్టిన stores, వాళ్ళందరు ఎక్కడికి పోవాలి? యీ వేళ 5 వ తేదీ, 5 రోజులు అయింది తలుపువేసి, ఈ పరిస్థితులలో rationing పెడతామని చెప్పితే బాగుండదు. ప్రభుత్వానికి,

కాంగ్రెసు పార్టీకి చాలా చెడ్డపేరు వస్తోంది. City లో పట్టణాలలో మనం చాలా unpopularity సంపాదించు కొంటున్నాం. ఈ విషయాన్ని నేను మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను.

ఈ పద్ధతిలో వుంటే మనం యింకా రేషనింగ్ పెడతాము అని అంటే బాగుండదు. ప్రభుత్వానికి, కాంగ్రెసు పార్టీకి చాలా చెడ్డపేరు వస్తుంది. సిటీలలో, పట్టణాలలో మనం చాలా చెడ్డ పేరు సంపాదించు కొంటున్నాం. అని చెప్పేసి మంత్రి గారి దృష్టికి నేను తీసుకువస్తున్నాను. చాలా గట్టి చర్యలు తీసుకోవాలి. ఆఫీసర్సే కానివ్వండి మరెవ్వరైనా కానివ్వండి. చెయ్యగలుగుతారూ మనం చెయ్యాలి. లేకపోతే ప్రజలను వారిని వదలిపెడితే వారు ఏదో ఫ్రీ మార్కెట్టులో కాస్త ఎవరి అవసరాలు వారు తీర్చుకుంటారు-అని నేను మనవి చేస్తున్నాను. కిరసనాయిలు గురించి కూడా ఏమి పొజిషను వుంది ? అది మన ప్రభుత్వానికి సంబంధించినది కాదనుకోండి అయినా మనం ప్రభుత్వం ఏమి చేస్తోంది ఈ యిబ్బందులను దూరంచేయడానికి అని మంత్రి గారు సమాధానం చెప్పేటప్పుడు ఈ విషయాన్ని వారు చెప్పాలని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:— అధ్యక్షా, కొంత మంది కాంగ్రెసు సభ్యులు రేషనింగు వద్దు అంటున్నారు. సరే స్వతంత్రపార్టీ వారి సంగతి వేరే చెప్పనక్కరలేదనుకోండి. పెద్ద వ్యాపారస్తులకు ఏవిధంగా లాభాలు వస్తాయా అని ఆలోచిస్తూ వుంటారు వారు. కాని యిక్కడ విషయం ఏమిటంటే అసలు ప్రభుత్వం యిప్పుడు రేషనింగు పెట్టాలని అభిప్రాయం ఎందుకు వచ్చింది ? రేషనింగు పెట్టాల్సిన పరిస్థితి-దేశంలో ఆహార కొరత ఏర్పడడం, ధరలు కంట్రోలు చేయలేక పోవడం, యిట్లాగే సరుకు మనకు అందుబాటులో లేక పోవడం యిది నానాటికి మనం కంట్రోలు చేయలేని స్థితికి రావడంవల్ల రేషనింగు పెట్టాలా, రిస్ట్రిక్షన్సు పెట్టాలా, జోన్సు పెట్టాలా ప్రొక్యూర్ మెంటు చేయాలా, Food Corporaction ఏర్పాటు చేయడం అనే problems అసలు ఈ నాడు మన ప్రభుత్వం ఎందుకు ఎదుర్కొన్నది అన్నప్పుడు వాస్తవంగా ఈ సరకులు అన్ని కూడా ధరలు పెరిగిపోవడం, ధాన్యం అందుబాటులో లేకపోవడంవల్లనే జరిగింది. ఈ రకమైన పరిస్థితి ఏర్పడింది కాబట్టే అసలు రేషనింగు పెట్టాలా ఏమి పెట్టాలి అనే సమస్య వచ్చింది. అయితే ఆనాడు రేషనింగు తీసేసినప్పుడు ధరలు తగ్గిపోయినవనీ, కిద్వాయిగారు ఉపన్యాసంలో చెప్పారని, రాజగోపాలా చారి గారు తీసేశారు అని లచ్చన్న గారు శెలవిచ్చారు. మరి వారు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పాల్సి వుంటుంది. ఈ పరిస్థితికి దారి తీసిన సంఘటనలు ఏమిటి ? రేషనింగు తీసేశారు. మరలా రేషనింగు పెట్టాలని ప్రభుత్వానికి ఆలోచన ఎందుకు వచ్చింది. ఫ్రీ ట్రేడు వుంది. అలాగే రేషనింగులేదు. రిస్ట్రిక్షన్సులేవు. ఆనాటి కంటే ఈ నాడు రెట్టింపు ధరలు పెరిగినవి. ధాన్యం ధరలు అయితేనేమి, ఇతర ధరలు అయితేనేమి రేషనింగు తీసేసిన తరువాత మళ్ళీ రేషనింగు పెట్టాలనుకునే నాటికి రెట్టింపు పెరిగినవి. ఈ రెట్టింపు కూడా ఏ దశలో పెరిగినవి ? రేషనింగు లేని దశలో పెరిగినవి. లచ్చన్న గారు చెప్పిన పరిస్థితులు, ఏమైతే వారు కావాలన్నారో ఆ పరిస్థితులు ఉన్నప్పుడే రెట్టింపు పెరిగినవి. మరి

దీన్ని అదుపులో పెట్టి, అందరికీ తిండిపెట్టే బాధ్యత ప్రభుత్వానిది అయినప్పుడు మరి దీనికి సొల్యూషను ఏమిటి? అనేక సొల్యూషన్సు మన ప్రభుత్వం ఆలోచించింది. మూవ్మెంట్సు రిస్ట్రిక్టు చేశారు; అలాగే జోనల్ సిస్టమ్ ప్రవేశ పెట్టేరు. డిస్ట్రిక్టు డిస్ట్రిక్టుకుకూడా పోకూడదని చెప్పారు. ఇవన్నీ చేసినప్పటికికూడా సిట్యుయేషను కంట్రోలులోకి రాలేదు. రానప్పుడు-ఇందులోవున్న డిఫెక్ట్సు ఏమిటి, ఈ డిఫెక్ట్సును ఎలా సాల్వ్ చెయ్యాలి అన్నప్పుడు ఒకేఒక మార్గం ఇందులో కనబడుతోంది ప్రభుత్వం ప్రొక్యూర్ చేయాలని కొందరుచెబుతున్నారు. ప్రభుత్వం యిప్పుడు ప్రొక్యూర్ చేస్తున్నది. అయినా ఎందుకు కంట్రోలు చేయ లేక పోతోంది? ప్రొక్యూర్మెంటు అనేది ఎవరిమీద ఆధారపడివుంది అంటే మిల్లర్సు మీద ఆధారపడి వుంటుంది జిల్లాలలో. మిల్లర్సుమీద ఎప్పుడైతే ఆధారపడివుందో మిల్లర్సు ధాన్యాన్ని ప్రొక్యూర్మెంటు చేసే రెస్పాన్సిబిలిటీ మిల్లర్సుకు మనం అప్పచెప్పాం. మిల్లర్సు ఏమిచేస్తున్నారు? ప్రొక్యూర్మెంటు చేసి మనకు కావలసిన కోటా మిల్లర్సు యిస్తున్నారు. మిగిలింది తమ యిష్టం వచ్చిన రేటుకు అమ్ముకోడానికి, దొంగమార్కెటుకు వేసుకోడానికి దొంగతనంగా ప్రొక్యూర్మెంటు చేయడం కోసం తమకున్న అన్ని విధాలైన సోర్సెస్ వినియోగించుకొని ధాన్యం ధరలు పెంచుతున్నారు. డైరెక్టుగా మిల్లర్లు ఎప్పుడైతే రైతు దగ్గర కొనే పరిస్థితి వచ్చిందో-దానితో ప్రమాదం ఏర్పడింది. అందుచేత-ప్రొక్యూర్మెంటు వున్నప్పుడు, రిస్ట్రిక్షన్సు వున్నప్పుడు, ధరలు కంట్రోలు చేసినప్పుడు-ఎందుకు సిట్యుయేషను చేయిజారి పోయిందయ్యా అంటే రైతులను మిల్లర్ల యొక్క దయా దాక్షిణ్యాలమీద వదలి పెట్టేయడం జరిగింది. అట్లా కాకుండా ప్రభుత్వమే డైరెక్టుగా రైతుల దగ్గరనుండి ధాన్యాన్ని కొనాలి. అసలు రైతులు ఎవరయ్యా అంటే చిన్న రైతులే, ధాన్యం పండి చేతికి రాగానే అమ్మేవాళ్లు నూటికి 70 మంది చిన్న రైతాంగము అమ్మేస్తారు. 10 ఎకరాలలోపు చిన్న రైతులు అది అమ్ముకుంటే గాని మిగతా ఖర్చులు వాళ్లు పెట్టుకోలేరు. అప్పులు తీర్చుకోలేరు, మరల వ్యవసాయం చేయలేరు. అంచేత చిన్న రైతాంగం అంతా కూడా పంటపండ గానే మార్కెటుకు ధాన్యాన్ని తీసుకువస్తారు. దాన్ని ఎవరు తీసుకుంటు న్నారు? మిల్లర్సు తీసుకుంటున్నారు. ప్రభుత్వం చేయవలసిన పని ఏమిటి అంటే ప్రభుత్వమే డైరెక్టుగా ఆ ధాన్యాన్ని కొనాలి. కొని మొనోపలీ ప్రొక్యూర్ మెంటు చేయాలి. ఇందాకా ముఖ్యమంత్రిగారు చెప్పారు. మరి అంతా ప్రొక్యూర్ మెంటు చేశామంటె మిల్లులు ఏమౌతాయని. మిల్లులు ఎక్కడకూపోవు. మిల్లులు ఆడాలి. దానికి 10 అణాలో, ముప్పావలో బత్తాకు తీసుకుంటున్నారు వారు.

కనుక ఈ రకంగా ప్రభుత్వమే ప్రొక్యూర్ చేసి, ఆ ధాన్యాన్ని మిల్లులకు యిచ్చి, మిల్లర్సుకు బాడుగ యిచ్చి ఆ ధాన్యం మిల్లింగు చేయించుకుని మన గోడౌన్సులో అట్టి పెట్టుకోవాలి. రాష్ట్రం మొత్తం మీద పండిన ధాన్యా న్నంతా కూడా గ్రామీణ ప్రజానీకానికి, రైతాంగానికి అక్కడ పోగా మిగిలింది మిల్లరు కాకుండా డైరెక్టుగా ప్రభుత్వమే కొన్నప్పుడు బఫర్ స్టాక్సు ప్రభుత్వం

చేతికి వస్తావి. ఆ బఫర్ స్టాకు్స డిస్ట్రిబ్యూషను—మన రాష్ట్రానికి ఎంత వుంచుకోవాలి? ఇతర రాష్ట్రాలకు ఎంత యివ్వాలి అనేటటువంటి ప్రాబ్లము అప్పుడు ప్రభుత్వం సాల్వు చేసే స్థితిలో వుంటుంది.

ఆ రకంగా ఎప్పుడైతే బఫర్ స్టాకు్స ప్రభుత్వం చేతిలోకి వచ్చినవో అప్పుడు టవున్సులో ఖచ్చితంగా, జన సంఖ్యను బట్టి నిలువపెట్టుకోవచ్చు. నిల్వ లేకపోవడంవల్ల సొసైటీలలో ధాన్యంలేదు అని వారు చెబుతున్నారు. ఇది ఎందుకు ఏర్పడింది? ప్రభుత్వం చేతిలో బఫర్ స్టాకు్స లేవన్నమాట! సొసైటీలకు కూడా సప్లయి చేయలేక పోతోంది. బఫర్ స్టాకు్స ప్రభుత్వం చేతిలో వుంటే, గోడవున్సులో వుంటే, ఒక్క రోజున కూడా సొసైటీలు ముయ్యనక్కరలేదు అంచేత ప్రభుత్వం చేతిలోకి బఫర్ స్టాకు్స వచ్చే మార్గం ఏమిటని మనం ఆలోచించినప్పుడు మిల్లరు యొక్క దయాదాక్షిణ్యాల మీద రైతును విడిచిపెట్టకుండా, పంట కాలమప్పుడు ప్రభుత్వం చేతుల్లోకి ఆ ధాన్యాన్ని తీసుకోవాలన్నమాట. అందుచేత మిల్లరును రద్దుచేయనక్కరలేదు. మిల్లింగు కోసం వాళ్లకు డబ్బు యివ్వవచ్చు మనం. వ్యాపారాన్ని మాత్రం ప్రభుత్వం చేపట్టి, మొత్తం స్టాకు్స అన్నీకూడా ప్రభుత్వం కొని, నిల్వపెట్టి, యితర రాష్ట్రాలకు యివ్వవలసింది యితర రాష్ట్రాలకు యిచ్చి, మనకు కావలసింది గ్యారంటీగా ప్రభుత్వం నిల్వ చేసినప్పుడు మనం ఫుడ్ ప్రాబ్లము సాల్వు చేస్తాము గాని, యింక ఎన్ని మెథడ్స్ ఆలోచించినా కూడా—మిల్లర్సు ఏమౌతారో, లేక పెద్ద పెద్ద షావుకార్లు ఏమౌతారో, పెద్ద పెద్ద వ్యాపారస్థులు ఏమౌతారోఅన్న ఆలోచన బుర్రలో వుంటే యింక ఈ రేషనింగు వల్ల వచ్చే డిఫెక్ట్సును, బాధలను చూపించి అసలు విషయాన్ని మరుగుపరుస్తారు. అసలు విషయం ఏముటయ్యా అంటే వాళ్ళమీద ఇన్టరెస్టు వుంది. మిల్లర్సు, పెద్ద వ్యాపారస్తులకు లాభాలు ఏమైనా తగ్గుతాయేమో, వాళ్ళ దెబ్బతాకిడి మనకు తగులుతుందేమో అనే భయంతోటి ఇక్కడ చూపించేది ఏమిటయ్యా అంటే, సామాన్య ప్రజలకు ఈ రేషనింగు లోపాలు, క్యూలో నిలబడ్డం, వెళ్లినప్పుడల్లా యివ్వకపోవడంలాంటి డిఫికల్టీస్ అన్నీ చూపించి అసలు విషయాన్ని దాటించేస్తున్నారన్నమాట. అవన్నీ ఎప్పుడు సాల్వు అవుతాయంటే sufficient గా సరుకు ప్రభుత్వం చేతుల్లోవుండి, బఫర్ స్టాకు్స పెట్టి అది అప్పుడప్పుడు ప్లాను ప్రకారం వారానికి ఒకసారో, రెండుసార్లో ఆ సరకంతా కూడా విడుదల చేసే స్థితిలో ప్రభుత్వం వున్నప్పుడు ఈ ప్రాబ్లమ్ ఉత్పన్నం కాదు; అప్పుడు యింకా ఏమైనా లోట్లువుంటే మనం పరిష్కారం చేయవచ్చు. ఏవో లోట్లు వున్నాయి కాబట్టి పేషెంటుకు జబ్బు క్యూర్ చెయ్యలేము కాబట్టి పేషెంటును చంపెద్దామంటే లాభం లేదు. కనుక ప్రభుత్వం ఖచ్చితంగా మొనోపలీ పర్చేజ్ చెయ్యాలి. మొనోపలీ పర్చేజ్ చేసి సిటీస్లో యిది మనం ఏర్పాటు చేసినప్పుడు తప్పని సరిగా ఈ గందరగోళం, ఈ సమస్య పరిష్కారం అవుతుంది. ఎంత కాలం అయితే మిల్లర్సుకు, హోర్డర్సుకు డైరెక్టుగా రైతాంగం దగ్గరనుంచి కొనేట్లు ఏర్పాటు చేశామో అంత కాలం ఈ సమస్యను మాత్రం ఏ ప్రభుత్వమూ కూడా పరిష్కారం చేయలేదు. ఉత్పత్తి అయిన సరకంతా ప్రభుత్వం చేతిలోకి రావలసిందే. అప్పుడే ఈ ప్రోబ్లమ్ సాల్వు అవుతుంది. లేకపోతే కొంత మిల్లరు

దగ్గర, కొంత హోర్డరు దగ్గర, కొంత ప్రభుత్వం దగ్గర వున్నప్పుడు మనం టౌన్సులో రేషనింగు పెట్టినా ఈ సమస్య పరిష్కారం కాదు. టౌన్సులో రేషనింగు సక్సెస్‌ఫుల్ అవ్వాలన్నా, గ్రామాలలో ఫెయిర్ ప్రైసు షాపులు పెట్టి దాన్ని సక్సెస్‌ఫుల్ చేయాలన్నా ఉత్పత్తి అయిన సరుకంతా ప్రభుత్వం చేతుల్లో వున్నప్పుడే అది జరుగుతుంది తప్ప, అంతవరకూ జరగదని మనవిచేస్తూ, యిది చాలా ప్రధానమైన కీలక సమస్య అనీ, ప్రభుత్వమే మొనోపలీ పర్చేజ్ చేసి రైతుల దగ్గర ఈ దళారీలు లేకుండా చేసి-నా ఉద్దేశ్యం రైతులకు యింకా రెండు రూపాయలు కావాలంటే యివ్వండి. అభ్యంతరం ఏమీ లేదు. గవర్నమెంటు నిర్ణయించిన రేటుకంటే యింకా రేటు పెంచియివ్వండి కాని కన్స్యూమర్‌కు మాత్రం మీరు సబ్సిడీ యివ్వండి. తిండి పెట్టలేని-మంత్రిగారు నవ్వుతున్నారు తిండి పెట్టలేని ప్రభుత్వం ఎందుకు? తప్పనిసరిగా పెట్టాల్సిందే. ఇంత క్రితం ప్రకాశం పంతులుగారు యిచ్చారు అలాగ బస్తాకు రెండు రూపాయలు, మూడు రూపాయలు బోనస్ యిచ్చారు ఆయన రైతాంగానికి. ఇచ్చి ఫేర్ ప్రైస్ షాపుల్లో మనకు ధరలు తక్కువగా అమ్మడం జరిగింది. అంచేత యిప్పుడు ప్రధానమైన సమస్య ఏమిటంటే ఉత్పత్తి అయిన సరుకంతా ప్రభుత్వం చేతుల్లోకి డైరెక్టుగా రాకపోవడం. ఆ సమస్య మనం పరిష్కారం చేసినప్పుడు డిస్ట్రిబ్యూషనులో వుండేలోట్లు-స్వతంత్ర పార్టీవారు చెప్పేది డిస్ట్రిబ్యూషనులో లోట్లు వున్నాయని-మనం తేలికగా పరిష్కారం చేసుకోవచ్చు. కరువుకోసం కమ్యూనిస్టువారు కోరుతున్నారు; కరువు వస్తేనేగాని కమ్యూనిజం రాదని లెనిన్ గారి కమ్యూనిజం చెప్పింది అని ఆయన అంటున్నారు. మరి ఆయనకు కమ్యూనిజం గురించి ఏమి తెలుసో నాకు తెలియదుకాని కరువు వున్నందువల్ల కమ్యూనిజం రాదని లెనిన్ సిద్ధాంతం. అనేక కారణాల వల్ల రివల్యూషన్సు వస్తూ వుంటవి. కరువు వుంటే కమ్యూనిజం వచ్చేటట్లయితే-ఇంగ్లీషు వాళ్ళు వున్నప్పుడు బెంగాల్‌లో లక్షల మంది చచ్చారు ఆహారం లేక. అక్కడ కమ్యూనిజం రాలేదే? అలాగే యిప్పుడు అనేక రాష్ట్రాలలో కరువు పరిస్థితి వస్తూన్నటువంటి ఈ పరిస్థితిలో కూడా కాంగ్రెసువారే గెలుస్తున్నారు; కమ్యూనిస్టులు గెలవడం లేదే? అంచేత కరువువల్ల కమ్యూనిస్టు పార్టీకి స్వార్థం వుంది, తద్వారా వారు రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకోవాలని చూస్తున్నారంటున్నారే అది అవాస్తవం. అది వాస్తవం కాదు. అది వేరే రాజకీయ సిద్ధాంత సమస్య. అది వేరే పరిష్కారం కావాలి. ఇక్కడ ప్రజలకు తిండి సమస్య. జరుగవలసిన పని ఏమిటంటే-ప్రొక్యూర్‌మెంటులో డైరెక్టుగా రైతుల దగ్గరనుంచి ప్రభుత్వం పర్చేజ్ చేయాలి, అది ప్రాపర్ డిస్ట్రిబ్యూషను చేయాలి; టౌన్సులో రేషనింగు యింట్రడ్యూస్ చేయాలి. అలాగే గ్రామీణ ప్రజానీకానికి ఫేర్ ప్రైజ్ షాప్సు యింట్రడ్యూస్ చేసినప్పుడు మన సమస్య మనం చేసుకోగలుగుతాము; కొంత ఆందోళన తగ్గుతుంది అని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి.— అధ్యక్షా, ప్రస్తుతము rationing ఉంచాలనా లేదా అనే సమస్య మీద ఇక్కడ ఈ చర్చ జరిగేదానికి మనమందరము అంగీకరించాము. మరి rationing ఉంచడమా లేదా అనే దాంట్లో divided

opinion కనిపిస్తున్నది. కొంతమంది rationing కావాలంటున్నారు, కొంత మంది వద్దని అంటున్నారు. మరి ముఖ్యమంత్రిగారు ఈ చర్చకు ఎందుకు అంగీకరించారంటే, ఢిల్లీకి పోయేముందు ఈ సభవారియొక్క నిర్దిష్టమైన అభిప్రాయము ఏమిటో తెలుసుకోనేదానికొరకు ఈ చర్చకు అంగీకరించారు. కాని ఆ అభిప్రాయానికి కావలసినటువంటి material ఇక్కడ ఏమీ రాలేదు. కొంతమంది కావాలి అంటున్నారు, కొంతమంది వద్దంటున్నారు. సరే, కావాలనే వాళ్లు, వద్దు అనేవాళ్లు, దానికి సంబంధించి arguments చెప్పడం జరుగుతున్నది. సరే ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి పోతున్నారు. అక్కడ మన రాష్ట్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో ఉండే పరిస్థితులు అవన్నీ దృష్టిలో పెట్టుకొని వారు నిర్ణయం చేస్తారు. వారు చేసిన తరువాత మనము దానిని implement చేసుకోవచ్చు.

తరువాత, monopoly అనేదానినిగురించికూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు. Monopoly trade కు ఉండే ఇబ్బందులు వారు చాలా విపులంగా చెప్పినారు నిన్న. మరి మనరాష్ట్రములో 45 లక్షలు టన్నులు ఒక బియ్యంమాత్రంఉత్పత్తి చేసుకొంటున్నాము, మిగతా millers ద్వారా కాకుండా. ఇవన్నీ ప్రభుత్వమే ఖరీదుచేసి అవన్నీ supply చేయాలంటే, మరి దానికి కావలసిన organisation దానికి కావలసిన డబ్బు ఈ సమస్యలను కూడా ఆలోచించుకొని దానిలోకి దిగవలసిన పరిస్థితి ఉంటుంది. కాని ఒక విషయంమాత్రం అటునుంచి ఆరోపణ చేశారు. ఈ millers మీద, traders మీద మాకు ఏదో interest ఉన్నదని. అది న్యాయమైనటువంటి విమర్శ కాదు అని నేను ముఖ్యంగా మనవిచేస్తున్నాను. ఎందుకంటే మాకు millers మీద, traders మీద interest ఉంటే, అసలు Food Grains Corporation కు మేము అంగీకరించి ఉండేవాళ్లము కాదు. ఈ Corporation ను ఈ రోజు పెట్టడానికి కారణము ఏమిటంటే, ఈ ధరలు విపరీతంగా పెంచుతున్నారు వ్యాపారస్తులు. న్యాయమైన ధరలకు అమ్మడం లేదు. దానిని అరికట్టాలంటే ప్రభుత్వసంస్థ ఒకటి ఉండాలి. ఆ సంస్థ చేతిలో ఎక్కువ ధాన్యాన్ని మనం నిలవచేసి, దాని ద్వారా ఎక్కడ ఇబ్బంది వస్తే, ఎక్కడ చిక్కులు వస్తే అక్కడికి supply చేయాలనేటటువంటి ఉద్దేశంతో మేము ఈ Food Grains Corporation కు అంగీకరించాము. అది అంగీకరించినప్పుడు, మాకు ఈ millers, ఈ traders మీద ఏదో interest ఉన్నదని చెప్పడం మాత్రం అది న్యాయమైన విమర్శ కాదని మాత్రం నేను మనవి చేస్తున్నాను. అయితే, మేము ఆలోచన చేస్తున్నాము. ఇప్పుడు ఈ Food Grains Corporation పెట్టి 6 నెలలుకూడా కాలేదు మాకు తెలుసు. ఎప్పుడైనా ఆహారసమస్య జయప్రదం కావాలంటే ఆ సంస్థ బాగా పెరగాలి. దానిని ఏ విధంగా పెంచాలని, దానికి ఏ విధంగా మన రాష్ట్ర ప్రభుత్వము కూడా సహాయం చేయాలనేటటువంటి విషయం మన రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉన్నది, ఆలోచన చేస్తున్నాము.

తరువాత buffer stocks విషయం చెప్పారు. మనకు buffer stocks లేనిదే ఏ స్కీముకూడా పెట్టలేము, అది జయప్రదము కాదు అని ఇప్పుడు

కొంతమంది చెప్పినారు. పూల సుబ్బయ్యగారు కూడా చెప్పినారు. ఇటువైపు వారుకూడా చెప్పినారు. దానితో మాత్రం నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఆ buffer stocks లేనిదేమాత్రం, మనము ఏ స్కీము పెట్టినా, అది జయప్రదము కాదు అనే విషయం నిర్వివాదము. మరి దానికిగాను ఇప్పుడు మేము ఆలోచన చేసేది, ఏవిధంగా రాబోయే సంవత్సరంలో పంట కాలంలో రైతులదగ్గరనుంచి ధాన్యాన్ని సేకరించాలి. ఎక్కువగా సేకరించాలి, దానిని నిల్వపెట్టాలి, దానిని ఎక్కడ అవసరము వచ్చినప్పుడు అక్కడ distribute చేయడానికి మార్గాలు అన్వేషిస్తున్నాము. అది ఇంకా 2, 3 నెలల్లో, మనకు కొత్తపంట వచ్చే కాలం లోపల ఒక నిర్ణయం తీసుకొంటాము. తీసుకొని మన రాష్ట్రానికి కావలసిన ధాన్యాన్ని నిల్వచేసేదానికి కూడా ప్రయత్నం చేస్తున్నాము. అందువల్ల అటువంటి అపోహలకు, సందేహాలకు ఏమీ తావులేదని నేను మనవిచేస్తున్నాను.

తరువాత quality control గురించి వెంకటేశ్వర్లుగారు చెప్పారు. దాంట్లో మట్టి, రాళ్లు, దుమ్ము ఉన్నాయి, నూకలు ఉన్నాయి అని. ఇది వారికి తెలుసు. స్వయంగా నేనే అనేక షాపులలో చూడడం మన godowns లో చూడడం ఎక్కడైతే ఏ పట్టణం నుంచి ఆయితే ఈ సరుకులు వచ్చినాయో, అవి నాణ్యమైన సరుకులు కాకపోతే, దానికి సంబంధించిన Officers మీద కూడా కఠిన చర్య తీసుకొని, పెద్ద Officers ను కూడా suspension లో పెట్టి వాళ్ల మీద చర్య తీసుకోవడం జరిగింది. అంతే కాకుండా ప్రతి బస్తా పైన కూడా, ఏ Quality Control Officer దానిని pass చేస్తాడో అతని పేరు, ఆ rice mill పేరు కూడా వేయమని ఉత్తరువులు ఇచ్చినాము. దానివల్ల quality కొంతవరకు improve అయ్యే పరిస్థితులు ఉన్నాయని నేను మనవిచేస్తున్నాను. ఇక్కడ ఒక అరోపణ చేసినారు. బియ్యాలలో రాళ్ళు ఉండవచ్చు, foreign matter ఉండవచ్చునని చెప్పినటువంటి విషయం ఆది నేను చెప్పి ఉండవచ్చునన్నట్లుగా నాపైన ఆరోపణ చేశారు. అది న్యాయమైన విమర్శకాదు అని మనవి చేస్తున్నాను. అది ఎప్పుడో కేంద్ర ప్రభుత్వం వారు చేసినటువంటి specification లో ఉన్నది. Two per cent foreign matter ఉండవచ్చునని ఉన్నది. ఆ 2 per cent foriegn matter అనే పదము remove చేయాలని కేంద్ర ప్రభుత్వానికి కూడా చెప్పాము వారుకూడా అంగీకరించారు. రాళ్లు ఉండవచ్చునని ఎవరూ చెప్పేవాళ్లు లేరు. కనుక ఆ specification లో ఉండే ఆ పదాన్ని remove చేసి, మరి ఆ విధంగా రాళ్లు కలిపిన వాళ్ళమీద, foreign matter కలిపిన వాళ్ళమీద చర్యతీసుకొనేదానికి వీలుగా కేంద్ర ప్రభుత్వంవారు మాకు ఉత్తర్వులు ఇవ్వవలెనని వారిని అడగడం జరిగింది. వాళ్లు అంగీకరిస్తారనికూడా నాకు నమ్మకం ఉన్నది...

శ్రీ వంకా సత్యనారాయణ:—అది ఉండవచ్చునని మంత్రిగారు ప్రకటన చేశారని మేము చెప్పలేదండి, Central Government వాళ్ల యొక్క పాత G. O. లో 2 per cent foreign matter కలువవచ్చు నన్నట్లు ఉన్నదని ఏ సందర్భంలో quote చేశారంటే- ఒక specific case తాడేపల్లిగూడెంలో మిల్లు పెట్టి

powder అమ్ముతున్నారు, దానిమీద మీరు ఏమిచర్య తీసుకొన్నారని ఒక supplementary question వచ్చిన సందర్భంలో, అప్పుడు వారు దానికి reply ఇస్తూ Central Government వారియొక్క G. O. ను quote చేయడంవల్ల 2 percent కలపవచ్చును అనే feeling శుభ్రంగా వచ్చింది. దానివల్ల ఇంకా 10 per cent వరకు కలుపుతున్నారు. ఆ రకంగా మంత్రిగారు quote చేసినప్పుడు మరి quotation ఆ సందర్భములో అయినకూడా, ఇప్పుడైనా అసలు ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:—వ్యాపారస్థులు మంత్రిగారు ఇక్కడ చేసిన ప్రకటనపైన ఆ విషయాలు తెలుసుకొంటారని అనుకోవడం చాలా పొరపాటు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—తాడేపల్లిగూడెంలో ఇట్లా రాళ్ల factory ఉన్నది, పొడిచేసి కలుపుతున్నారు అనే సందర్భంలో మంత్రిగారు 2 per cent ఉండవచ్చునని చెప్పినారు. కాని Central Government ఇచ్చింది ఏమిటంటె, 2 per cent అనేది ఇప్పుడు మామూలుగా మట్టిలో పడుతుంది, కుప్పవేసే టప్పుడు, అప్పుడు కొంత మట్టి ఉండడానికి అవకాశం ఉన్నది. బియ్యమే కాకుండా ఇతర ఆహార గింజలలోకూడా ఆ విధంగా ఉండడానికి వీలున్నది. కాని ప్రత్యేకించి ఒక factory పెట్టి, అదేపనిగా బియ్యంలో కల్పడం అంటె, అది 2 percent foreign matter క్రింద రాదు. అది మంత్రిగారు, తాడేపల్లిగూడెం విషయం వారి దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు, చెప్పారు కలుపవచ్చునని.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:—నేను కలుపవచ్చునని చెప్పలేదండి. కలిపింది తప్పు అని చెప్పాను. కాని ఆయిన point, ఎందుకు చర్య తీసుకోలేదు అంటె ఇది చెప్పాను. ఈ విధంగా Central Government notification అడ్డు వస్తున్నదని, ఇది ఒప్పుకోడానికి నాకేమీ ఆక్షేపణలేదు. చెప్పినదానికి వెనుకకుపోవాలని ఉద్దేశం నాకు ఎప్పుడూ లేదు. అందుకుగాను కేంద్ర ప్రభుత్వానికి చెప్పాము, ఇది అన్యాయము, ఈ 2 per cent అనే పదమే ఉండకూడదు, మీరు దానిని remove చేయాలని.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—దాంట్లోనే పొరపాటు చెప్పారండి, ఇప్పుడు foreign matter అంటె పొలాలలో ధాన్యం చేసేటప్పుడు కొంచెము మట్టి, ఏదో ఉండవచ్చు. ఆ విధంగా కాకుండా ప్రత్యేకంగా పొడి తీసుకువచ్చి రాళ్లపొడి, కలిపితే అది తప్పే. దానంతట ఏదో కలిసినటువంటిది ఉంటె ఉండ వచ్చునుగాని దాంట్లో తీసుకువచ్చి ప్రత్యేకంగా కలిపినటువంటిదానికి 2 per cent foreign matter ఉండవచ్చును కదా అంటె బియ్యములో 2 per cent విషము తీసుకువచ్చి కలిపితే, అది కేసుకాకుండా ఉంటుందా? సహజంగా పొలములో ధాన్యం చేసేటప్పుడు కలిసినటువంటిది excusable. అంతేగాని అదేపనిగా తీసుకు వచ్చి కలిపినదానిని వారు justify చేశారు. That is the mistakehe was committed.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:—Foreign matter దాంట్లో ఉండవచ్చుననే specification వచ్చిన తరువాత వారిని ఏమీ చేయలేవునీవు. That is the point.

మిస్టర్ డిప్యూటీస్పీకర్ :—ఈ విషయం గురించి ఇప్పుడు చర్చచేసు కోవడం అసందర్భం.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:—కాదండి వారు raise చేసినారు. మాపైన ఒక ఆరోపణ చేసినారు కాబట్టి నేను దానికి సమాధానం చెప్పుతున్నాను. పోనివ్వండి దానిని మార్చాలని చెప్పాము. ఆ మార్చేదే కాకుండా foreign matter అంటె ఎట్లా ఉండాలంటె, ఏ తవుడో లేకుంటె, in the natural process of converting paddy into rice లో వచ్చేటటువంటి dust ఉండవచ్చునని కూడా మేము వ్రాశాము వారికి, అది stone powder గాని stones గాని, మిగతా material దాంట్లో ఉండకూడదని, ఆ foreign matter అనేది define చేయాలని కూడా మేము కేంద్ర ప్రభుత్వానికి చెప్పినాము. దానిని వారు అంగీకరిస్తున్నారు. దానివల్ల చిక్కు ఉండదని నేను మనవి చేస్తున్నాను. ఇక్కడ హైదరాబాదులో ఒక షాపులో బియ్యం లేవని చెప్పారు. అది ఆశ్చర్యమైనటువంటి విషయం. ఇక్కడ 20 వేల టన్నులపైన ధాన్యం గోడౌన్సులో నిలవ ఉన్నది. గోధుమలు, షుగరు ఉన్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అన్ని ఉన్నవి, అల్లుని నోట్లో శని అన్నట్లున్నది. ఎక్కడో నిలవవుంటే ఏమి లాభం? బజారులో దొరకడంలేదు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—600 షాపులకు కావలసిన ధాన్యం సప్లయిచేయుటకు ఉన్నది, దానికొరకు అధికారులున్నారు. ఏ షాపులో అయినా లేకపోతే వారిపైన చర్య తీసుకుంటాము. షాపులలో స్టాక్సు లేవని చెబుతున్నారు, నిన్న మొన్న చెప్పియుంటే యీపాటికి చర్య తీసుకునియుండేవారము. షాపు పెట్టడం బియ్యం సప్లయిచేయాలనే పెట్టాము. ఆహార సమస్య అందరికీ సంబంధించినది. ఎక్కడలోటు ఉన్నా, పొరపాటు ఉన్నా అందరికీ బాధ్యత ఉన్నది. లోట్లు చూపిస్తే తప్పక సత్వరం చూసి పరిష్కారం చేసి సప్లయి చేస్తామని హామీ యిస్తున్నాను. జిల్లా జిల్లాకు అనవసరంగా కంట్రోల్సు పెడుతున్నారన్నారు. ఒకసారి కంట్రోల్సు తీశాము. అప్పుడు హైదరాబాదులో ఫిబ్రవరిలో బియ్యంలేకుండ పోయినవి. విశాఖపట్టణంలో చిక్కు వచ్చింది. అందువల్ల రెస్ట్రిక్షన్సుపెట్టి డెఫిసిట్ ప్రాంతాలలో ప్రభుత్వం ఏజన్సీస్ ద్వారా సప్లయిచేస్తే న్యాయమైన ధరకు దొరుకుతుందనే ఉద్దేశంతో చేశాము. ధాన్యం ధర పెరిగిపోయి ప్రజలు యిబ్బంది పడేటప్పుడు యీ రెస్ట్రిక్షను పెడుతున్నామనేది గౌరవ సభ్యులు గుర్తించాలి. అనంతపురం విషయం చెప్పారు. అనంతపురంగాని, విశాఖపట్టణం విషయంగాని నేను స్వయముగా చూస్తున్నాను. అక్కడ మిలెట్సు కావాలంటే పంపుతున్నాము, బ్రోకెన్సు కావాలంటే పంపుతున్నాము. ఆందోళన పరిస్థితులు ఏమీ లేవు.

శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు :—చిత్తూరు విషయం చెప్పండి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—చిత్తూరుకు కూడ ఇవ్వమని చెప్పాము. ఉదాసీనముగా చూడటం లేదు. గట్టిగా పటుత్వంగా చూడాలని రాజమల్లుగారు చెప్పారు. అట్లాగేచూస్తున్నాము.

శ్రీ జి. సి. వెంకన్న :—మంత్రిగారు చెబుతూ అనంతపురం జిల్లాలో కావలసిన మిలెట్సు ఉన్నవి, స్టాకు ఉన్నవని చెబుతున్నారు. జూలై నెల నుంచి స్టాకు లేవు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—స్టాకు పంపిస్తున్నాము.

శ్రీ జి. సి. వెంకన్న :—ఫిబ్రవరిలో కలెక్టరుగారు రిపోర్టు పంపారు— మిలెట్సు ఎన్ని టన్నులు కావాలనేది. పల్లెటూళ్లలో స్టాకు లేవని చెప్పారు. జిల్లాపరిషత్తు రిజల్యూషన్ చేసి, ఫుడ్ కమిటీ రిజల్యూషన్ చేసి పంపారు. ఇంత వరకు సప్లయి లేదు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—వారు ఇంతకుముందు చేసిన ఉపన్యాసమే మళ్లీ చెబుతున్నారు. కలెక్టరుగారు ఏమి అడిగితే ఆది ఇస్తున్నాము. లోపం లేదు. కాని ఇక్కడ ప్రభుత్వం సప్లయి చేయడం లేదనే భావం కలిగించేట్లుగా చెప్పడం న్యాయంకాదు. కలెక్టరు కోరినప్పుడు వారికి కావలసిన సరుకు ఇతర ప్రాంతాల నుంచి సప్లయిచేయవలసిన బాధ్యత ఉన్నది. అది అంగీకరిస్తున్నాము. నేను స్వయముగా కలెక్టరును అనంతపురంలో కలుసుకొని మాట్లాడుతాను. ఇప్పుడు యీ చర్చలో రేషనింగు ఉండాలా లేదా అనేదానిమీద సభ్యులు చెప్పిన అభిప్రాయాలు దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు తిరిగి ఢిల్లీ నుంచి వచ్చిన తరువాత నిర్ణయం తీసుకుంటామని చెబుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు :—అధ్యక్షా క్వింటల్ బియ్యమునకు మిల్లరుకు ఎంత మార్జిన్ ఉంటుంది. 9 నుంచి 11 రూపాయలు క్వింటల్‌కు ఉంటుందని cosumer కు చేరేటప్పటికి అంటున్నారు. అంత ఎక్కువ ఎందుకు యివ్వాలి? ఫుడ్ కార్పొరేషన్‌లో స్కేల్సు ఆఫ్ పే గురించి ప్రభుత్వం తెలుసుకున్నదా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:—ఆ స్కేల్సు గురించిన ఇన్‌ఫర్మేషన్ లేదు. వారి ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులు మనం భరించుటలేదు. చాలజాగ్రత్తగా లెక్కవేశాము. మన స్టేటులో వారు పెట్టే పెట్టుబడికి ఇంటరెస్టు మాత్రమే ఇస్తామని చెప్పాను.

HALF AN HOUR DISCUSSION

re : DISTRIBUTION OF TACCAVI LOANS

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అధ్యక్షా, ఈ మధ్య పత్రికలలో చూశాము. పైనాన్సు మినిస్టరుగారు లేండ్‌మార్టిగేజ్ బ్యాంకు కొత్తభవనాలకు ప్రారంభోత్సవం చేసే సందర్భములో ఒక పాలసీ స్టేటుమెంటు యిచ్చారు. ఇప్పుడు తక్కావీలోన్సు పంచాయితీ సమితుల ద్వారా యిస్తున్నారు. ప్రభుత్వం దానికి కావలసిన డబ్బు యిస్తోంది. ఇక ఆలోన్సు లేండ్‌మార్టుగేజ్ బ్యాంకుల ద్వారా యిస్తామన్నారు. అసలు యీ లేండ్ మార్టుగేజ్ బ్యాంకులు లాంగ్ టరమ్‌లోన్సు యిస్తాయి. ఆ లోన్సు—ఇంజన్సు కొనుక్కొనుటకు, బావులు త్రవ్వుకొనుటకు, పంప్‌సెట్సు కొనుక్కొనుటకు, ఇంకా భూములకు పెద్ద పెద్ద మరమ్మత్తులు చేసుకొనుటకు ఉద్దేశించబడినవి, నూతనంగా ఆయకట్టుక్రిందకు వచ్చే భూములు అభివృద్ధి చేయడానికి అవి పెద్ద పెద్ద లోన్సు కాబట్టి లేండ్ మార్టుగేజ్ బ్యాంకులు

ద్వారా యిస్తామని చెప్పారు. అవి లాంగ్ టరమ్ లోన్సు. ఇక షార్టుటరమ్ లోన్సు కొద్ది టైములో తీర్చుకునేవి. పంచాయితీ సమితుల ద్వారాగాని తాసిల్దార్సు ద్వారాగాని యిచ్చి ఆ డబ్బు ఒకటి రెండు సంవత్సరాలలో మేక్జిమమ్ నాలుగు సంవత్సరాలలోపల తీర్చుకోవలసియున్నది. ఇవి నాలుగయిదువందలు గాని మేక్జిమమ్ 1 వెయ్యికంటె ఎక్కువ దొరకడం లేదు. తాసిల్దారు అయితే 500, డిప్యూటీ కలెక్టరు అయితే 2 వేలు, కలెక్టరు అయితే 4 వేలు అని స్టేజెస్ పెట్టారు. కలెక్టరుయిచ్చే పెద్దలోన్సు ఒకటి రెండు ఉంటాయి. మిగిలినవి పంచాయితీ సమితులు తాసిల్దార్సు ద్వారా నాలుగయిదు వందలకు మించకుండ యిస్తున్నారు. ఇప్పుడు యీ రెండు రకముల లోన్సు ముడిపెట్టడం ఎంతవరకు ఉపయోగపడుతుంది, లేండ్ మార్టుగేజ్ బ్యాంక్సు ద్వారా తీసుకోవాలంటే ఎంత మందికి దొరుకుతాయి? వారిచుట్టూ కనీసం 6 మాసాలు తిరిగితేతప్ప శాంక్షన్ కావు. గతసారి డిబంచర్స్ విషయం వచ్చినప్పుడు చెప్పాను. నా అనుభవంలో కొన్ని కేసులు ఉన్నవని వారిదృష్టికి తీసుకువస్తే "మేము వీటిని మూడుమాసాల్లో పరిష్కారం చేయాలని ప్రయిమరీ సొసైటీలకు, సెంట్రల్ లేండ్ మార్ట్ గేజ్ బ్యాంక్ కు సూచన చేశాము" అని అన్నారు. కాని మూడు మాసాల్లో కావటం లేదు. ఆరు మాసాల్లో లోన్ ఇవ్వటానికి తగిన పరిస్థితులు ఏర్పడేటట్లు చేస్తున్నారు. భూమియొక్క మంచిచెడులు, రైతులయొక్క ఆస్తి వివరాలు ఆలోచించినపుడు, పూర్వం 20 సంవత్సరాలయొక్క డాక్యుమెంట్ కావాలనేవారు. ఇప్పుడు 20 సంవత్సరాలు కాకుండా, 12 సంవత్సరాల డాక్యుమెంట్ ఆస్తియొక్క వివరాలు కావాలని, టైటిల్ డీడ్స్ కావాలని చెబుతున్నారు. అయితే 1945 న ఉన్న ధరలకు సగంవరకే లోన్ ఇస్తామని చెబుతున్నారు. మొదట ఇది ప్రయిమరీ సొసైటీ విచారణ చేయాలి. దానిని డిప్యూటీ రిజిస్ట్రార్ ఆమోదించాలి. ఇవన్నీ జరిగిన తర్వాత, ఎంకంబరెన్స్ సర్టిఫికేట్ కావాలి. ఈ ప్రొసీజర్ అంతా అయ్యేటప్పటికి ఒక్కొక్క రైతుకు 50 నుండి 100 రు. ల వరకు ఖర్చుఅవుతున్నది. ఇదంతా అయినతర్వాతా, హైదరాబాద్ లో లేండ్ మార్టిగేజ్ బ్యాంక్ కు వచ్చిన తర్వాత, ఇక్కడ ఎన్ని రోజులు ఎంత కాలం వాయిదా వేయబడుతుందో మనకు తెలుసు. రైతులకు భూములయొక్క చిన్న చిన్న మరమత్తులకు, ఇతర చిన్న పనులకు ఉపయోగపడే తక్కావిలోన్స్ తో అవి ముడిపెడితే, రైతులకు ఇది ఉపయోగపడుతుందా అన్నది ఆలోచించవలసిన అవసరం ఉన్నది. దీనివల్ల ఎంత మందికి దొరుకుతుంది అన్నది ఆలోచించాలి. అంత ప్రొసీజర్ ఉన్నప్పుడు లేండ్ మార్టిగేజ్ బ్యాంక్సుద్వారా చాలా తక్కువమందికి మాత్రమే దొరుకుతుంది. ఏ ప్రాథమిక సొసైటీలో అయినా, సభ్యత్వం ఏ 400 మందికో, 1000 మందికో ఉంటుందిగాని, ఎక్కువమందికి ఉండటంలేదు. కాని, ఇవాళ ఒక్కొక్క సమితి ఏరియాలో, తహశీల్ ఏరియాలో కనీసం వందమంది 70 మందికి ఇవ్వటానికి అవకాశం ఏర్పడుతున్నది. కో-ఆపరేటివ్ సొసైటీలకు యీ తక్కావిలోన్స్ కు ఉన్నటువంటి సంబంధాలు ఏమిటి? ఆ రూపంలో ఆలోచిస్తే ఒక విధంగా ఉంటుందేమోగాని లేండ్ మార్టిగేజ్ బాంక్ తో ముడిపెడితే యీనాడు రైతాంగానికి దొరికే స్వల్పమైన ఫలితంకూడ దొరకదని మనవిచేస్తున్నాను. మంత్రిగారు

తక్కావిలోన్స్ వసూలుకావటంలేదనే కారణంతో ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంక్స్‌తో ముడిపెడితే వసూలుఅవుతుందనే అభిప్రాయన్ని వెల్లడిచేస్తున్నారు. అది కూడ సరైనది కాదని నా అభిప్రాయము. వసూలు కాకపోవటానికి కారణం అన్నింటికి ఉన్న జబ్బే దీనికి ఉన్నది. ప్రత్యేకంగా తక్కావిలోన్స్ వసూలు కాకపోవటానికి పెద్ద కారణం ఏమీలేదు. ఎవరైతే ఇచ్చారో వారే వసూలు చేయాలని అనటం అందువల్ల కొన్ని చోట్ల వసూలుకాకపోవటం జరుగుతున్నది. సకాలంలో వసూలు చేయటానికి సక్రమమైన చర్యలు తీసుకోకపోవటంవల్ల వసూలు కాకపోవటంతప్ప మరేమీ కాదు. అవి ఫిబ్రవరిలో వసూలు చేయవలసిందిపోయి అక్టోబరు సెప్టెంబరు లలో, రైతులదగ్గర డబ్బు లేనప్పుడు వసూలు చేస్తున్న ఘటనలు కూడ ఉన్నవి. తక్కావిలోన్స్ వసూలుచేయటం, వాటిని గ్రామ ఉద్యోగస్థులు సక్రమంగా ఎకౌంట్ చేయకపోవటం జరుగుతున్నది ఆ సమస్యలను వేరువిధంగా పరిష్కరించాలి. ఆ సమస్యకు ఇది కాదు పరిష్కారమార్గం. ఇన్‌సెంటివ్ మెన్యూర్ స్కీము లని, మరొకదానికని—సంబంధించిన లోన్స్ ఉన్నవి. వీటన్నింటికి సంబంధాలు ఉన్నవి కాబట్టి యీ రెండింటిని కలపవద్దని, కలపటంవల్ల ఉపయోగం లేదని ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ టి. బాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఇప్పుడు తక్కావి మేన్యువల్ క్రింద లాంగ్‌టరమ్ లోన్, షార్ట్ టరమ్ లోన్ అని ఇస్తున్నారు. లాంగ్‌టరమ్‌కు ఎక్కువ మొత్తము ఇస్తున్నారు. మూడునెలలకు, ఆరు నెలలకు తీర్చేపద్ధతిన చిన్న చిన్న పనులకు షార్ట్‌టరమ్‌లోన్స్ ఇస్తున్నారు. ఎరువులకొరకు షార్ట్‌టరమ్ లోన్స్ ఇస్తున్నారు. ప్రభుత్వంచేసే అన్ని చట్టములలో, ప్లానులో—పెట్టుబడి అన్నది, ఆస్థి అన్నది లేకపోతే ఎవరికి ఎలాంటి సహాయం అందే పరిస్థితి లేదు. భూమి ఉన్నవాడే భూమి తాకట్టుపెట్టి అప్పు తీసుకోవటానికి అవకాశం ఉన్నది. మనదేశంలో నూటికి 75 మంది వ్యవసాయంమీద ఆధారపడి జీవిస్తున్నారు. భూమి తనకు ఉన్నా, లేకపోయినా, కౌలు తీసుకొనో, లీజ్ తీసుకొనో వ్యవసాయం చేస్తున్న పేదరైతులు, హరిజనులు ఉన్నారు. వారు భూస్వామి దగ్గర అప్పు తీసుకొని ఎద్దులు, వ్యవసాయ పరికరాలు కొని, వ్యవసాయం చేసి పండించిన పంటలో ఒకటిన్నర భాగం భూస్వామికి ఇచ్చి, ఒక భాగం తాను తీసుకొని, అందులో అప్పు కొంత చెల్లించి, మిగిలినదానితో తన కుటుంబాన్ని పోషించుకోవాలి. ఎన్ని రోజులు సేద్యం చేసినా వడ్డీ తీరుస్తున్నాడేగాని అసలు తీర్చలేకపోతున్నాడు. అతడు ఋణభారంనుండి ఎప్పుడూ విముక్తి పొందలేకపోతున్నాడు. భూమి లేకుండా, కౌలుకుతీసుకొని, లీజుకు తీసుకొని సేద్యం చేస్తున్న పేదరైతుకు హరిజనులకు ప్రభుత్వం ఎక్కువగా సహాయం చేయాలని కోరుతున్నాను. మన దేశంలోని రైతుజనాభాలో ఎక్కువమంది పేదరైతులే ఉన్నారు. వారు బాగుపడినపుడే మన దేశం బాగుపడుతుంది. ఈనాడు దేశంలో అన్నమో రామచంద్రా అనేటటువంటి దుర్గతిని మనం తొలగించాలంటే, దేశానికి వెన్నుపూస అయినటువంటి యీ పేదరైతులకు సహాయం చేయవలసిన బాధ్యత యీ ప్రభుత్వంపై ఎక్కువగా ఉంది. వారి క్షేమంకొరకు మనం ప్రత్యేకమైన దృష్టితో చూడాలని మనవిచేస్తున్నాను. వారికి సాధ్యమైనంతవరకు ఉచితంగా ఎద్దులు వ్యవసాయ

పరికరాలు ప్రభుత్వం ఇవ్వాలి. వారు భూస్వాములదగ్గర ఎక్కువవడ్డీతో రుణాలు తీసుకొనే పరిస్థితిలేకుండా ప్రభుత్వమే వారికి రుణాలు ఇచ్చి, సహాయం చేయాలని మనవిచేస్తున్నాను. అతనికి భూమిలేదని, వ్యవసాయంచేస్తున్నాడని విలేజ్ ఆఫీసరో, తహశీల్‌దారో, ఆ భూస్వామియో సర్టిఫై చేసినపుడు, పర్సనల్ సెక్యూరిటీపైనగాని, క్రాప్ సెక్యూరిటీపైనగాని వారికి మనం రుణసహాయం చేయాలని నేను ప్రభుత్వమునకు మనవిచేస్తూ యీ అవకాశం ఇచ్చినందుకు మీకు నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :— అధ్యక్షా, బాలకృష్ణయ్యగారు చెప్పిన సూత్రంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఈ తక్కావి రుణాలు పేద రైతులకు ఇవ్వాలనే ఉద్దేశంతో ఇది రెవెన్యూడిపార్టుమెంట్‌లో మొదలై, ఇప్పుడు పంచాయతీసమితులకు చేరింది. ఇవి త్వరత్వరగా అందలేదుగనుక ఏ విధంగా చేయాలనే ప్రశ్న వచ్చింది. ఈనాడు అది లాండ్‌మార్టిగేజ్‌బ్యాంక్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తామని అంటే—భూమి ఉన్నవరకే ట్రాన్స్‌ఫర్ చేస్తామని లెక్క. భూమిలేనివారికి లేదు. లాండ్‌మార్టిగేజ్‌బ్యాంక్ ద్వారా తక్కావిలోన్స్ ఇవ్వటమన్నది సామాన్య జనానికి ఏమాత్రం సరికాదు. విశ్వేశ్వరరావుగారు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. లాండ్‌మార్టిగేజ్‌బ్యాంక్ ద్వారా అప్పు కావాలంటే, ఎన్ని సంవత్సరాలు పడుతున్నదో ఎవరికీ తెలియని విషయం కాదు. రైతాంగానికి అన్ని అప్పులు ఒకే ఒక ఏజన్సీద్వారా ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వం ముందు ఉన్నది. అది ఏవిధంగా చేయాలనేది ముందు ఆలోచనచేయాలి. ఈ లాండ్‌మార్టిగేజ్‌బ్యాంక్‌ను విడిచిపెట్టినతర్వాత మనకు ఉన్నది కో—ఆపరేటివ్ సొసైటీ. కో—ఆపరేటివ్ సొసైటీలద్వారా ఇస్తే భూమి లేనివారికి, వ్యవసాయం చేస్తున్నవారికి పర్సనల్ సెక్యూరిటీమీద అప్పులు ఇచ్చేదానికి వీలున్నది. లేదా జామీను తీసుకొని ఇచ్చేదానికి వీలుఉన్నది. కాబట్టి కో—ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలద్వారా యీ అప్పు ఇప్పించాలి. అయితే ఇందులో ఒక చిక్కు ఉన్నది. వాటిలో అన్‌లిమిటెడ్ లైబిలిటీ పెట్టిఉన్నారు. భూమి లేనివారు మెంబర్స్‌గా చేరటానికి వీల్లేని పరిస్థితి ఉన్నది. "నేను మెంబరుగా చేరాలి ; నన్ను చేర్చుకోవటం లేదు" అని డిప్యూటీ రిజిస్ట్రార్‌కు అప్పీల్ చేసుకొన్నతర్వాత, ఆ డిప్యూటీ రిజిస్ట్రార్ నిర్ణయం చేసిన తర్వాత నేను సభ్యుడుగా ఉండేదానికి వీలుఉన్నది. సామాన్య పేదజనం సభ్యులుగా చేరటానికి వీల్లేకుండా ఉంది. అన్‌లిమిటెడ్ లైబిలిటీ ఉన్నదికాబట్టి, మేము అప్పులు ఇవ్వటానికి వీలుకాదని మెంబర్స్‌కుకూడ ఇవ్వకుండాఉన్నారు. కో—ఆపరేటివ్ క్రెడి సొసైటీలో అన్‌లిమిటెడ్ లైబిలిటీని లిమిటెడ్ లైబిలిటీగా మార్చినట్లయితే యీ పేదవారికి లోన్ ఇచ్చేదానికి వీలు ఉంటుంది. కాబట్టి అనీ కూడ కో—ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలకు యీ డబ్బు ఇస్తే సామాన్యజనానికి భూమిలేనిరైతులకు కౌలు చేసుకొంటున్నవారికి అప్పులు పొందటానికి అవకాశం ఉంటుంది. కాబట్టి యీ కో—ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలకు లిమిటెడ్‌లైబిలిటీ పెట్టి పేదవారికి రైతులకు అప్పులివ్వటానికి యీ డబ్బుఅంతా దానికి ట్రాన్స్‌ఫర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఈ తక్కావి లోన్స్ ఇంత వరకు ప్రభుత్వంద్వారా ఇస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం బ్యాంకులద్వారా ఇస్తామంటున్నారు. లాండ్ మార్టిగేజ బ్యాంక్ అంటే—లాండ్ ఉండాలి. అది మార్టిగేజ్ చేయాలి, అప్పుడుగాని లోన్ రాదు. ఇప్పుడు ఉన్న పద్ధతిలో ప్రభుత్వం చాలా మొహమాటాలతో, బంధు ప్రీతితో ఇవ్వటం చేస్తున్నది అన్న దాంట్లో అనుమానంలేదు. ఇది వచ్చినట్లయితే, కో–ఆపరేటివ్ సొసైటీలద్వారా ఎవరైతే ఉన్నారో వారే వస్తారు. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. సత్తెనపల్లిలో Land Mortgage Bank కు election జరిగింది. ఇంకెవరైనా nomination వేస్తామంటే nomination form కూడ యివ్వలేదు. Nomination రెండవది లేకుండా కావలసినంతవరకు వేయించి uncontested అని declare చేశారు. బ్యాంకులలో, వీటన్నిటిలో క్రిందనుంచి పైవరకు group politics తో నిండి ఉన్నాయి. సామాన్యుడు ఎవరికైనా చోటు ఉన్నదా? అధికారులనడిగి తెచ్చుకోడానికి కాస్త చోటు ఉన్నది. అయితే మీకు Co-operative Institutions మీదకన్న అధికారులమీద ఎక్కువ విశ్వాసం ఉన్నదా అని అడుగుతారు. నిజమే ఆమాట. అధికారులమీద ఎక్కువ విశ్వాసం ఉండనడానికి వీలులేదు. కాని యిప్పుడు ఉన్నటువంటి set up లో—సంస్థానాలు పోయినాయి, సంస్థలు వచ్చినాయి అని కాలోజి నారాయణరావుగారు చెప్పినట్లు—కాంగ్రెసు పెద్దలు ఎవరైతే ఉన్నారో వారందరికి ఒక్కొక్క సంస్థ అంటగట్టి వారికి కావలసింది యిస్తున్నారు. అనేకమంది దరఖాస్తులు పెడితే త్రోసిపారేసినవి అనేకం ఉన్నాయి. వాళ్ళకు యింతవరకుకూడ యివ్వలేదు. అదేమంటే—మేము యివ్వము, మమ్మల్ని ఏమి చేస్తారు అని ధీమాగా అడుగుతున్నారు. వాళ్లకు పొలం ఉండి, యివ్వడానికి అవకాశం ఉండికూడ కొట్టిపారేస్తారేమో! ఈ అవకాశం లేకుండా పోతుందేమోనని. ఇప్పటికే బ్యాంక్సుకు కొన్ని అవకాశాలు ఉన్నాయి. ఎక్కువ డబ్బు banks కు యిస్తున్నారు. ఇప్పుడు నాగార్జునసాగర్ క్రింద యిచ్చిన డబ్బు—ఎన్ని యిబ్బందులు పడుతున్నారో జనానికందరకు తెలుసు. పెద్ద మొత్తము యిచ్చారు. 2,50,00,000 రూపాయలు సత్తెనపల్లి బ్యాంకుకు యిస్తున్నారు అని ప్రకటించారు. కాని ఆ డబ్బు రావడానికి ఎన్నో యిబ్బందులు పడుతున్నారు. ఇట్లాంటివి, గవర్నమెంటు యిస్తున్నటువంటి వాటిలో సరిగా వసూలు కావడం లేదు ఎక్కడైనా అని మనవి చేస్తున్నాను. రెవెన్యూ డిపార్టుమెంటు ద్వారా వసూలు అయినంత త్వరగా బ్లాక్సుద్వారా, యింక వేటిద్వారా కావడంలేదనేది మీకందరికి తెలుసు. ఇదివరకు ఎక్కడెక్కడ ఏ block దగ్గర ఎంతెంత వసూలు చేశారో, కావాలంటే report యివ్వమనండి. Revenue Inspectors ను వేసిన తరువాత రెవెన్యూ డిపార్టుమెంటువారు harass చేసో ఏదో వసూలు చేస్తారు. వసూలు విషయంలో ఆవైపునుంచి కాదు. ఇప్పుడు ఉన్న agency కొద్దిగానైనా ప్రజలకుఉపయోగపడడానికి అవకాశం ఉంటుంది. Land mortgage banks ద్వారా యిచ్చే మొత్తాలు యింకా పెంచండి. దానికి ఏమి అభ్యంతరం లేదు. కాని ఈ మార్గం త్రోసిపారేయడం న్యాయం కాదు. మొత్తం వారికి యిచ్చేటట్లయితే monopoly వాటికి ఉండేటట్లయితే భూస్వాములకు, భూస్వాముల వెంబడి ఉండే

వాళ్లకు తప్పితే యింక ఎవడికి రావడానికి అవకాశం లేని దురదృష్ట స్థితి వస్తుంది. తక్కావి loans భూమి ఉన్నవాళ్లకే వస్తుందనేది మాకు తెలుసు. కాని ఆయిచ్చేది ఈ భూస్వాముల క్రింద ఎవరైతే ఉన్నారో, ఈ భూ తనఖా బ్యాంకి క్రింద ఎవరైతే బంధువులు వారంతా ఉన్నారో వారికే యిస్తారు. భూతనఖా బ్యాంకి అధ్యక్షులు బ్రహ్మానందరెడ్డిగారి అన్నగారైన వెంగళరెడ్డిగారు. ఆ వెంగళరెడ్డిగారు తమకు కావాలన్న వాళ్లందరినీ ఉంచుతున్నారు. తక్కినవాళ్లను తీసివేస్తున్నారు. ఈ దురదృష్ట స్థితిలో యింక ఆ ఒక్క చేతిలోకే పోయేటట్లయితే ఏమి అవుతుంది అని అడుగుతున్నాను. ఒక్క ఈ ఊరుసంగతే కాదు. General గా ఉన్నటువంటి set up లో ఒక way of income ఉండేటట్లయితే అవకాశం ఉంటే ప్రభుత్వం యిస్తుంది. కొద్దిగా అటునుంచికూడ ప్రయోజనం పొందడానికి జనానికి చోటు ఉంటుంది. అందువల్ల భూస్వాములయొక్క చేతులలోకి పోయినటువంటి భూ తనఖా బ్యాంకులలో వీటిని పెట్టేసి సామాన్య జనం, బీద జనం, చిన్న రైతులందరికి ప్రాణం పోయేటటువంటి పరిస్థితి కాకుండా యింకాకూడ ప్రభుత్వం దగ్గరనుంచి వచ్చేటటువంటి ఋణం ఉన్నది అనే ఆశమాత్రం ఉంచండి. ఆ ప్రధానమైన నిర్ణయం తీసుకోండి. ఇదిమాత్రం చేయవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. కె. ఆర్. శర్మ:— అధ్యక్షా, ఒక ప్రధానమైన సూత్రం ప్రజలకు ప్రభుత్వం యిచ్చే ఏ అప్పులు అయినా ఒకే agency ద్వారా యివ్వడం అనేది ఎంతైనా వాంఛనీయము. ఇక్కడ జరిగేటటువంటి ప్రశ్నల సందర్భాలు, యితరత్రా జరిగే వ్యవహారాలు దృష్టిలో పెట్టుకుని అది చాల అవసరం అనేది ప్రభుత్వం గుర్తించడం దానిని హర్షించదగిన విషయం. రైతులకు, వ్యక్తులకు యిచ్చే ఋణాలు 10 పద్ధతులలో యిచ్చినట్లయితే దానిని దుర్వినియోగం చేసే అవకాశాలు ఉంటున్నాయి. అవి బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. అవి మన దృష్టికి వస్తూనే ఉన్నాయి. ఈ తక్కావి ఋణములు రెవెన్యూ ద్వారా యివ్వడం అనేది సర్వసాధారణంగా తటస్థిస్తూ ఉండే విషయము. రెవెన్యూ ద్వారా యిచ్చినట్లయితే వసూళ్ళు ఒక పద్ధతిలో జరుగుతున్నాయి. బ్యాంకుల ద్వారా యిచ్చినట్లయితే దాని పద్ధతులు భిన్నంగా ఉంటాయి. ఈ బాకీలు అన్నిటినీ ఒక agency ద్వారా జరిపితే బాగా ఉంటుందేమోననే అభిప్రాయం ఏదైతే ఉన్నదో దానిలో మాత్రం విభేదం ఉండవలసిన అవసరం లేదు అని నేను భావిస్తున్నాను. కాని ఈనాడు ఉండే కో ఆపరేటివ్ వ్యవస్థను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కో ఆపరేటివ్ వ్యవస్థలలో ఒక పాక్షిక దృక్పథంతో దుర్వినియోగం చేసేటటువంటి పద్ధతులు ఎంత బ్రహ్మాండంగా ఉంటున్నాయో, కొన్ని కొన్ని వర్గాలకు completeగా వాటిల్లో ప్రాధాన్యత లేకపోవడం, వాటి నుంచి సౌకర్యాలు కలుగకపోవడం ఏవైతే తటస్థిస్తున్నాయో వాటినికూడ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. పైగా land mortgage banks కు తక్కావి ఋణాలు యిచ్చేపద్ధతి పెట్టినట్లయితే short term loans-ఎద్దులకు యిచ్చే 1000 రూపాయలు, 500 రూపాయలు బండ్లు కట్టుకోడానికి 500 రూపాయలు, 1000 రూపాయలు యిచ్చే ఋణాలు కూడ land mortgage banks కు అప్పగించినట్లయితే, land mortgage banks

ద్వారా ఆ బాకీలను యిప్పించదలచుకొన్నట్లయితే సంవత్సరాల తరబడి జరిగే టటువంటి దురవస్థ ఏర్పడుతుందనే విషయం ప్రభుత్వం దృష్టికి అందరు తీసుకు వస్తున్నారు. రాజగోపాలనాయుడుగారు suggest చేసినట్లు చిన్న చిన్న బాకీలు అంతా co-operative system ద్వారా యిప్పించడంలో తప్పేమి లేదుగాని land mortgage banks కు యివ్వడం కాకుండా చినచిన్న loans తక్కావి loans వగైరా రైతులకు అందజేసే ఋణాలు ఏవైతే ఉన్నాయో వాటన్నిటిని credit societies, లో limited liability కలిగించే పద్ధతి ఏర్పాటుచేసి credit societies ద్వారా ప్రజలకు అందించినట్లయితే కొంతవరకు ఉపయోగ కరంగా ఉంటుంది. ప్రభుత్వం ఈనాడు పూనుకుంటూ ఉండేటటువంటి పద్ధతి ఏదైతే ఉన్నదో అది నిజంగా సమర్థనీయము. ఒకే agency ద్వారా దేశంలో ప్రభుత్వం యివ్వదలచుకొన్న ఋణాలు ఏవైతే ఉన్నాయో అవన్నీ ప్రజలకు అందించే పద్ధతి ఏదైతే ఉన్నదో అది సూత్రప్రాయంగా హర్షించదగినదనే విషయాన్ని ప్రభుత్వానికి మీ ద్వారా తెలియపరచుకొంటున్నాను.

శ్రీ కె. గోవిందరావు:— అధ్యక్షా, తక్కావి ఋణాలను land mortgage banks ద్వారా యివ్వాలనే అభిప్రాయం ప్రభుత్వానికి ఎందుకుకలిగిందో స్పష్టంగా తెలియడం లేదు. కేవలం recovery సమస్య ఒక్కటేనా లేక యితర సమస్యలు ఏమైన ఉన్నాయా? ప్రభుత్వంలో కూడ దీనిపైన పూర్తిగా ఏకాభిప్రాయం ఉన్నట్లుగా కనబడడంలేదు. తక్కావి ఋణాల యొక్క అవసరం రోజురోజుకు పెరిగి పోతున్న విషయం అందరు గుర్తించినదే. ముఖ్యంగా వ్యాపార పంటలు పండిస్తున్నటువంటి మా ప్రాంతాలలో, చెరుకు పండిస్తున్నటు వంటి చోట ఋణాలు co-operative large scale society లో తీసుకున్నప్పటికీ చాలడంలేదు. చిన్న రైతులకు చాల యిబ్బంది ఉన్నది. ఈ తక్కావి ఋణాలు పొందడానికి ఈ రోజున ఎన్నో ఆటంకాలు యిబ్బందులు ఉన్నాయి. Existing set up లో కూడ తాలూకం తాసిల్దారుగారు యిచ్చే ఋణం 500 రూపాయలు 1000 రూపాయలు పుచ్చుకొనేటప్పుడు కూడ అనేకమైన difficulties రైతులు ఎదుర్కొంటున్నారు. Encumbrance certificate సంపాదించాలి. దానికొరకు 1000 రూపాయలలో కనీసం 100 రూపాయలు, కొన్ని కొన్ని సందర్భాలలో 200 రూపాయలు ఖర్చు అయిపోతున్నాయి. ఉన్నటువంటి ఈ యిబ్బందులు చాలక recovery కి యిల్లు హామీ తీసుకుంటున్నారు. పూర్వం భూమిసమస్య ఉండేది. ఇప్పుడు దానిని relax చేసి పెంకుటిల్లుగాని ఉండేమాట అయితే దానిని హామిగా తీసుకొని దానిని recovery చేసుకోడానికి ఉపయోగిస్తుందనే ఉద్దేశ్యంతో ఆ rules మార్చారు. కాబట్టి యింటి హామి ఉన్నప్పుడు recovery కాదు అనే అనుమానం ప్రభుత్వానికి కలుగవలసిన అవసరం ఏమాత్రంలేదని నేను అనుకుంటున్నాను. 1000 రూపాయలు easy instalments లో రైతుకు లభ్యం అయ్యే వసతిలో యింటి హామిపైన యివ్వడానికి అవకాశం ఉన్నది. ఇప్పుడు ఈ ఉన్నటువంటి difficulty ని మరి కొంత ఎక్కువ చేసి, co-operative land mortgage bank ద్వారా యివ్వాలనేటట్లయితే వచ్చేటటువంటి difficulty ఏమిటంటే-భూమిని తనఖా పెట్టాలి.

మాకు, పట్టాలు sub-divided కాలేదు. Splitting up of joint pattas Act pass అయినప్పటికీకూడ యింతవరకు staff రాలేదు, ఇదంతా జరిగేసరికి ఎన్ని సంవత్సరాలు అవుతుందో నాకు తెలియదు. కాబట్టి రైతు తనఖాభూమిని తనఖా పెట్టడానికి అవకాశంలేక ఆవిధంగా సామాన్యరైతుకు land mortgage banks ఉపయోగం లేనటువంటి పరిస్థితులు తయారైనాయి. అంతేకాదు, యింకొక సమస్యకూడ ఉన్నది. ఈ మధ్యన మార్చినటువంటి rules ప్రకారంగా land mortgage banks లో tractors, engines, motors వీటికి మాత్రమే మేము ఋణాలు యిస్తాము అంటున్నారు. అవిగాక యింక మిగిలినటువంటివి ఏమైన వ్యవసాయాభివృద్ధికోసం కావాలి అని అడిగితే వాటికి 50% debenture కట్టకపోయేమాట అయితే మీకు ఋణం యివ్వడానికి వీలులేదు అని insist చేస్తున్నారు. అది లేకపోతే ఋణం రాదు అంటున్నారు. తక్కావి ఋణములు ముట్టుతున్నటువంటి జమిందారీ ప్రాంతాలలో, మా అనుభవంలో ఉన్న కాస్త అవకాశం త్రోసిపారేసి, land mortgage bank కు దీనిని జతపరచినట్లయితే ఒక్క మనిషికూడ పుచ్చుకోడానికి అవకాశం ఉండదు. ఇంతేకాదు, భూమి విలువ ఎప్పుడో 1945 లో నిర్ణయించారు. మా ప్రాంతంలో ఈ రోజున ఎకరము 10,000 రూపాయలు అమ్ముతున్నది. 10 వేలు అమ్ముతున్నదానికి న్యాయంగా 5 వేలు అయినా యివ్వాలి. కాని ఈ రోజున 1000 రూపాయలకు మించి యివ్వలేదు. ఈ పరిస్థితులు గమనించినప్పుడు land mortgage banks ద్వారా యివ్వడం అనేది ఏమాత్రం కూడా సమర్థనీయంకాదని, దానివల్ల ఉన్నటువంటి కొద్ది అవకాశంకూడా లేకుండా పోతుందని, కాబట్టి ఆ విధంగా చేయవద్దని చెపుతూ శెలవుతీసుకుంటున్నాను.

ఆర్థిక మంత్రి (డాక్టర్ ఎం. చెన్నారెడ్డి):—అధ్యక్షా, ఈ చర్చలో కొందరు సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలు విన్నతరువాత, కొన్ని మిస్ అండర్‌స్టాండింగ్స్‌పైన, వివరాలు సంపూర్ణంగా వారిముందు లేకపోవడంవలన వారావిధమైన అభిప్రాయాలు వెలిబుచ్చారేమోనని, కనీసం కొంత భాగం అయినా ఆ విధంగానే సాగిందనే యింప్రెషన్ నాకు కలిగింది. వాటిని గనుక స్పష్టపరిస్తే, ఆ మిస్ అండర్‌స్టాండింగ్స్‌పోయి, సంపూర్ణమైన ఇన్‌ఫర్‌మేషన్ వారిముందు నేను పెట్టినట్లు అవుతుంది, తద్వారా వారు ప్రకటించిన బాధపోవడానికి అవకాశముంటుందని నేను ఆశిస్తున్నాను. క్రెడిట్ ఫెసిలిటీ మనం ఎన్నో రకాలుగా, ఎన్నో పద్ధతులద్వారానే కలుగజేస్తున్నాం. ఒక గౌరవ సభ్యులు చెప్పారు-'బీదవారికి డబ్బు బాగా యివ్వాలి; వారికి ఆస్తిలేదు; ఆస్తినే దృష్టిలో పెట్టుకున్నట్లయితే అన్న మోరామచంద్రా అనే వారిగతి ఏమి కావాలి?' అన్నారు. ఇంతకుముందు క్రెడిట్‌కు సంబంధించి పత్రికలలో వచ్చిన విషయాలకు మాత్రం యిది సంబంధించినది కాదని స్పష్టపరుస్తున్నాను. సహాయం ఏవిధంగా చేయాలి; బాక్‌వర్డ్ వారికి, డిస్ట్రెస్ కండిషన్స్‌లోనివారికి, టెంపొరరీ రిలీఫ్స్ యివన్నీ యిందులో రావని నేను మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వం ఆలోచించేది, లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్స్ ద్వారా యిచ్చే సందర్భంలో ఎక్కువ లాంగ్‌టర్మ్‌లోన్స్ తప్ప మరేమీ కాదు. షార్ట్‌టర్మ్‌లోన్స్ విషయంలోకూడా

గౌరవనీయులైన రాజగోపాలనాయుడుగారు, యితర మిత్రులు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. అందులో ఏమీ సందేహం, అనుమానంలేదు. అయితే కేవలం లోన్స్ అన్నీ లాండ్ మార్టిగేజ్ బ్యాంక్స్ద్వారా యిస్తున్నారనే యింప్రెషన్కూడా సరియైనది కాదు. కో-ఆపరేటివ్ సెక్టర్ను ఎన్నో సంవత్సరాలుగా డెవలప్ చేసుకుంటూ వెళుతున్నాం. ఇందులో రెండు కేటగిరీస్ వున్నవి. లాంగ్ టర్మ్ క్రెడిట్, షార్ట్ టర్మ్ క్రెడిట్.

Sri P. Rajagopala Naidu:—Medium term credit is also there.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—నేను లాంగ్ టర్మ్, మీడియంటర్మ్ను ఒక బ్రాకెట్లో పెట్టి చెబుతున్నాను. ఇంక, షార్ట్ టర్మ్ క్రెడిట్ మెన్యూర్స్ కొరకు, ప్లాంట్ ప్రొటెక్షన్ కొరకు మొదలైనవాటికి యిస్తున్నారు. మన సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్స్ ఆ కార్యక్రమం జరుపుతున్నవి. ల్యాండ్ మార్ట్గేజ్ బ్యాంక్స్వారు లాంగ్ టర్మ్, మీడియం టర్మ్ లోన్స్ విషయం వారు చూస్తున్నారు. అవేగాక, ప్రభుత్వం యిచ్చే రిలీఫ్, అసిస్టెన్స్, డిస్ట్రెస్డ్ పరిస్థితులలో యిచ్చే లోన్స్ అవీ వున్నవి. ఇంజిన్స్కొరకు, ఇర్రిగేషన్ వెల్స్ కొరకు అయిదు సంవత్సరాలదాటు యిచ్చే లోన్సుకూడా వున్నవి. అంతేగాక, ఎడ్లు మొదలైనవాటికొరకు యిచ్చే పరిస్థితికూడా వున్నది. ఈ సందర్భంలో తీసుకొనవలసినది, మీడియంటర్మ్ అయిదేళ్లకు యిచ్చే ఖర్చు వ్యవసాయం నిమిత్తమైన వెల్స్కు యిచ్చే లోన్; ఎలక్ట్రిక్ పంప్ సెట్స్, డీసెల్ పంప్ సెట్స్ కొరకు యిచ్చేది. వీటిగూర్చి ఏవిధంగా చేయాలనే విషయం ఒకప్పుడు ప్రభుత్వం ఆలోచనలో వున్నది, యిప్పుడూ వున్నది. ఈ డబ్బును లాండ్ మార్ట్గేజ్ బ్యాంక్స్ద్వారా యివ్వడంవలన ఉపయోగం ఏమిటి., కష్టాలేమిటి; అని ఆలోచిస్తే కనిపించేదేమంటే—యిది సభ్యులు కాని వారికి దొరకదు. ఆస్తిలేనివారికి యీ లోన్స్ ప్రభుత్వం వద్దకూడా దొరకడంలేదనే విషయం నేను వారికి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. ఇది మంచిదా; చెడ్డదా అనేది వేరే విషయం. ఆ విషయం యిప్పుడు మనం చర్చించే ఉద్దేశం నాకులేదు. నిజానికి యిందులో యీ మధ్య కొన్ని సడలింపులు జరిగినవి. బావులు త్రవ్వుకుందామనుకున్నవారికి అప్పు యివ్వాలన్నప్పుడు, అతనికి ఆరు ఎకరాలభూమి వుంటే, ఆ ఆరు ఎకరాలు ఎంత విలువ చేస్తుంది; అతనికి యీ లోన్ యివ్వడం సాధ్యమా; లాభమా; అనే విషయాలు ప్రభుత్వం తిరిగి ఆలోచించింది. 'Not merely the land but the value of the well that is going to be dug and consequently the increased value of the land: that is also going to be taken into consideration so that the smaller land holders will get advantage.' అని ఒక ప్రధానమైన విషయాన్ని నిర్ణయం చేశారు. ఇప్పుడు ఏ లోన్స్ అయితే లాండ్ మార్ట్గేజ్ బ్యాంక్స్కు ట్రాన్స్ఫర్ కావాలనే ఆలోచన వున్నదో అవి ఎక్కువగా యీ కండిషన్స్తో వుండేవే. కాబట్టి 'భూమి లేనివారికి రావు' అనే యిస్స్యూ యిక్కడ వర్తించదని మాత్రం నేను స్పష్టపరుస్తున్నాను.

రెండవది—ప్రొసీజరల్ డిలే.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—తక్కావీ లోన్స్ వున్నవి. ఇందులో మీడియంటర్మ్, షార్ట్‌టర్మ్ లోన్స్ అనేవి రెండు వున్నవి. వారు చెప్పినదే గాకుండా, బండి, ఎద్దులు కొనుక్కొనడానికి కూడా తక్కావీ లోన్ వుంది. ఈ రెండూ జతపరచి వున్నవి. ఇప్పుడు వారనేది—యీ రెండూ వేరుచేసి, షార్ట్ టర్మ్ లోన్స్ విషయంలో ఏమి చేయబోతున్నారో చెప్పాలి. మీడియం టర్మ్ లోన్స్ విషయంలో లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్స్ కాకుండా, మోటార్స్‌కు కూడా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్ కూడా యిస్తున్నవి. ఇందులో, కలెక్షన్స్ సందర్భంలో ఏమీ యిబ్బంది రావడంలేదు. అందువలన, పూర్తిగా యీ మీడియం టర్మ్ లోన్స్ కో-ఆపరేటివ్ సొసైటీద్వారా యివ్వడంలో ఏమి యిబ్బంది వుందో మంత్రిగారు చెప్పాలి. ఈ మీడియం టర్మ్, లాంగ్ టర్మ్ లోన్స్ రెండూ కలిపి ఒకటిగా లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకుల్సద్వారా యిస్తాము అంటున్నారు. మేము అనేదేమంటే—ఇప్పుడుకూడా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్‌ద్వారా మీడియం టర్మ్ లోన్స్ యిస్తున్నారు మూడేళ్లకు సంబంధించి. అయిదేళ్లకు సంబంధించికూడా ఆ అవకాశం కల్పిస్తే సులభంగా వుంటుందని మా ఆలోచన. రికవరీస్‌లో కూడా ఏమీ యిబ్బంది లేదు. ఆ విషయమై ఎక్స్‌ప్లెయిన్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—మరో విషయంలోకూడా మంత్రిగారి క్లారిఫికేషన్ కావాలి. తక్కావీ లోన్స్ యిచ్చేప్పుడు, బావులు త్రవ్వకానికి, ఇంజన్స్‌కు యిటువంటి లోన్స్ కొన్ని వున్నవి. వాటిని కలుపుతామనేవిధంగా వారు మాట్లాడడం జరుగుతున్నది. అయితే నా అనుభవంలో చూసినది, తహసీల్దారు యిచ్చేలోన్స్ పంచాయితీ సమితులకు మార్చారు, వాటిని కూడా న్యూ సబ్సిడీ వెల్స్ స్కీము క్రింద యివ్వడం జరుగుతున్నది. అలాగే ఇంజిన్స్‌కు, ఎలక్ట్రిక్ పంపుసెట్స్‌కు కూడా పంచాయితీ సమితులద్వారానే ఇవ్వడం జరుగుతున్నది. ఇవిగాక, ఇన్సెంటివ్ మెన్యూర్స్ స్కీము అనే మొదలైన వాటన్నింటిని కలిపి గుదిగుచ్చి చెప్పడం జరుగుతున్నది. దీనివలన చాలా కన్‌ఫ్యూజన్ వచ్చే అవకాశమున్నది. అందువలన, ఇంజన్స్‌కు, పంపుసెట్లకు, మెన్యూర్స్‌కు యీ మొదలైన వాటన్నింటికి సంబంధించి విడివిడిగా చెబితే కొంత పరిస్థితి అర్థమవుతుంది. ఆ విధంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డా॥ ఎం. చెన్నారెడ్డి:—అధ్యక్షా, ఇద్దరు గౌరవసభ్యులు చెప్పిన అడిషినల్ ఇన్‌ఫర్‌మేషన్‌వల్ల దీనిపై ఎక్కువ లైటుపడలేదేమోనని నాకు అనిపిస్తున్నది; నా అండర్‌స్టాండింగ్‌నుబట్టి వారు ఎన్నో రకాలుగా యీ తక్కావీలోన్సు వున్నాయి అన్నారు. కాదు అనడంలేదు ఇక్కడ వున్నదల్లా, అగ్రికల్చర్‌కు సంబంధించిన లోన్సు, ఎలక్ట్రిక్ పంప్ సెట్సు, డీసెల్ పంప్ సెట్సు, అయిదు సంవత్సరాలలో రిటర్న్ అయ్యే లోన్స్‌గూర్చి మాత్రమే మిగతావాటినేమీ డిస్టర్బ్ చేయడంలేదు. అయితే వాటిది కండిషన్స్ ఎప్పుడూ మనం మార్చమనేమీకాదు. ఈ విషయంలోనే బడ్జెటు ప్రసంగములో నేను ఒక మాట చెప్పాను. దానినిప్పుడు గుర్తుకు తెస్తాను. ప్రతిసారీ ఇన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ తీసుకురావలసిన అవసరం ఏర్పడుతున్నది. తద్వారా యీ ప్రాసెస్‌వలన చాలా

ఆలస్యం జరుగుతున్నది; దానినెట్లా తొలగించాలి; వాల్యూమ్ ఆఫ్ క్రెడిట్ ఏ విధంగా పెంచాలి? మన రాష్ట్రంలో రెండువందల కోట్ల అవసరం వుంటే ఇప్పటికి ఎన్ని రకాలుగా చూసినా 30 కోట్లకు మించడంలేదు. ఆ బాధ మనకు వుంది. ఆ విషయంలో ప్రభుత్వం ఆలోచించి ఒక కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది వారి రిపోర్టు యింకా రాలేదు. ఆ రిపోర్టు వచ్చినతరువాత ఆలోచించడం జరుగుతుంది. అది వేరే విషయం. ఇప్పుడుమాత్రం మనమేమీ పొజిషన్‌ను డిస్టర్బ్ చేయడంలేదు. ఇన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ ప్రతిసారీ యివ్వడం, మొదలైన ప్రొసీజర్‌కు సంబంధించిన విషయాలున్నాయి. ప్రొసీజర్‌ను సింప్లిఫై చేయాలనే విషయం ఆలోచిస్తున్నామని మనవిజేస్తున్నాను. డిలే జరుగుతున్న విషయంలో సభ్యులు వ్యక్తంచేస్తున్న యాంగ్జయిటీతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ప్రభుత్వం దానిని తప్పకుండా గుర్తిస్తున్నది. ఈ విషయంలో కో-ఆపరేటివ్ ఆక్టును మనం అవసరమైనప్పుడల్లా సవరించుకుంటున్న సంగతి సభ్యులకు తెలుసు దానిని తగ్గించి ఇప్పుడు యిచ్చిన ప్రొసీజరులో—రిజిస్ట్రారు, కో-ఆపరేటివ్ సొసైటీస్‌తో చర్చలు జరిపినప్పుడు ఒక నెలలోపలనే యివ్వగలుగుతున్నామనే మాట అన్నారు. గౌరవ సభ్యులు ఆ మాటనుబట్టి ఒక నెలలో యిచ్చే ప్రయత్నాలు చేయండి. 6 నెలలు కాకూడదు అంటే అది పాజిటీవ్ సజెషనుగా వుంటుంది. ప్రభుత్వం, డిపార్టుమెంటుల ఆఫీసరులుకూడ పాటించడానికి వీలుంటుంది. డిలే ఎట్లా తగ్గించాలనేది చూడాలి. ఇరిగేషన్ వెల్స్ అండ్ పంప్ సెట్స్‌లో ఏ రూల్సు వున్నాయి, లాండ్ మార్ట్‌గేజి బ్యాంకు పెట్టడంవల్ల ఏ రూల్సు వస్తాయి—ఈ రెండింటినీ దగ్గరకు తీసుకువచ్చి యింకా ప్రాక్టికల్‌గా, ఒరాజీగా వుండేటట్లు రూల్సు చేయడానికి 2-3 మంది డిపార్టుమెంటల్ హెడ్స్‌తో ఒక కమిటీ వేయాలనే ఆలోచనకూడ వుంది. రూల్సును సింప్లిఫై చేయడానికి కాని యింకా పెంచడానికి కాదు. లాండ్ మార్ట్‌గేజి బ్యాంక్స్‌కు యివ్వడంవల్ల ఏమిటి? నేను రెండు విషయాలు స్పష్టపరుస్తాను. ఒకటి, లాండ్ మార్ట్‌గేజి బ్యాంకు—అంతా వెస్టెడ్ ఇంటరెస్ట్స్ వున్నారు. ఎన్నికలు జరగలేదు అని గోపాలకృష్ణయ్యగారు బాధతో చెప్పారు. ఎలెక్షన్లు జరగలేదు కాబట్టి ఇదంతా బాగాలేదన్నారు. గోపాలకృష్ణయ్యగారికి ఏ పార్టీతో ఎంత సంబంధంవున్నా సర్వోదయంతోకూడ వారికి సంబంధంవుంది. ఎన్నికలు జరగనంతమాత్రాన ఇదంతా సరైనదికాదని చెప్పేమాట సరైనదికాదు.

యునానిమిటీ వున్నందుకు, పోటీలేనందుకు, కాంపిటీషను లేనందుకు వెస్టెడ్ ఇంటరెస్ట్ అనే క్వశ్చను కాదు. ఇది రెగ్యులర్ బాంక్. మెంబర్‌షిప్ రెస్ట్రిక్షను వుంటుంది. మెంబర్‌షిప్ రెస్ట్రిక్షను లేకుండా చేయాలనే సూచన—కో-ఆపరేటివ్ ఆక్టు అమెండు చేసినప్పుడు చెప్పినది సభ్యులదృష్టికి తెస్తున్నాను. కో-ఆపరేషనులో మెంబర్‌షిప్స్ రెస్ట్రిక్షన్స్, లిమిటేషన్స్ పెట్టి కొంతమంది చేతులలో పెట్టుకునే తత్వంపోతుంది, వుండదు అనే హామీ నేను ప్రభుత్వ పక్షాన చెప్పడానికి సంసిద్ధంగా వున్నాను. ఎందుకు ఇవ్వాలి, రికవరీవల్లనా ... పంచాయతీ సమితులు రెవిన్యూవారు రికవర్ చేయడంలేదు, సరిగాపోవడం లేదు. క్రాప్ అయిపోయినతరువాత పోతారు—ఇవన్నీ వున్నాయన్నారు.

కేవలం రికవరియే కాదు. రికవరీ దృష్టితోకూడ లాండ్ మార్ట్ గేజి బ్యాంక్ రికవరీ—97-98 పర్సెంటు వుంది. చాల మంచిది. కాని కేవలం ఈ బాధ్యతను తప్పించుకుందామనే ఆలోచనకూడ కాదు. మన అడ్మినిస్ట్రేషనులో చేయవలసిన నిర్మాణాత్మకమైన డెవలప్‌మెంటు పనులకు ఎక్కువ టైము యివ్వకుండా యీ పనిచేయడంకంటే యీ పని అర్థికంగా బాధ్యతలేకుండా యి. కొకరికి అప్పజెప్పే అవకాశం కలిగితే ఎందుకు ఉపయోగించకూడనేది కాదు. ప్రభుత్వం క్రెడిట్ యిచ్చేటప్పుడు సొసైటీలో ఎకనామిక్ కాంక్షస్‌నెస్, ఎకానామిక్ ప్రాస్పెరిటీకి పోతుందనే వాతావరణం లేనప్పుడు ఇది ప్రభుత్వంచేయాలి గాని ఎల్లకాలం చేస్తుందనుకుంటే ఎన్నో మార్పులు రావాలనే గౌరవసభ్యులు తరతరాలనుంచి వుండేదానిని మారుస్తున్నారనే బాధ ప్రకటిస్తే నాకు కొంత విస్మయంకలిగించదని మనవిచేస్తున్నాను. లాండ్ మార్ట్ గేజి బ్యాంకు బాగా పనిచేస్తోంది. ఇంకా కొన్ని కారణాలున్నాయి. ఈనాడు లాండ్ మార్ట్ గేజి బ్యాంకు అగ్రికల్చర్ సెక్టారులో క్రెడిట్ తగినంతగా పంప్ ఇన్ చేయచాలడంలేదు, డెఫిసిట్ బడ్జెటు వుంది. లిమిటేషన్స్ వున్నాయి, ఏమైనాసరే ప్రణాళిక తగ్గించుకోమని ముఖ్యమంత్రి గారు పట్టుదలతో చెప్పారు. అటువంటప్పుడు వ్యవసాయ కార్యక్రమాలకు క్రెడిట్ తగ్గిస్తూ అంటే—సాధ్యంకాదు, న్యాయంకాదు. ఇప్పుడున్నదే సరిపోవడంలేదు, ఇంకా పెంచాలి. ఈ పద్దులో సుమారు 2 కోట్ల రూపాయలు మన బడ్జెటులో వున్నాయి. అది సరిపోతుందనుకోవడానికి వీలులేదు. లాండ్ మార్ట్ గేజి బ్యాంకులో—రిజర్వు బ్యాంకువారు కొంతడబ్బు అదనంగా యివ్వడానికి తయారుగా వున్నాము. డిబెంచర్సు పెంచండి, అనే పద్ధతిలో వున్నారు. రీఫినాన్సింగ్ కార్పొరేషనుకు పది పర్సెంటు బదులు 25 పర్సెంటు యివ్వండి అంటున్నారు. మేము 25 పర్సెంటు యివ్వము, అంతా మేమే ఇచ్చుకుంటాం అంటే యిచ్చుకోవచ్చు. కాని రీఫినాన్సింగు కార్పొరేషనుకు ఒక కోటి రూపాయలు యిస్తే మరొక 4 కోట్ల రూపాయలు వస్తాయన్నప్పుడు అది ఉపయోగకరమా లేక ఒక కోటి బదులు మూడు కోట్లు మనమే పెట్టి మిగతా సెక్టార్సు తగ్గించడం మంచిదా? ఇప్పుడు యీ డిబెంచర్సు కొనడంవల్ల యీ సిస్టం పూర్తిగా చేయగలగిననాడు 2 కోట్ల 25 లక్షల రూపాయలు వుండే బడ్జెటులో డిబెంచర్సు కొంటే వారికి అడిషనల్‌గా ఫినాన్షియల్ రిసోర్సెస్ మొబిలైజ్ కావడానికి అవకాశాలున్నాయి. వారితో ఒకమాట హామీగా లాండ్ మార్టిగేజ్ బ్యాంక్‌వారు యీ పర్పసెస్‌కోసం, యీ పరియాడైజ్ డిస్ట్రిబ్యూషను రూల్సు—ఇవన్నీ పెట్టుకొని ఇప్పుడున్నదానిని వీలయితే మెరుగు చేయడం, లేకపోతే ఇప్పుడున్నదానిని తగ్గించడానికి మాత్రం రాష్ట్రప్రభుత్వం ఒప్పుకోదు. అట్లా కాకపోతే ఈ లాండ్ మార్టిగేజ్ బాంక్ దృష్టి విత్‌డ్రా చేసుకుంటుందనికూడ చెప్పడానికి నేను బాధ్యతతో సిద్ధంగా వున్నాను. ఈ కండిషన్సు వుంచి, ఈ రెండు కోట్లతోపాటు అడిషనల్‌గా వారికి వచ్చేవి మోబిలైజ్ అయితే వారి కమిట్‌మెంట్స్, ప్రోగ్రామ్స్ చేసుకోడానికి డబ్బు దొరుకుతుంది. అడిషనల్‌గా 2 కోట్లు యివ్వడానికి వారు తయారుగా వున్నారు. మన రాష్ట్రంలో బడ్జటుపైన అడిషనల్‌గా స్ట్రెయిన్ పడకుండా రిజర్వుబ్యాంకుతో బా

వచ్చే డబ్బుతో — రైతులకు రెండు కోట్లకు బదులు 4 కోట్లు — బడ్జటులోంచి యీ సంవత్సరం కొంత డబ్బు యిదివరకే ఖర్చు అయితే కావచ్చు. ల్యాండ్ మార్ట్గేజి బ్యాంకులో డిబెంచర్సులో ఇన్వెస్ట్ చేయడానికి ఏ మొత్తంతో తయారవుతామో దానికి రెండింతలు డబ్బు దొరకడానికి వీలుంది, అగ్రికల్చర్ సెక్టారులో క్రెడిట్ పంప్ ఇన్ చేయడానికి అవకాశం దొరుకుతుందని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. ఇబ్బందులు రావని చెప్పినప్పుడు — ఒకమాట స్పష్టపరుస్తాను. పంచాయితీ సమితులకు సంబంధించినంతవరకు మిసండర్ స్టాండింగ్ కూడ వుండవలసిన అవసరం లేదు. పంచాయితి సమితికి వుండే మెషినరీ — దీనిని త్రోసిపారేసి ల్యాండ్ మార్ట్గేజి బ్యాంకుకు యిస్తామనేమాట కానేకాదు. ఈనాడు పంచాయతి సమితి ఏజెన్సీలు, లాండ్ మార్ట్గేజి బ్యాంకు ఎట్లా ఉపయోగించాలి, పంచాయతి సమితిలలో అగ్రికల్చర్ స్టాండింగ్ కమిటీలు ఈ లోన్స్ గురించి చేసే నిర్ణయాలు చేసుకునే అధికారం వుండే వ్యవస్థను యథాతథంగా వుంచి — ల్యాండ్ మార్ట్గేజి బ్యాంకుకు వీటికి క్లోజ్ రిలేషన్స్ తేవడానికికూడ తగినరూల్సు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. షార్ట్టరం లోన్సులో రాజగోపాలనాయుడుగారు 3 సంవత్సరాలు అనేది చెప్పారు... సెంట్రల్ కో-ఆపరేటివ్ బాంక్సగాని — షార్ట్ టరం లోన్సుకు కో-ఆపరేటివ్ క్రెడిట్ ఆర్గనైజు చేసేదాట్లోగాని ఏ విధమైన భేదం జేయడం లేదు. దానిని ఇంప్రూవ్ చేసే పరిస్థితి వచ్చినప్పుడు వాటినిగురించి ఆలోచించేటప్పుడు — అందుకు ఒక సబ్ కమిటీవుంది. అది రిపోర్టు యిచ్చినప్పుడు ఆలోచిస్తాముకాని యిప్పుడున్న కండిషన్సులో మార్పులు లేకుండా చేసే పద్ధతిలో యిది జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇందులో అపోహలకు కారణాలేమీ లేవని స్పష్టపరుస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు :— లాండ్ మార్ట్గేజి బ్యాంకులకు యిస్తే భూమి తనకా పెట్టడానికి అవకాశం లేని, జాయింటు పట్టాలు వున్నవాటి విషయంలో ఎంగ్జంప్షన్ యివ్వడానికి ప్రయత్నం చేస్తారా? రెండవది, భూమి విలువ 45 సంవత్సరాలది డిసైడ్ చేసి అందులో 50 పర్సంటు యిస్తున్నారు. పదివేల రూపాయల విలువచేసే ఎకరం వేయి రూపాయల విలువకట్టి 500 రూపాయలు మాత్రమే యిస్తున్నారు. ఉపయోగం లేకుండా పోతున్నదికాబట్టి అటువంటివి రిలాక్స్ చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జి. సి. వెంకన్న :— ల్యాండ్ మార్ట్గేజి బ్యాంకులో — బావి త్రవ్వకోడానికి, పంప్ సెట్స్ తీసుకోడానికి వుంది. కాంటూర్ బండింగ్కు, ఇంజను పెట్టుకోడానికి లేదు. బ్లాక్ కాటన్ సాయిలులో వాటర్ వుండదు. బావి త్రవ్వడానికి అవకాశం లేదు. కాబట్టి బ్లాక్ కాటన్ సాయిల్ లో అటువంటి అవకాశాలు కలిగిస్తారా ?

(Mr. Speaker in the Chair)

రెండవ పాయింటు - ఎద్దుల తక్కావీలు ఇప్పుడు రెవెన్యూవారు యిస్తున్నారు. పంచాయితీ సమితులలో ఎద్దులను కొనడానికి ఇవ్వడంలేదు. Land mortgage banks క్రిందనులేదు. ఇప్పుడున్న అవకాశం పోతుందా? లేక అలాగే ఉంటుందా?

(శ్రీ) పి. సుబ్బయ్య :—రైతులకు ఇచ్చే లోన్సు భూమిమీదనే ఇస్తున్నారు. ఇచ్చేటప్పుడు ఏజన్సీ ఒకటే ఉన్నప్పుడు overlappings ఉండవు. ఎన్‌కమ్‌బ్రెన్సు సర్టిఫికేటు ప్రసక్తికూడా రాదు. valuations కూడా దృష్టిలో పెట్టుకోవచ్చును. రైతుకు ఎంత కట్టాలి, ఎంత తీసుకున్నాడు అనేది స్పష్టంగా వుంటుంది. Pass books introduce చేస్తాం అన్నారు, valuation దృష్టిలో పెట్టుకుని చేయవచ్చును, ఒకటే agency for all the loans.

(శ్రీ) టి. కె. ఆర్. శర్మ :— Credit societies ద్వారా medium term loans ఇస్తున్నారు. Land mortgage banks ద్వారా ఇవ్వదలచుకున్న తక్కావీ అప్పుడు credit societies ద్వారా ఇప్పిస్తే కొంతవరకు సులభంగా ఉంటుంది. ప్రతీ వారికి అందుబాటులో ఉంటాయి. Medium term loans నుcredit societies ద్వారా ఇప్పించటానికి ఆటంకాలు ఏమిటో సెలవు యివ్వాలి.

(శ్రీ) ఎమ్. రాంగోపాల్ రెడ్డి:—ఎన్నో ఏజన్సీలద్వారా రైతులకు యీరుణాలు వస్తున్నాయి. ప్రతి రైతుకు borrowing capacity ఎంత వున్నది సర్వే చేయించి cards యిచ్చినట్లయితే– business house కు loans limit వుంటుందా, ఆ మాదిరిగా ఇచ్చినట్లయితే – అనుకూలంగా వుంటుంది. ఆ విధంగా ఏర్పాటు చేస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—కొన్ని areas లో exemptions ఇవ్వడానికి Land mortgage bank లో అవకాశాలుంటాయి, ఆ ప్రకారంగా చేస్తారా అని గోవిందరావుగారు అడిగారు. ఈనాడు తక్కావీలు ఏ పద్ధతులద్వారా ఇస్తున్నామో, ఏ conditions కు లోబడి ఇస్తున్నామో, ఆ conditions కు మించి కఠినంగా రైతులకు ఎక్కువ ఇబ్బంది కలిగే పద్ధతిలో land mortgage banks ఇవ్వడం జరుగదు. ఉన్న రూల్సు సడలిస్తామా అనేది ఇప్పుడే చెప్పలేను. ఆ suggestion examine చేస్తామని చెబుతున్నాను. తప్పకుండా చేస్తామని చెప్పలేను కాని మామూలు తక్కావీ loans కు ఉండే రూల్సు, నిబంధనలు రైతుకు ఇబ్బందికలిగేటట్లు మార్చము. మారిస్తే ఈ పద్ధతి మానుకుంటాము. సడలించడానికి examine చేయిస్తాము కాని ఇప్పుడే చెప్పలేను. Land mortgage banks valuation of lands గురించి, ఆ రూల్సు సవరించడానికి ఎటువంటి అవకాశాలున్నాయో దానికి సంబంధించిన డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, అగ్రికల్చర్ సెక్రటరి కూర్చుని చేయాలని ఇదివరకే పెట్టబడింది, ఆ రూల్సు finalize చేస్తామని మనవిచేస్తున్నాను.

ఎద్దులనుకొంటకు ఇచ్చే loans కు సంబంధించి మేము ఏమీ touch చేయడంలేదు. ఇప్పుడు ఏ రకంగా వున్నదో అదే ఉంటుంది. Pass books system చాలా మంచిదని సుబ్బయ్యగారు, రాంగోపాల్ రెడ్డిగారు చెప్పారు – సంతోషం. వెంటనే sub-committee పెట్టాము. అది వచ్చేవరకు ఇప్పుడే తేల్చడంలేదు. Pass books ఉన్నా, ఏజన్సీ ఒక్కటే అని స్పష్టపరుస్తున్నాను. Long term కొరకు ఒకటి – short term కొరకు ఒకటి. The individual cultivator should be enabled to avoid the procedure and get this encumbrance certificate and other things every time. To that extent the system will work. Later on where he should go and get the money and what should be the collecting agency is a matter which relates to details and has to be examined.

Land mortgage banks ను strengthen చేసి రిజర్వు బ్యాంకుద్వారా రావచ్చేది బలపరచి అమలు చేసే అవసరం చాలా ఉన్నది. So, even in this system to which I am personally very much inclined and the Government is very much inclined, there are absolutely no two opinions, on that point also. credit societies ద్వారా ఎందుకు ఇప్పించకూడదని శర్మగారు చెప్పారు. The term is five years, Loan return చేసే పద్ధతి నాకు తెలిసినంతవరకు credit societies కు fit in కావనుకుంటాను. మార్చి ఎందుకు ఇవ్వకూడదంటారు. Credit societies లో loans ఇవ్వడానికి procedure చాలా simple. ఆ procedure ను land mortgage banks విషయంలో ఎంతవరకు చేసుకో గలుగుతామనేది examine చేయవలసి ఉంటుంది. Land mortgage banks అనేవి five years and longer than that ఉపయోగపడతాయి. ఈ విధంగా ప్రభుత్వం ఆలోచిస్తోందని మనవిచేస్తున్నాను. .This is in fact a prelude, a preparation, a piloting for that kind of a thing.

GOVERNMENT BILL.

THE ANDHRA PRADESH (AGRICULTURAL PRODUCE AND LIVESTOCK) MARKETS BILL, 1965.

Sri A. Balarami Reddy:— I beg to move :

"That the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Bill, 1965 be read a first time."

Mr. Speaker:— Motion moved.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— అధ్యక్షా, ఇది అత్యంత ప్రధానమైన బిల్లు. రాష్ట్రంలో పంట ఉత్పత్తిచేసే రైతుకు రక్షణ కలిగించడానికి బిల్లు ఉద్దేశించబడింది. ఈనాడు consumer pay చేసే ధరలో హెచ్చుభాగం రైతుకు చేరాలనే ఉద్దేశం బిల్లులోని ముఖ్యాంశము. క్రమబద్ధమైన మార్కెటు లేనపుడు middlemen వ్యాపారస్థుడు, ఇతర దళారీలు, కమిషన్ ఏజెంట్లు రైతులనుంచి హెచ్చుభాగం కమిషన్ వగైరాలు అనేకప్రాంతాలలో పొందడానికి అవకాశం ఉన్నది. అట్లా కాకుండా మార్కెటును క్రమబద్ధంచేసి కమీషన్ ఏజెంట్లయొక్క లాభాన్ని కాని కమీషన్‌ను కాని నిర్ణయించి ఆ ప్రకారంగా రైతు ఉత్పత్తిచేసే ధాన్యాన్ని కాని ఇతర వస్తువులను కాని అమ్మే విషయంలో క్రమబద్ధమైన ఏర్పాటు చేయడానికి బిల్లు ఉద్దేశించబడింది, దానిని 1961 సంవత్సరంలోనే ప్రవేశపెట్టారు. అప్పుడు శాసనసభ dissolve కావడంవల్ల బిల్లు చట్టంగా రూపొందించబడలేదు. తిరిగి కొన్నిమార్పులతో సభలో ప్రవేశపెడుతున్నాము. రాష్ట్రంలో తెలంగాణా ఆంధ్రప్రాంతాలున్న విషయం తమకు తెలుసు. ఈ రెండు ప్రాంతాల లోను ఈ చట్టం ఏదో ఒక రూపంలో ఉన్నది. తెలంగాణాలోని చట్టంచాలా బాగా ఉన్నది. 1339 ఫసలీలో అప్పుడు ఉన్న హైదరాబాదు ప్రభుత్వం పాస్ చేశారు. తరువాత ఇతర రాష్ట్రాలవారువచ్చి ఈ బిల్లు కాపీలుతీసుకుపోయి వారి రాష్ట్రంలోని

పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇతర రాష్ట్రాలవారు కూడా ఇటువంటి చట్టాలను రూపొందించుకొన్నారు. తెలంగాణా చట్టంలోని ప్రత్యేకత ఏమిటంటే వ్యవసాయదారుడు ఉత్పత్తి చేసే అస్థిరకాలైన వస్తువులను క్రమబద్ధంచేసి తప్పనిసరిగా మార్కెటులోనికి తెచ్చి అమ్మాలని నిర్బంధం పెడుతోంది. కమీషన్ ఏజంట్లకు గురికాకుండా public గా బహిరంగంగా వేలంవేసి హెచ్చుపాట ఎవరిపై నిలుస్తుందో వారికి అప్పగించి వారినుంచి న్యాయమైన తూకం, ధర, సకాలంలో డబ్బు అందించడానికి ఇవన్నీ ఉపయోగపడతాయి. ఆ ప్రకారం చట్టంఏర్పాటు చేసారు. 54 commodities ఆ బిల్లులో చేర్చారు. ఇప్పుడు ఇంకా విస్తృతం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను ఆంధ్ర ప్రాంతంలో ఇటువంటి చట్టంలేదు. 1933 లోనో 1934 లోనో మద్రాసులో ఒక చట్టం తయారైనది అందులో తొమ్మిది commodities మాత్రం commercial crops కు సంబంధించినవి-ఏర్పాటు చేసారు, జిల్లాకు అంతకుకలిపి ఒక కమిటీ ఏర్పాటు చేసారు. Area of operation పెద్దదిగా ఉండడంవల్ల జయప్రదంగా జరిగినట్లు మనకు తెలియడం లేదు. ఈ రెండింటిని, ప్రస్తుతం ఆంధ్రప్రాంతంలో ఉన్న చట్టాన్ని తెలంగాణా ప్రాంతంలో ఉన్న చట్టాన్ని సమన్వయం చేసి అన్నింటికి ఒకేచట్టం తయారుచేసి ఇక్కడ ఉండే అన్ని trade centres లోను క్రమబద్ధమైన మార్కెట్లను ఆంధ్ర ప్రాంతంలోకూడా ప్రవేశపెడితే బాగుంటుందనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని సభ వారి ముందు ప్రవేశ పెట్టడం జరుగుతోంది. ఇందులోని కొన్ని ముఖ్యాంశాలను గురించి నేనువివరిస్తాను. హైదరాబాదు ప్రభుత్వం చేసినచట్టంలో 12 మంది సభ్యులుండడానికి ఏర్పాటుచేయడం, దానిని యిప్పుడు 16 వరకు పెంచి కేవలం వ్యవసాయదారులకు ట్రేడర్సుకే, కాకుండా యితర సంస్థలకు, కోఆపరేటివ్ సంస్థలకు, పంచాయతీలకు, Warehousing corporation ప్రతినిధులకు ప్రవేశం కలిగించడానికి ఆ ప్రకారం 12 ను 16 చేయడం జరిగింది. 1961 సంవత్సరంలో అసెంబ్లీలో ఈ చట్టాన్ని ప్రవేశ పెట్టినప్పుడు ఒక తీవ్రమైన విమర్శ ప్రభుత్వం పైన వచ్చింది. కమిటీ ఏర్పాటు చేస్తున్నారు మంచిదేకాని వారికి ఎలక్షన్సు ఎందుకు పెట్టకూడదని అన్నారు. ప్రభుత్వం nominate ఎందుకు చేస్తున్నదని విమర్శచేసినారు.దానికి అప్పుడు బిల్లులో రూపొందించిన ప్రకారం ట్రేడర్సుకి మాత్రమే ఎలక్షన్సు పెట్టేటట్లు ఏర్పాటు చేశారు. కాని agriculturists కి అందరికి ఎలక్షను పెట్టి ప్రతినిధులను ఎన్నుకొనేపద్ధతి పెడితే అది ఒక బ్రహ్మాండమైన కార్యక్రమంగా తయారయే పరిస్థితి ఉంది. గుంటూరు జిల్లా తీసుకుంటే అక్కడ ఉండే మార్కెటింగ్ కమిటీకి ఒకప్పుడు ప్రభుత్వంవారు ఎలక్షను పెట్టాలని ప్రయత్నం చేస్తే ఆ జిల్లాలో ఉండే వ్యవసాయదారుల వోటర్ల లిస్టు తయారుచేయడానికి 25 వేల నుంచి 30 వేల వరకు ఖర్చు అయ్యేపరిస్థితి ఏర్పడింది. ఎలక్షన్సు జరపాలంటే ఓటర్లు లిస్టు తయారుచేసి పోలింగు ఆఫీసర్లను వేయడానికి ఖర్చు ఎక్కువవుతుందనే ఉద్దేశ్యంతో traders మాత్రం ఎలక్షను పరిమితంచేసి అగ్రికల్చరు రిప్రజంటేటివ్సుని నామినేటుచేసే విధముగా చేశాము. 50 % అంటే 16 మందిలో 8 మందికి తక్కువ కాకుండా వ్యవసాయదారుల ప్రతినిధులు ఉండడానికి

ఏర్పాటు చేస్తున్నాం. కో ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ గాని డిస్ట్రిక్టు మార్కెటింగు సొసైటీ గాని అక్కడవున్న మార్కెటింగు సొసైటీలో వ్యవసాయదారుల ప్రతినిధులకు సభ్యత్వం యివ్వడానికి ఏర్పాటు చేస్తున్నాం. అట్లానే Warehousing Corporation ఉంది. మార్కెటు ఏరియాలో వారికి ఆఫీసు ఉంటే వారి ప్రతినిధిని కమిటిలో నామినేటు చేయడానికి ఏర్పాటు చేస్తున్నాం. ఇవి కమిటీ constitution కి సంబంధించి నటువంటి వివరాలు, అధ్యక్షా, ఈ మధ్య మన తెలంగాణాలో 56 మార్కెటింగు కమిటీలున్నాయి. అనేక trade centres ఉన్నాయి. అక్కడకూడా వారికి ఏర్పాటు చేయవలసిన పరిస్థితి ఉంది. మార్కెటింగు కమిటీ సూపరింటెండెంట్సు అందరూ కూడా మాకు అధికారాలు లేవు ప్రభుత్వం దగ్గర అధికారాలున్నాయి. మాకు కూడా అధికారాలివ్వాలని ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు తీసుకొనివచ్చారు. దానిని పురస్కరించుకొని క్రొత్త బిల్లులో వారు staff ను appoint చేసుకొనడానికి వారిపైన క్రమశిక్షణ తీసుకోవడానికి సంపూర్ణాధికారం ప్రభుత్వం ఏర్పాటుచేసే రూల్సుకి లోబడి చేసుకునే అధికారం కమిటీలకు అప్పగించడానికి ప్రయత్నం చేస్తున్నాం. అదే విధముగా మార్కెటింగు కమిటీల ముందు సరుకును వేలంవేసినప్పుడు వేలానికి వచ్చిన సొమ్ములోంచి వందకు 4 అణాలు పన్ను విధించే ఏర్పాటు ఉంది. ఆ పన్ను రైతు యివ్వవలసిన విధముగా చట్టం ఉంది. దానిని మార్చి వేలంలో వచ్చిన సొమ్ము అప్పగించి వ్యాపారస్థుడు వేయబోయే నాలుగణాలు గాని 8 అణాలు గాని పన్నులు యిచ్చే ఏర్పాటు దానిలో చేస్తున్నాం. హైదరాబాదులో ఉండే చట్ట ప్రకారం మార్కెటింగు కమిటీలో వసూలు చేసిన వసూళ్ళలో 40% ప్రభుత్వానికి సెంట్రల్ మార్కెటింగు ఫండ్ అనే దానికి చెల్లించవలసిన ఏర్పాటు ఇప్పుడుంది. దానిని బిల్లులో సవరించి 10% కి మాత్రమే పరిమితం చేస్తున్నాం. అందువల్ల మార్కెటింగు కమిటీలకు హెచ్చు funds ఏర్పడి మార్కెటింగు వ్యవహారాలే కాకుండా రైతులకు సౌకర్యాలు చేయడానికి, భవనాలు కట్టడానికి, స్థలాలు సేకరించడానికి సహాయంగా ఉంటుంది. ఆ ఉద్దేశ్యంతో 40 నుంచి 30 వదలి 10% వసూలు చేయడానికి ఈ బిల్లులో రూపొందిస్తున్నాం. అంతేకాకుండా క్రొత్తగా ప్రారంభించిన మార్కెటింగు ఆర్థికంగా పరిస్థితులు బాగుండవు. బాగా పనిచేసే మార్కెటింగు వారి దగ్గర నుండి చిన్న మార్కెటింగు సొసైటీలకు అప్పు యిచ్చే దానికి ఏర్పాటుచేశాము. అటువంటి పరిస్థితి లేనప్పుడు ప్రభుత్వమే వీటికి కొంత అప్పు యివ్వడానికి అవి stabilize అయేవరకు, సొంతద్రవ్యంతో పరిస్థితులు చక్కగా manage చేసుకొనే వరకు రెండు మూడు సంవత్సరాలు గ్రాంట్సు, లోన్సు యివ్వడానికి కూడా ఏర్పాటు చేస్తున్నాం. అందువల్ల మార్కెటింగు కమిటీ ఆర్థికస్థోమత పెరిగిన తరువాత హెచ్చుగా ఖర్చుపెట్టే పరిస్థితి ఉంటుందనేది నిర్వివాదాంశము. అటువంటి సౌకర్యాలు అధికారాలు మార్కెటింగు కమిటీకి అప్పగించి క్రమబద్ధమైన మార్కెట్టు ఏర్పాటు చేయాలని ఉద్దేశించబడింది. హైదరాబాదు పాత చట్టంలో 54 commodities ఉన్నాయి. వాటిని 59 వరకు పెంచడానికి ఏర్పాటు చేస్తున్నాం.

పండ్లు, కూరగాయలు, చేపలు వగైరాలు, live stock products, poultry యివన్నీ కూడా చేర్చి క్రమబద్ధమైన పద్ధతిలో విక్రయించడానికి కావలసిన సౌకర్యాలు దానిద్వారా రైతులకు అందజేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. మన రాష్ట్రంలో లెక్కలనుబట్టి 247 trade centres ఉన్నాయి, మంచి వ్యాపారం, హెచ్చుగా వ్యాపారం జరిగే కేంద్రాలు, ఆ కేంద్రాలలో హైదరాబాదు చట్టం క్రింద 56 చోట్ల మాత్రం function చేస్తున్నాయి. పాత మదరాసు చట్టం ప్రకారం ఆంధ్రలోపల 9 commodities కి వర్తిస్తుంది. ఆంధ్రలో ఉన్న 55 కమిటీలు యిక్కడ ఉన్న 56 కమిటీలు 111 అవుతాయి. అవన్నీ కాకుండా 136 కమిటీలు పెంచి మొత్తం 247 సెంటర్లలో నాలుగవ పంచవర్ష ప్రణాళికలో అన్ని ప్రాంతాలలో market ను establish చేసి క్రమబద్ధమైనది ఏర్పాటు చేసేరీతిగా రక్షణ కలిగించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడినది. తమకందరకు తెలిసిన విషయమే. పండ్లు కూరగాయల వ్యాపారంలో జరిగే అన్యాయం చాల హెచ్చుగా ఉంది. ఇక్కడ హైదరాబాదులో రెండుమూడు నెలల క్రితం ఈ బిల్లు ఫలితాలను vegetables కి పండ్లకు కూడా వర్తింపచేస్తామని చేసినప్పుడు చాల హెచ్చుగా opposition వచ్చింది, ఎందుకింత వ్యతిరేకత వస్తున్నదని వివరాలు పరిశీలనచేస్తే కూరగాయలను తెచ్చే రైతుకి లభ్యం అయ్యే ధరలో 25% కమీషను క్రింద పోతుంది. దానికిగాను హైదరాబాదు పట్నంలో క్రమబద్ధమైన మార్కెటు పండ్లకు కూరగాయలకు పెట్టినాము. దానివల్ల 25% పోయేది సుమారు 7%, 8% వరకు తగ్గింది, అందువల్ల నూరు రూపాయలు ధర వచ్చే దగ్గర 15-16 రూపాయలు ఎక్కువగా లభ్యం అయ్యే పరిస్థితి ఏర్పడింది, అందుకుగాని కూరగాయలు, పండ్లు, చేపలు, livestock products వీటన్నిటికి ఈ బిల్లు వర్తించేటట్లు ఏర్పాటు చేస్తున్నాం, వీటన్నిటికి చట్టంలో రూపొందించినప్పుడు మార్కెటింగు కమిటీలు అన్ని ప్రాంతాలలో ప్రవేశించినప్పుడు రైతులకు ఎక్కువ సహాయకారిగా ఉంటుందని వేరుగా చెప్పవలసిన అవసరంలేదు. ఈ నాడు న్యాయమైన ధర రైతుకి దొరకలేదనే విమర్శ ఉంది. దీనివల్ల న్యాయమైన ధర దొరుకుతుందనే దానిలో ఏమాత్రం సందేహంలేదు. దానికిగాను ఈ బిల్లులో వివాదాంశాలు ఏమీలేవుకాబట్టి శీఘ్రంగా ఆమోదించాలని మీ ద్వారా నేను కోరుతున్నాను. అంతేకాకుండా అక్కడ ఉండే వ్యాపారస్థులందరూ లైసెన్సులు తప్పకుండా తీసుకోవలసిన పరిస్థితి దీనిలో కలుగజేస్తున్నాం. వ్యాపారస్థులే కాకుండా యితర agencies కి కూడా licences యిచ్చి క్రమశిక్షణకు లోబడి వ్యవహరించేటట్లు చేసినప్పుడు రైతుకి రక్షణ కలుగుతుందని నేను వేరుగా చెప్పవలసిన అవసరంలేదు. ఇప్పుడు నేను చెప్పిన ముఖ్యాంశాలన్నీ బిల్లులో రూపొందించాము, మీ ద్వారా సభవారిముందు పెడుతున్నాను దీనిని శీఘ్రముగా చట్టముగా రూపొందించవలసిన అవసరాన్ని తిరిగి చెప్పవలసిన అవసరములేదని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఇదివరకు తెలంగాణా ఆక్టులో వున్నవి 56 వస్తువులని, ఇప్పుడు దానికి 4 add చేశామని చెప్పారు. ఆ items Bill లో లేవు. తరువాత notify చేస్తామని అన్నారు. ఇప్పుడు చెపుతారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— 59 items చెప్పడము అంటే సాధ్యమా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—చెప్పాలి. బిల్లులో ఇచ్చినతరువాత notify చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—Proposed Bill లో తీసుకొని రావలచిన పట్టికను ఇప్పుడే ఇస్తాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశ పెడుతూ ఇది చాల ముఖ్యమైన బిల్లు అన్నారు. మార్కెటింగ్ అనేది చాల ముఖ్యమైనది. ఈ బిల్లు ఉద్దేశ్యముకూడ రైతు పండించే పంట మధ్య దలారుల దోపిడికి గురికాకుండా consumer కి ఇచ్చేధర రైతుకు అందేటట్లు చూడ్డమే ఈ బిల్లు ఉద్దేశ్యము. మంచి సరుకులు బజారుకు వచ్చినపుడు కమీషన్ ఏజంట్ల చేతులలో పడకుండా న్యాయమైన ధర రైతుకు రావాలి, అదే ఈ బిల్లు ఉద్దేశ్యమని మంత్రి గారు చెప్పారు. అదే అయితే సంతోషము. మంత్రిగారు చెబుతూ . ఈ మధ్య హైదరాబాదులో కూరగాయలకు దీనిని apply చేసినపుడు వ్యాపారస్థులంతా ఆందోళన చేశారు అని, కాని రైతులకు నూటికి రు 16/-ల లాభము గిట్టినదని చెప్పారు. ఈ ఒక్కదానివల్ల రైతుకు లాభము వస్తున్నదా అనే సందేహము వస్తున్నది. 3 సంవత్సరాలనాడు ఒక సెలక్టు కమిటీని వేసినప్పుడు చాల చోట్లకు వెళ్లాము. నాకు అనుభవము వుంది. ఇవన్నీ చూసినపుడు రైతుకు పరపతి సౌకర్యము కలుగచేయకపోతే రైతుకు ఏమైన సౌకర్యము కలుగుతున్నదా అని ఆలోచించవలసి వుంటుంది. పంట పండించడానికి రైతుకు అప్పు కావాలి. ఇది ఎక్కడ దొరుకుతుంది. చాలచోట్ల కమీషను ఏజంట్లు ఇస్తున్నారు. చేనులో విత్తనము వేసిన దగ్గరనుంచి పంట చేతికి వచ్చే వరకు సామాన్య రైతుకు ఎక్కువ పెట్టుబడి పెట్టవలసిన అవసరమువుంది. 200 కోట్ల రూపాయలు అప్పుగా కావాలని ఇంత క్రితము చర్చలలో చెప్పారు. ఆ అప్పులువుంటే పండించ గలుగు తాడు. కాని రైతులు తను పండించే పంటను ఆధారముగా పెట్టి అప్పులు తెచ్చు కొంటున్నాడు కమీషను ఏజంట్లనుంచి. ఈ కమీషను ఏజంట్ల clutches నుంచి రైతులను ఎట్లా బయటకు తీసుకొని రావాలనేది ఈ బిల్లులో భాగంగా తీసుకొని రాకపోతే మనము ఆశించినంత ముఖ్యమైన బిల్లుగా రూపొందలేదని మనవి చేస్తున్నాను. ఆదోని మార్కెటులో చూశాము అక్కడ మార్కెటింగ్ కమిటీ తరపున పెద్ద గోడౌన్సు కట్టారు. ఇవన్నీ వ్యాపారస్థుల చేతులలోవున్నవి. మేము రైతులను, వ్యాపారస్థులను ప్రశ్నించాము "మేము కమీషన్ ఏజంటు దగ్గరకు వెళ్ళను. వెళ్లకపోతే మాకు డబ్బు ఎవరు అప్పు ఇస్తారు. ప్రభుత్వ మేదైనా సౌకర్యము కలుగచేస్తుందా'' అని రైతులు అడిగారు. "పంటను

ఆధారము చేసుకొని రైతులకు అప్పు ఇవ్వదలచిన అవసరము ఏర్పడుతుంది. ధరలూ, ఇతర సమస్యలూ అంటే వాటిని దృష్టిలో పెట్టుకొని వ్యాపారము చేయడములేదు, వ్యాపారస్థులుగా బజారులోకి వస్తున్నాము కాబట్టి, రైతులకు మేము అప్పులు ఇస్తున్నాము కనుక దానికి ఏదైన గారంటీ వుండాలి. ఆ గారంటీ ఏమిటంటే రైతు పండించిన పంట మా ద్వారా మార్కెటులో అమ్ముడుపోవడానికి అవకాశము వుండాలి" అని వ్యాపారస్థులు చెప్పారు. అందువల్ల మధ్యదళారీల నుంచి బయటకు రైతులను తప్పించడానికి మార్గము చూపిస్తే తప్ప ఈ బిల్లు ఉపయోగములేదని మనవిచేస్తున్నాను. ఎన్ని మార్కెట్లు పెట్టినప్పటికి అంత ఉపయోగపడవని చెప్పకతప్పదు. ఆంధ్రలో వ్యాపార సరుకులకు అది ఉపయోగపడుతుందని అన్నారు అది రైతులదగ్గరనుంచి నూటికి నాలుగణాలు వసూలు చేసుకోనేదానికి ఉపయోగపడినది, కొంత మంది ఉద్యోగులను అక్కడ పెట్టడానికి ఉపయోగపడినది అని మంత్రిగారు స్పష్టముగా కాకపోయినా అంగీకరించారు. నా అనుభవము దృష్ట్యా చూసినపుడు ఆంధ్ర ప్రాంతములో ఈ చట్టము అంత ఎక్కువగా ఉపయోగపడలేదు. వరవతి సౌకర్యము కలుగచేయుటము. పండిన పంట సరిగా విడుదల అయ్యే పద్ధతి చూపించవలసిన అవసరముంది. అలా చేస్తేనే ఈ బిల్లు ఉద్దేశ్యము నెరవేరుతుంది అని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను ఇది 59 పంటలకు వర్తిస్తుందని చెప్పారు. నోటిఫికేషన్‌లో ఇంకా కొన్ని తీసుకొని వస్తున్నామంటున్నారు మార్కెటింగ్ కమిటీలున్నవి. అవి కాకుండా హైదరాబాదు హెడ్‌క్వార్టర్సుగా డైరెక్టరు ఆఫ్ మార్కెటింగ్ అనే ఆఫీసు వుంది. జిల్లా కేంద్రాలలో కొన్ని ఆఫీసులున్నవి. దానికి దీనికి వున్న సంబంధమేమిటి అని ఎక్కడా చెప్పలేదు ఆయన ఏమిచేయబోతున్నారు. ఈ బిల్లులో చెప్పినది ఒకటే మార్కెటింగ్ కమిటీచేసే తీర్మానాలను రద్దుచేసే దానికి అధికారాలివ్వడం జరిగింది ఆయన పాత్ర ఏమిటనేది చూపించలేదు. అది ఒక draw back అని నా అభిప్రాయము.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—అతనికి functions సరిగా define చేయలేదన్నారు. ఎవరి functions.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—Director of Marketing జిల్లాలో వున్న staff కి functions define చేయలేదు. ఈ బిల్లులోనే ఒక సెక్షనులో చెప్పారు. తీర్మానాలను రద్దు చేస్తే మిగిలిన డబ్బును ఎలా వాడాలనే దానికి, సెంట్రల్ ఫండు ఎట్లా apply చేయాలనేది చెప్పారుకాని మార్కెటింగ్ కమిటీ చేసే పనులలో గాని, బజారులోకి వచ్చిన సరుకులను సక్రమముగా అమ్మి వ్యవహారము చేసే దానికి మార్కెటింగ్ కమిటీ function చేస్తుంది కాని Director of Marketing అతని క్రిందవున్న Assistant Directors ఏమి చేయబోతారనేది లేదు. ప్రజా సంస్థలని పేరు పెట్టబోతున్నారు. ప్రజలతో సన్నిహిత సంబంధము తీసుకొనిరాకపోతే ఈ బిల్లు ఉపయోగము వుండదని నా అభిప్రాయము. ప్రతి రోజు రేడియోలోమార్కెటు ధరలు చెబుతూ వుంటారు. నిన్నటి ధరలే ఇవాళ

వున్నవి అంటే సరిపోతుంది. 4, 5 నిమిషాల కాలము కలిసివస్తుంది. ప్రభుత్వము యొక్క ధరలు అక్కడ చెబుతారు. మామూలుగావున్న ధరలు చెప్పరు. అందువల్ల రైతాంగానికి ఎక్కువ ఉపయోగపడడములేదని చెబితే ఆశ్చర్యపడవలసిన అవసరములేదు. రైతులకు ఇచ్చే అప్పుల విషయములో దీనిని ఎలా సమన్వయపరచాలనేది తీసుకొనివచ్చినపుడే రైతాంగానికి ఈ బిల్లు ఉపయోగపడుతుంది. దానిని తీసుకొని రానంతసేపు, ఏదో మార్కెటింగ్ కమిటీలు పెట్టినంత మాత్రాన, రైతులు తాము పండించిన పంటకు న్యాయమైన ధర రాబట్టుకొంటారని, మధ్యనవున్న దళారీ వ్యాపారస్థుల బారినుంచి తప్పించుకొంటారని చెబితే అది సరికాదని మనవి చేస్తున్నాను. అందుకొరకు తగిన చర్యలు తీసుకోవాలని, దానితో పాటు కోపరేటివ్ సొసైటీల ద్వారా కాని, లేక మరో రూపంలో కాని అప్పులు ఇచ్చే అవకాశం కలుగచేయాలని కోరుతున్నాను. అప్పులకు సంబంధించి కమీషన్ ఏజెంటు ద్వారా వెళ్ళవలసిన అవసరంలేదు. ధనికరైతు తాను పండించిన పంటను తనదగ్గర వుంచుకొని న్యాయమైన ధర వచ్చినప్పుడు అమ్ముకొనటం జరుగుతుంది. మధ్యతరగతి రైతులు, సామాన్య రైతులు పంట పండిన వెంటనే తాము పండించిన ధాన్యాన్ని మార్కెటుకు తీసుకువస్తారు. వారు కమీషన్ ఏజెంటు దగ్గర అప్పు తీసుకొంటున్నప్పుడు అతనికి కట్టుబడి వుండాలి. అతని ద్వారానే అమ్మాలికాని ఇంకొకరి ద్వారా అమ్మటానికి వీలులేదు. వీరిద్దరి మధ్య ఈ సంబంధం రద్దుచేయనంత కాలం ఎన్ని కమిటీలు వేసినా ప్రయోజనం వుండదు. అందువల్ల వారిద్దరికి మధ్య వున్న సంబధం మార్కెటింగ్ కమిటి తెగకొట్టందే ఈ బిల్లువల్ల రైతుకు ఏమీ ప్రయోజనం వుండదని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది తెలంగాణాలో బాగా పని చేస్తున్నదని చెప్పారు. వరంగల్లు మార్కెటు బాగా పనిచేస్తున్నది. అక్కడ కూడా అనేక వస్తువులు తెచ్చి లాట్‌గా పెట్టి పాట పాడటం జరుగుతున్నది. కాని ఏ కమీషన్ ఏజెంటు దగ్గర అప్పు తెచ్చుకొంటున్నారో అతని ద్వారానే వెళ్లాలనే నిర్బంధం వున్నదని అక్కడకు మేము వెళ్ళినప్పుడు చెప్పటం జరిగింది. అందువల్ల కమీషన్ ఏజెంటు పాత్రను రద్దు చేయువలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో అక్కడక్కడ మార్కెటింగ్ కమిటీలకు భవనాలు కట్టారు. కాని ఆ భవనాలు వారి స్వాధీనంలో లేక వ్యాపారస్తులకు అద్దెకు ఇవ్వబడ్డాయి. అందువల్ల రైతులు తాము తెచ్చిన వస్తువులు ధర వచ్చేవరకు ఒకటి రెండు రోజులు నిల్వ చేసుకోటానికి సౌకర్యాలు లేవు. అందువల్ల ఏదో ఒక గోడౌన్‌లో పెట్టుకోవలసిరావటం వల్ల మరో రూపంలో పట్టుబడిలయే ప్రమాదంవుంది. వారి దగ్గర నుండి ఫీజ్ వసూలు చేస్తున్నారంటున్నారు కాబట్టి వారికి తగిన సదుపాయాలు కలుగచేయాలి. దానివల్ల కొంత కాకపోతే కొంత అయినా ఫలితం పొందటానికి అవకాశం వుంటుంది. అటువంటి అవకాశాలు కలుగచెయ్యాలి. అదోని, గుంటూరుల్లో అద్దెకు ఇవ్వబడ్డాయి. మార్కెటింగ్ యార్డ్‌కువెళ్ళి అక్కడే పాట పెట్టుకోవాలని, అక్కడే రైతులు వస్తువులు అమ్మాలని వుంటే. కాని అక్కడ సదుపా

యాలు వున్నాయా అంటేలేవు. పశువులు నీరు త్రాగటానికి తొట్లులేవు. పాకలు లేవు. అయినా అక్కడకు రావాలి, అక్కడే అమ్మాలి అనే నిర్బంధం మాత్రంవుంది. గుంటూరులో మార్కెట్ యార్డ్‌లో కొనాలంటే ఐల్. టి డి. వారు కొనము అంటే అక్కడ్నుంచి తీసివేయటం జరిగింది. అలాగే అనేకమంది వ్యాపారస్థులు మేము మార్కెటు యార్డులో కొనము అని అంటే దానిని మార్చటం జరిగింది. పెద్దపెద్ద వ్యాపారస్తులు వచ్చి ప్రభుత్వం ఇలా చేయుటానికి వీలులేదని చెప్పినప్పుడు ఆ వస్తువులను మినహాయించిన ఘటనలు వున్నాయి అటువంటివి జరగవు అనేది బిల్లులో ఎక్కడా స్పష్టంగా లేదు. ఇక, ఫీజ్ పావలా నుండి అర్థరూపాయికి పెంచటానికి పూనుకొంటున్నాము. ఇదివరకు అమ్ముకొనే రైతు ఇచ్చేవాడు ఇప్పుడు వ్యాపారస్థుడు ఇస్తాడని అంటున్నారు. వ్యాపారస్థుడు పాట పాడేటప్పుడు దానిని కూడ దృష్టిలో పెట్టుకొనే పాడు తున్నాడు. అసలు పావలాను అర్థరూపాయికి పెంచవలసిన అవసరం ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావటంలేదు. అసలు వస్తువుల ధర లెక్కవేసినప్పుడు ఎంత ఖర్చు అవుతుంది, ఎంత ఆదాయం వస్తుంది? మార్కెటింగ్ కమిటీలకు అనే అంచనా ప్రభుత్వం వద్ద వున్నదా అని ప్రశ్నిస్తున్నాను. వాటికి అన్ని సదుపాయములు కల్గిస్తే పెంచినా ఫరవాలేదు కాని అసలు ఇప్పుడు ఎందుకు పెంచవలసివచ్చిందని అడుగుతున్నాను. నేను ఒక పశువుల సంతకు వెళ్ళినప్పుడు కనుక్కుంటే కొనినప్పుడే అర్థరూపాయి మినహాయించుకొని కొంటున్నారని చెప్పటం జరిగింది. ఆ డబ్బు కూడ రైతు, అమ్మేవారినుండే వేయటం జరుగు తున్నదని తెలిసింది.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—ఎవరి దగ్గర నుండి వసూలు చేయాలో చెప్పండి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అసలు అర్థరూపాయికి పెంచటమే అనవసరం. అంతేగాక 'provided that where the purchaser cannot be identified, the fees shall be paid by the seller" అనటం వల్ల వ్యాపారస్తుని నుంచి వసూలు చేయుటానికి అవకాశం లేనప్పుడు అమ్మినవారినుండి చేయవచ్చును అని అనటం వల్ల ఎటువంటి పరిస్థితులు వస్తాయో ఊహించలేకుండా వున్నాము.

(*Mr. Deputy Speaker in the Chair*)

అమ్మటం, కొనటం రెండూ జరిగేటప్పుడు పర్చేజర్‌ను ఎందుకు ఐడెంటిఫై చేయలేదో ఆ క్లాజు ఎందుకు పెట్టారో నాకు అర్థంకావటం లేదు. ఇది వుండటం వల్ల క్రమేపీ సెల్లర్ నుండి వసూలు చేసే పరిస్థితికి దారితీయటానికి అవకాశాలు లేకపోలేదని మనవిచేస్తూ అందువల్ల ఈ ప్రొవిజన్‌ను తీసివేయాలని కోరుతున్నాను.

ఇక, ఇక్కడ సెంట్రల్ మార్కెట్ ఫండ్ అని పెట్టారు. ఇది డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ చేతుల్లో పెట్టారు. ఈ బిల్లులో ఆయనకు చాలా అధికార ములు ఇవ్వటం జరిగింది. వాటిగురించి సెలక్టు కమిటివారు దీర్ఘంగా చర్చించా లని కోరుతున్నాను.

ఇంకొక విషయము, కొత్త మార్పు తీసుకుని వచ్చాము, యీ కమిటీలో 12 నుండి 16 వరకు సభ్యులను వేయదలచుకున్నామని చెప్పారు. ఇదివరకు elections వుండేవి, కాని ఒక్కసారి కలముతో కొట్టివేసి ఎలక్షన్సు పనికిరావు డబ్బు చాలా ఖర్చు అవుతుందని చెప్పారు. గుంటూరు జిల్లాలో ఎలక్షన్సు పెట్టాలంటే ఓటర్సు లిస్టు తయారుచేయడానికి 20 వేల రూపాయలు అన్నారు, కాబట్టి సూత్రమేమంటే ఎలక్షన్సులేవు. పదిమంది రైతులను nominate చేస్తామన్నారు. Nomination అంటే మనకు తెలుసు ఎన్నో సంవత్సరాలనుండి చూస్తున్నాము, ఎవరిని nominate చేస్తున్నారు, తమ పార్టీవారిని తమకు అనుకూలంగా వున్నవారిని nominate చేయడము తప్ప ప్రతిపక్ష పార్టీలవారిని, రైతులలో బాగా పనిచేసే వారిని యీ Committees లో nominate చేయడము జరుగలేదు—ఇకపోతే యీ Marketing Committeesలో ఎక్కడైన ఎప్పుడైన రైతుల అభిమతముతో అక్కడున్న పరిస్థితులకనుగుణ్యముగా వస్తారేమోనని అది కూడా కలముపోటుతో రద్దుచేశారు. ఈ Committees ఎలక్షన్‌కు పూర్తిగా రద్దుచేసి nominate చేస్తామని చెప్పారు— యింకో విచిత్రమేమంటే licence తీసుకొని వ్యాపారముచేసే middle-men కు elections పెట్టారు, వారిమీద ప్రభుత్వానికి పూర్తి విశ్వాసమువుంది. Proportion గా చూస్తే రైతు ప్రతినిధులు సగంమంది, ప్రభుత్వము నామినేటు చేసే వారు సగం మంది వుంటారు, ఇంకా కొన్ని categories చెప్పారు, "Not less than half of the Members to be appointed by the Government, after consultation with the Director of Marketing, from among the growers of agricultural produce and the owners of livestock and products of livestock in the notified area." అన్నారు. ఈ Director of Marketing కు growers యొక్క పరిస్థితులు ఎలా తెలుస్తాయో నాకు అర్థముకావడంలేదు, ఇంకా Director of Agriculture అంటే వ్యవసాయానికి సంబంధించి వుండేవాడు Director of Marketing తో సంప్రదించి సగము మందిని నామినేటు చేస్తారు. "One non-official from the notified area to be appointed by the Government after consultation with the Registrar of Co-operative Societies, to represent the local co-operative marketing societies;" "One representative, having jurisdiction over the notified area, of the agricultural Department or the Animal Husbandry Department, to be appointed by the Government;" అని చెప్పారు. ఇంకా "One representative of the Central or State Warehousing Corporation, to be appointed by the Government to represent the interests of a warehouse established by the Central Warehuosing Corporation or the State Warehousing Corporation if any, in the notified area, or ......" ఇందరితో appoint చేస్తామన్నారు. వ్యాపారస్తులమీద విశ్వాసం వుంది కాబట్టి వారిని పెట్టడము జరుగుతుంది. ఇంకోవిధంగా చెప్పాలంటే యీ కమిటీ ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన కమిటీగా పనిచేయబోతుంది. అది సరైనదికాదు. ఒక ప్రక్కన ప్రజాస్వామ్యము అంటూ ప్రతి సందర్భములో ఎలక్షన్సు కావాలంటూ దీనిని nominated body గా చేయడము సరైనదికాదు. దీనిలో మార్పులు తీసుకరావాలి. ప్రభుత్వానికి ఎక్కువ డబ్బు ఖర్చు కాకుండా తక్కువ

డబ్బుతో ఎలా ఎలక్షన్సు జరుపాలో ఆలోచించాలి. అంతేకాని యిలా Nominated Body గా చేయడము సరైనదికాదు. ఈ విషయము ప్రభుత్వానికి తెలుసు, ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారికికూడ తెలుసు. వారి జిల్లాలో ఎలక్షన్సు పెట్టడం ద్వారా ప్రతిపక్షాలవారు ఎన్నుకోబడడము ఆ కమిటీ బాగా పనిచేసి బహుశాః వారి మన్ననలనుకూడా పొందిందనుకుంటాను అందువల్ల యీ కమిటీకి nomination సరైనదికాదు కాబట్టి ప్రభుత్వము తగిన ఆలోచన చేయాలి. అంతేగాక ప్రభుత్వము ఎక్కువ అధికారాలు తీసుకుంది. ఇంతమంది నామినేటెడ్ సభ్యులతో కూడుకొన్న కమిటీని రద్దు చేయడానికి అధికారాన్నికూడావారు తీసుకొన్నారు. అవసరమొస్తే యీ కమిటీని ఒక సంవత్సరము వరకు పొడిగించే అధికారము కూడా తీసుకొన్నారు. ఇది Act అని ఇది ప్రజాస్వామ్యమని చెప్పకుండా nominate చేస్తే సరిపోయేది. దీనివల్ల యీ శ్రమ పడవలసిన అవసరము లేదని, nominate చేయడము, దానిని ఒక సంవత్సరము పొడిగించడం, మళ్లీ అవసరమొస్తే nominate చేయడము యివన్నీ చెప్పవలసిన అవసరము లేదని నా అభిప్రాయము-దీనిని మార్చడానికి ప్రభుత్వము తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను-పోతే 26 వ క్లాజులో ఒక విచిత్రమైన మాట చెప్పారు. Section 26 says; "All sums due from a Market Committee to the Government may be recovered in the same manner as arrears of land revenue." మార్కెటు కమిటీ నుండి వచ్చే బాకీలను land revenue arrears, గవర్నమెంటునకువచ్చే యితర బాకీలను ఎలా వసూలుచేస్తారో అలా వసూలు చేస్తామంటున్నారు. ఎలా వసూలు చేస్తారో నాకర్థము కావడం లేదు. ఈ clause ఎందుకు పెట్టారు బోధపడడము లేదు. ఇంకొక మంత్రిగారు చెబుతూ ఇంత వరకు మార్కెటింగ్ కమిటీలకు అధికారాలు లేవు, మేము యిచ్చామన్నారు. వారి ఉద్యోగస్తులను వారు appoint చేసుకోవచ్చు. వారి ఉద్యోగస్తుల మీద confidentials వ్రాయవచ్చు అన్నారు. దీని పైన కూడ ఒక అభిప్రాయముంది. అధ్యక్షా! ఈ co-operative societies లో ఉద్యోగులున్నారు-మన రాష్ట్రములో సహకార ఉద్యమం ఉద్యోగము పెరుగుతోంది. చాలా మంది ఉద్యోగులు అందులో వున్నారు. వారికి ఎటువంటి రక్షణ లేదు. ప్రభుత్వము తన ఉద్యోగస్తులకు జీతాలు, భత్యాలు పెంచినప్పటికి యీ co operative societies లో పని చేసేవారు ఆ societies అధికారుల దయాదాక్షిణ్యాలపైన ఆధారపడి యున్నారు. వారికి జీతాలు పెంచబడలేదు. అక్కడ జరిగే మంచి చెడ్డలను గురించి చెప్పడానికి వీలులేదు. ఆ president కు తలవొగ్గి వారేది చెబుతే దానికి సిద్ధపడి వుంటారు కాని సొసైటీలు సక్రమంలో నడుపడానికి అవకాశము కలుగడము లేదు. అదే విధంగా Market Committee ఉద్యోగస్తులు వుంటున్నారు. వారందరిని మనము మార్కెటు కమిటీ అధ్యక్షుల క్రింద దాసులుగా వుండమని చెప్పడము తప్పు వారికి ఎటువంటి రక్షణ కల్పించడం లేదు. ఉద్యోగస్తులకు సరైన రక్షణ కలుగజేస్తేనే సక్రమమైన పద్ధతిలో పనిచేయడానికి అవకాశముంటుంది. వారికి రక్షణ కల్పించే విధంగా వుండాలి గాని ఉద్యోగస్తులను వారు appoint చేయవచ్చును తీసివేయవచ్చును

అంటె ఉపయోగము లేదు. Public Service Commission ద్వారా గాని లేక వేరే recruiting agency పెట్టి మొత్తము Marketing Committees లో గాని లేక co-operative societies లో గాని ఉద్యోగులను appoint చేయాలని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధముగా Quasi-government organisations లో పని చేసే ప్రజా సంస్థలని విడిచి పెట్టకుండా ఉద్యోగస్తు లందరికి కూడా రక్షణ కలుగజేయడానికి జీతభత్యాల విషయములో తగిన చర్యలు తీసుకొంటే వారు సక్రమంగా పనిచేయగలుగుతారు. ఈ కమిటీలలో పని చేసే వారి రక్షణ కల్పించాలి. కమిటీని appoint చేసే అధికారము యిచ్చారు. అందులో పని చేసే వారికి రక్షణ యివ్వకుంటే చాలా ప్రమాదానికి దారి తీస్తుంది. మంత్రిగారు చెబుతూ 'Market Committees' "notified area" అనేమాటలు ఉపయోగించారు. కొంత విపులీకరించాలని అభిప్రాయ పడుతున్నాను. Notified market area అని చెబితే క్రమేపి కొంత కాలము పోయిన తరువాత చాలా సందేహాలు రావచ్చు—అందువల్ల చాలా స్పష్టముగా చెప్పాలని కోరుతున్నాను. మిగతా విషయాలు బిల్లు మరొకసారి చర్చకు వచ్చినప్పుడు ప్రసంగిస్తానని చెబుతూ సెలవుతీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker:— The House is adjourned to meet tomorrow at 8-30 a. m.

The House then adjourned till Half Past Eight of the Clock on Friday, the 6th August, 1965.